


visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




శనివారం | 10 ఆగస్టు 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 250
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, శ్రావణ మాసం శుద్ధ షష్టి రా.1.54, చిత్త ఉ.9.56, వర్జ్యం సా.6.11 నుంచి 7.45 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.7.27 నుంచి

## హర్ ఘర్ తిరంగా
# గుర్తుండిపోవాలి

**ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి**

- అందరూ జాతీయ పతాకంతో సెల్ఫీ దిగాలి
- సెల్ఫీని హర్‌తిరంగా.కామ్ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయండి
- దేశ ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

*ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు యావత్తు భారతావని సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో హర్ ఘర్ తిరంగా పేరిట బీజేపీ ప్రచార కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని జాతీయ పండగగా నిర్వహించాలని జులైలో మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెల్లడించిన సంగతి తెలిసిందే.*


6 లో


3 లో

## ఆదివాసీల అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం

- ఆదివాసీల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు
- ఆదివాసీల డప్పును మోగించి వారితో కలిసి నృత్యం చేసిన బాబు
- గిరిసీమల నుండే రాష్ట్రపతిగా ముర్ము ఎదిగారు
- సమగ్ర ప్రణాళికతో ఆదివాసీల్లో పేదరికం రూపుమాపుతాం
- ఆర్టిఫియల్ ఇంటలిజెన్స్ గురించి మాట్లాడుకునే రోజుల్లో డోలీ మోతలు బాధాకరం
- గిరిజనుల అభివృద్ధి కోసం ఇకపై చైతన్యం 2.0 కార్యక్రమం
- 2,191 గ్రామాలకు రోడ్ కనెక్టివిటీ కల్పిస్తాం : సీఎం చంద్రబాబు నాయుడు

## నీట్ పీజీ పరీక్ష వాయిదాకు సుప్రీం నో


6 లో

- విద్యార్థుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టలేమన్న సుప్రీం
- ఈనెల 11న పరీక్ష యధాతథం
- దేశవ్యాప్తంగా 185 నగరాల్లో రెండు షిఫ్టుల్లో పరీక్ష

## ఆప్ నేత మనీశ్ సిసోడియాకు బెయిల్


6 లో

- షరతులతో కూడిన బెయిల్ మంజూరు
- గత ఏడాది ఫిబ్రవరి 16న అరెస్టు చేసిన సీబీఐ
- 17నెలలుగా జైలులో ఉన్న మాజీ ఉపముఖ్యమంత్రి

## భారతీయుల భద్రత కోసం సరిహద్దులో కమిటీ



- భారత్-బంగ్లా సరిహద్దులో ఉద్రిక్తతపై ఆందోళన
- బీఎస్‌ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో కమిటీ
- మైనారిటీలపై దాడులు జరుగుతుండడంపై ఆందోళన
- పరిస్థితులను సమీక్షించనున్న కమిటీ

వివరాలు-6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### విత్తనాలు సరఫరా చేయమంటే
## రైతుల్ని రెచ్చగొట్టడమా?

- అచ్చెన్నాయుడుని ప్రశ్నించిన షర్మిలా
- జగన్ రైతుల్ని నిండా ముంచారు


2 లో

రైతులకు విత్తనాలు సరఫరా చేయండని అడిగితే, అది రైతులను రెచ్చగొట్టడం ఎలా అవుతుందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా ప్రశ్నించారు. విత్తనాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని ప్రభుత్వానికి తెలియ చేయాలని, వారికి విత్తనాలు సరఫరా కావాలనే ఉద్దేశంతో తాను ప్రశ్నిస్తే దానిని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మరో విధంగా భావించారని చెప్పారు. విత్తనాల కొరతపై మంత్రి ఇచ్చిన వివరణ తలా తోక లేనిదిలా ఉందన్నారు.

### భారీ లాభాల్లో
## స్టాక్ మార్కెట్‌లు


5 లో

**సెన్సెక్స్ 819 పాయింట్లు, నిఫ్టీ 250 పాయింట్లు చొప్పున లాభం**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. సెన్సెక్స్ 800 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 24,350 ఎగువన ముగిసింది. అమెరికాలో నిరుద్యోగ క్లెయింలు అంచనాల కంటే తక్కువగా నమోదైనట్లు గణాంకాలు వెల్లడి కావడం.. ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై నెలకొన్న మాంద్యం భయాలు కొంతమేర తొలగాయి.

## పాఠాలలోనూ మహిళకు గౌరవం

- సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్ ఫర్మేషన్ ప్రాజెక్టు అమలు
- తీరుతెన్నులపై విద్యాశాఖ అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష
- గత ప్రభుత్వం ఖర్చు అంతా కాగితాలకే పరిమితం
- నాడు-నేడు, సాల్ట్ సరిగా అమలైతే చదువుకునే వారి సంఖ్య ఎందుకు తగ్గిందని వ్యాఖ్య

*ప్రయివేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలని మంత్రి నారా లోకేష్ అన్నారు. మహిళలను గౌరవించేలా పాఠ్యాంశాలు రూపొందించాలని తెలిపారు. సాల్ట్ ప్రాజెక్టుపై శుక్రవారం పాఠశాల విద్యాధికారులతో లోకేష్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు సహకారంతో అమలవుతున్న సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్ ఫర్మేషన్ ప్రాజెక్టు అమలు తీరుపై పాఠశాల విద్యాధికారులతో ఉండవల్లిలోని తన నివాసంలో లోకేశ్ సమీక్ష నిర్వహించారు.*


2 లో

### అంతా ఇంతే!



అసలు ఆయన ముందు అసెంబ్లీకి రావాలి కదా సార్

### ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో
## పరిశ్రమల స్థాపనకు కృషి

- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్
- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డితో కలిసి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌ను పరిశీలించిన మంత్రి భరత్
- జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీని సందర్శించి యాజమాన్యం, పరిశ్రమల శాఖ అధికారులతో మంత్రి సమావేశం

ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్లో పరిశ్రమల స్థాపనకు కృాషి చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డితో కలిసి ఆయన ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్ను పరిశీలించారు. అంతకుముందు ఎయిర్పోర్టు సమీపంలో టిడిపి ప్రభుత్వ హయాంలో సీఎం చంద్రబాబు ఇండస్ట్రియల్ జోన్కు శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు.


2 లో

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
## ఘనంగా నిర్వహించాలి

- వేడుకల నిర్వహణకు పంచాయతీలకు నిధుల పెంపు
- ఆగస్టు 15 కార్యక్రమాలకు ఇచ్చే మొత్తాలను రూ.10 వేలు, రూ.25 వేలకు పెంపు
- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటన

*2011 జనాభా ఆధారంగా 5 వేలులోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.10 వేలు, 5వేలు పైబడి జనాభా ఉన్న పంచాయతీలకు రూ.25 వేలు అందిస్తారు. ఈ మొత్తంతో స్వాతంత్ర్య దినోత్సవం రోజున కార్యక్రమాలు నిర్వహించాలి. జనవరి 26న గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలకు ఇదే విధంగా రూ.10 వేలు, రూ.25 వేలు చొప్పున నిధులు అందిస్తారు. పవన్ కళ్యాణ్ ని ఇటీవల పలువురు సర్పంచులు కలిసిన సందర్భంలో- స్వాతంత్ర దినోత్సవం, రిపబ్లిక్ డే నిర్వహణ కూడా కష్టంగా ఉందని వాపోయారు. జెండా పండుగను ఘనంగా చేసేందుకు కూడా తగినన్ని నిధులు ఉండటం లేదని తెలిపారు.*

వివరాలు-2లో





● సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్ ఫర్మేషన్ ప్రాజెక్టు అమలు ● తీరుతెన్నులపై విద్యాశాఖ అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష ● గత ప్రభుత్వం ఖర్చు అంతా కాగితాలకే పరిమితం ● నాడు-నేడు, సాల్ట్ సరిగా అమలైతే చదువుకునే వారి సంఖ్య ఎందుకు తగ్గిందని వ్యాఖ్య

# పాఠాలలోనూ మహిళకు గౌరవం

అమరావతి : ప్రయివేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలని మంత్రి నారా లోకేష్ అన్నారు. మహిళలను గౌరవించేలా పాఠ్యాంశాలు రూపొందించాలని తెలిపారు. సాల్ట్ ప్రాజెక్టుపై శుక్రవారం పాఠశాల విద్యాధికారులతో లోకేష్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు సహకారంతో అమలవుతున్న సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్ ఫర్మేషన్ ప్రాజెక్టు అమలు తీరుపై పాఠశాల విద్యాధికారులతో ఉండవల్లిలోని తన నివాసంలో లోకేశ్ సమీక్ష నిర్వహించారు. నాడు-నేడు, సాల్ట్ వంటి పథకాలపై గత ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేసినట్లు కేవలం కాగితాల్లో మాత్రమే చూపుతోందని అన్నారు. అదే నిజమైతే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే వారి సంఖ్య ప్రస్తుతం 2 లక్షలకు ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. దీనిపై లోతైన విశ్లేషణ చేసి, నాణ్యమైన విద్య అందించి.. మెరుగైన ఫలితాలు పొందడం కోసం చిత్తశుద్ధితో పని చేయాలని అధికారులకు సూచించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

# ఘనంగా నిర్వహించాలి

● వేడుకల నిర్వహణకు పంచాయతీలకు నిధుల పెంపు ● ఆగస్టు 15 కార్యక్రమాలకు ఇచ్చే మొత్తాలను రూ.10 వేలు, రూ.25 వేలకు పెంపు ● ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటన



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతీ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని... ఆనాడు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణకు పంచాయతీలకు నిధుల కొరత లేకుండా తమ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందని ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పంచాయతీల్లో ఆగస్టు 15న వేడుకల నిర్వహణకు ఇచ్చే మొత్తాన్ని గణనీయంగా పెంచుతున్నామన్నారు. ఇప్పటి వరకూ మైనర్ పంచాయతీలకు రూ.100, మేజర్ పంచాయతీలకు రూ.250 ఇచ్చేవారు. ఇప్పుడు ఆ మొత్తాలను రూ.10 వేలు, రూ.25 వేలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. 2011 జనాభా ఆధారంగా 5 వేలులోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.10 వేలు, 5వేలు పైబడి జనాభా ఉన్న పంచాయతీలకు రూ.25 వేలు అందిస్తారు. ఈ మొత్తంతో స్వాతంత్ర్య దినోత్సవం రోజున కార్యక్రమాలు నిర్వహించాలి. జనవరి 26న గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలకు ఇదే విధంగా రూ.10 వేలు, రూ.25 వేలు చొప్పున నిధులు అందిస్తారు. పవన్ కళ్యాణ్ ని ఇటీవల పలువురు సర్పంచులు కలిసిన సందర్భంలో– స్వాతంత్ర దినోత్సవం, రిపబ్లిక్ డే నిర్వహణ కూడా కష్టంగా ఉందని వాపోయారు. జెండా పండుగను ఘనంగా చేసేందుకు కూడా తగినన్ని నిధులు ఉండటం లేదని తెలిపారు. ఇందుకు సంబంధించి పంచాయతీలకు ఎంత మొత్తాలు ఇస్తున్నదీ తెలియచేయాలని పవన్ కళ్యాణ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గత 34 ఏళ్లుగా రూ.వంద, రూ.250 చొప్పునే అందిస్తున్నట్లు తెలిపారు. ఆ స్వల్ప మొత్తాలతో కార్యక్రమాల నిర్వహణ సాధ్యం కాదనీ, ఈ వేడుకలను పంచాయతీ సర్పంచులు, సిబ్బంది ఘనంగా చేపట్టాలంటే తగిన మొత్తం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆ మేరకు రూ.10 వేలు, రూ.25 వేలు నిర్ణయించారు. పంచాయతీల అధ్వర్యంలో ఆగస్టు 15, జనవరి 26 నాటి కార్యక్రమాలు ఏ విధంగా చేయాలో కూడా మార్గదర్శకాలు నిర్దేశించారు. జాతీయ వేడుకలైన స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల విశిష్టత ఉట్టిపడేలా కార్యక్రమాల నిర్వహణ ఉండాలి. పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఆగస్టు 15 విశిష్టత, రాజ్యాంగ విలువ, స్థానిక సంస్థల పాలన లాంటి అంశాలపై వ్యాస రచన, క్విజ్, డిబేట్ లాంటి పోటీలు నిర్వహించాలి. ఆటల పోటీలు నిర్వహించాలి. ఈ పోటీల నిర్వహణలో సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులను భాగస్వాములను చేయాలి. బహుమతులు అందించాలి. పంచాయతీ పరిధిలోని స్వతంత్ర సమరయోధులు, రక్షణ రంగం నుంచి వచ్చివారినీ, పారిశుధ్య కార్మికులను సత్కరించాలి. పాఠశాలలు, అంగన్వాడీల్లోని పిల్లలకు మిఠాయిలు/చాక్లెట్లు అందించాలి. పారిశుధ్యంపై మహాత్మా గాంధీజీ చెప్పిన మాటలతో ప్రమాణం చేయించాలి.

## విత్తనాలు సరఫరా చేయమంటే

# రైతుల్ని రెచ్చగొట్టడమా




ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రైతులకు విత్తనాలు సరఫరా చేయండని అడిగితే, అది రైతులను రెచ్చగొట్టడం ఎలా అవుతుందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా ప్రశ్నించారు. విత్తనాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని ప్రభుత్వానికి తెలియ చేయాలని, వారికి విత్తనాలు సరఫరా కావాలనే ఉద్దేశంతో తాను ప్రశ్నిస్తే దానిని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మరో విధంగా భావించారని చెప్పారు. విత్తనాల కొరతపై మంత్రి ఇచ్చిన వివరణ తలా తోక లేనిదిలా ఉందన్నారు. సాగర్ కుడికాలువ కింద రైతులకు విత్తన కొరత లేదని గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పగలరా అని ఆమె ప్రశ్నించారు. పల్నాడు జిల్లాలో కౌంటర్ల దగ్గర రైతుల పడుతున్న కష్టాలు మీకు కనిపించడం లేదా ? సంబంధిత శాఖ మంత్రి నేరుగా పరిస్థితి చూసే మాట్లాడుతున్నారా ? అని ప్రశ్నించారు. సంక్షోభం నుంచి సంక్షేమం అంటే కుండపోత వర్షంలో మహిళలను ఇబ్బందులు పాలు చేయడమే కాబోలు అని ఎద్దేవా చేశారు. రైతుల గురించి ప్రశ్నిస్తే సమాధానం చెప్పే దమ్ము లేక కుటుంబాన్ని గుంజుతున్నారన్నారు. రైతు సంక్షేమాన్ని వైసీపీ ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్లనే కదా..కూటమికి ప్రజలు పట్టం కట్టారని వివరించారు. **జగన్ నిండా ముంచారు :** రైతులను వైఎస్ జగన్ నిండా ముంచారని, అందుకనే 11 సీట్లకు పరిమితం చేశారని, మోసం చేశారు అనే కదా కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదన్నారు. రైతులను వ్యతిరేకించే బీజేపీ తో మీరు కూటమి కట్టి, పక్షపాతిగా ఉంటామని హామీలు ఇచ్చి, గద్దెనెక్కి, ఇప్పుడు రైతులను వర్షంలో నిలబెట్టారని ధ్వజమెత్తారు. మీ సర్కారుకి న్యాయమా ఇది న్యాయమా అని ప్రశ్నించారు.

# ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమల స్థాపనకు కృషి

● రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ● పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డితో కలిసి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌ను పరిశీలించిన మంత్రి భరత్ ● జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీని సందర్శించి యాజమాన్యం, పరిశ్రమల శాఖ అధికారులతో మంత్రి సమావేశం



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డితో కలిసి ఆయన ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్ను పరిశీలించారు. అంతకుముందు ఎయిర్పోర్టు సమీపంలో టిడిపి ప్రభుత్వ హయాంలో సీఎం చంద్రబాబు ఇండస్ట్రియల్ జోన్కు శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. కొందరు దుండగులు శిలాఫలకం ధ్వంసం చేయడాన్ని ఆయన ఖండించారు. ఆ తర్వాత ఇండస్ట్రియల్ జోన్కు వెళ్లి అధికారులతో మాట్లాడారు. నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై ఏపీఐఐసీ అధికారులతో చర్చించారు. అనంతరం జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీని సందర్శించి ఫ్యాక్టరీ యాజమాన్యం, ఏపీఐఐసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీకి సంబంధించిన వివరాలను మంత్రి టి.జి భరత్, ఎమ్మెల్యే చరితారెడ్డికి ఫ్యాక్టరీ యాజమాన్యం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సీఎం అవ్వడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయిన పరిశ్రమలు మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నాయని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో విధ్వంసం తప్ప జరిగిందేమీ లేదన్నారు. తమ టిడిపి ప్రభుత్వం అభివృద్ధే మంత్రంగా ముందుకు వెళుతోందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ యాజమాన్యం.. మళ్లీ టిడిపి ప్రభుత్వం రావడంతో ఇప్పుడున్న ఫ్యాక్టరీని మరింత విస్తరించేందుకు ముందుకొస్తోందని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వ సహకారం లేకపోవడంతో జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణం నెమ్మదిగా సాగిందన్నారు. ప్రభుత్వం తరువున ఫ్యాక్టరీకి అందించాల్సిన విద్యుత్, వాటర్, రైల్వే సైడింగ్స్ ఏదీ గత ప్రభుత్వం చేయలేదన్నారు. పారిశ్రామికవేత్తలందరితో చర్చలు జరువుతున్నామని.. వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వారందరూ ఆసక్తిగా ఉన్నట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీ నుండి వెళ్లిపోయిన ఓ పరిశ్రమ చెన్నైలో రూ.3 వేల కోట్లతో ప్లాంటును ఇప్పుడు నడువుతుందని తెలిపారు. మళ్లీ మన రాష్ట్రానికి రావడానికి వాళ్లు ఆసక్తిగా ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్ లో మౌలిక సదుపాయాల కల్పనకు 1800 కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. శ్రీసిటీ గ్రీన్ జోన్లో ఉందని, ఓర్వకల్లు రెడ్ జోన్లో ఉండటంతో ఎలాంటి పరిశ్రమలైనా ఇక్కడ ఏర్పాటుచేయొచ్చన్నారు. ఇలాంటి చోట మౌలిక సదుపాయాలు బాగా కల్పిస్తే ఓర్వకల్లులో పరిశ్రమలు భారీగా ఏర్పాటయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందుకే బెస్ట్ కన్సల్టెన్సీతో మాట్లాడి ఇండస్ట్రియల్ జోన్లో సమస్యలేమైనా ఉంటే గుర్తించి సరిచేసుకుంటామన్నారు. జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ యాజమాన్యం సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తమ ప్రభుత్వం మరో రెండు దశాబ్దాల పాటు కొనసాగుతుందని.. పారిశ్రామికవేత్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఏపీని అభివృద్ధిలో ముందుకు తీసుకెళతామన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్లో పెట్టుబడులు ఊహించిన దానికంటే ఎక్కువగానే వస్తాయన్నారు. ఇక్కడ నీరు, విద్యుత్, రోడ్డు, రైల్వే లైన్ ఇతర సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. త్వరలోనే కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ పారిశ్రామిక వాడను అభివృద్ధి చేసేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, ఇక్కడ అనేక పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా ఈ గ్రామాలలోని యువతకు ఉద్యోగావకాశాలు కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ ఎండి కొయాంక, కర్నూల్ ఆర్డీవో శేషిరెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, ఇండస్ట్రీస్ జిఎం మారుతి ప్రసాద్, ఓర్వకల్లు తహసిల్దార్ వెంకటరమణ, ఇండస్ట్రియల్ ఏఈ సందీప్, తదితరులు పాల్గొన్నారు.



## అన్నవరం సత్యదేవుని

# ధ్వజస్తంభం స్వర్ణమయం

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి: దేశంలోనే శివ కేశవులు ఒకే పీఠంపై వెలసి బ్రహ్మ విష్ణు మహేశ్వరుల నిలయంగా విరాజిల్లుతున్న ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం. స్వామివారు కింద యంత్ర రూపంలో బ్రహ్మగా, కింద నుంచి పై వరకు లింగాకారం గా శివుడిగా, పైన పీఠంపై పరమశివుడు పక్కనే అనంతలక్ష్మి సమేత సత్యనారాయణ స్వామి కొలువుదీరిన దివ్య క్షేత్రం ఇది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం అనివేటి మండపంలోని ధ్వజ స్తంభానికి స్వర్ణమయం మేఘలాలు, సుదర్శన చక్రం పనులు గురువారంతో పూర్తయ్యాయి. శుక్రవారం ఉదయం ధ్వజ స్తంభానికి అమర్చిన స్వర్ణ మేఘలాలు, సుదర్శన చక్రానికి ఆలయ ఇంచార్జ్ ఈవో రమేష్ బాబు ఆధ్వర్యంలో అర్చకులు, వేద పండితులు, పురోహితులు ప్రత్యేక పూజలు చేసి 11 గంటలకు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. 300 కిలోల రాగితో రూపొందించిన ధ్వజ స్తంభానికి బంగారు తాపడానికి 1800 గ్రాములు బంగారం, అయిందని దేవస్థానం అధికారులు తెలియజేశారు. నెల్లూరుకు చెందిన దాతల సహాయంతో గస్తంలో మూడు కోట్లతో నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట, దానికి స్వర్ణకవచం పనులు గత సంవత్సరం చేపట్టారు. ఈ ధ్వజస్తంభ కవచాల పనులను చెన్నైకి చెందిన స్మార్ట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో బంగారు పూత పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరుకు చెందిన ధ్వజస్తంభ దాత దంపతులు, ఏఈఓ దామెర్ల కృష్ణారావు, నాగభట్ల రవి శర్మ, పాలంకి పట్టాభిరామమూర్తి , అర్చకులు కోట సుబ్రహ్మణ్యం, దత్తు శర్మ, సుధీర్ కుమారు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఎమ్మెల్యే మాత్రమే.. సీఎం కాదు..



అమరావతి ..జగన్ ఉత్త ఎమ్మెల్యే మాత్రమే.. ముఖ్యమంత్రి కాదని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. ప్రజలు ఆయన్ను ఎన్నుకున్నారు కాబట్టి అసెంబ్లీకి రావాలని సలహా ఇచ్చారు. అన్ని పార్టీలకు ఇచ్చినట్లే తనకూ అవకాశం ఇస్తానని తెలిపారు. అంతేతప్ప ఎమ్మెల్యేగా గెలిచి సభకు రాను అనడం పద్ధతి కాదని స్పష్టం చేశారు. జగన్‌ను ప్రజలు ఎన్నుకున్నారని.. ఆయన్ను ఎన్నుకుంటే మా ప్రాంతం బాగుపడుతుందని అనుకుని ప్రజలు ఎన్నుకున్నారని అయ్యన్నపాత్రుడు అన్నారు. అది పక్కనబెట్టి నేను అసెంబ్లీకి రానని జగన్ అంటున్నాడని.. అసెంబ్లీకి రానడం పద్ధతి కాదని హితవుపలికారు. పగలు ఉంటాయి.. పోతాయి.. ప్రజలు ఎన్నుకున్నారు కాబట్టి అసెంబ్లీకి వచ్చి సమస్యలపై మాట్లాడాలని సలహా ఇచ్చారు. స్పీకర్‌గా తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వనని ఎందుకు ఊహించుకుంటున్నారని ప్రశ్నించారు. అన్ని పార్టీల వాళ్లకు ఇచ్చినట్లే వాళ్లకూ అవకాశం ఇస్తానని స్పష్టం చేశారు. అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చినట్లే వైసీపీకి అవకాశం ఇస్తానని.. కాకపోతే కొన్ని కండీషన్లు ఉన్నాయని అయ్యన్నపాత్రుడు చెప్పారు. సభలో మెంబర్స్‌ను బట్టి క్వశ్చన్స్ వేయొచ్చని చెప్పారు. సభలో తెలుగు దేశం పార్టీకి ఎక్కువ మెంబర్స్ ఉన్నారు కాబట్టి వాళ్లు ఎక్కువ క్వశ్చన్స్ వేయొచ్చని చెప్పారు. ఆ తర్వాత జనసేన పార్టీకి ఎక్కువ క్వశ్చన్స్ వేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఆ తర్వాత కోటా బీజేపీకి ఉంటుందని.. దాని తర్వాత కోటా వైసీపీకి వస్తుందని వివరించారు. అంతేకానీ తనకే అన్ని క్వశ్చన్స్ అడిగే ఛాన్స్ ఇవ్వాలంటే కుదరదని అన్నారు. దానికి కొన్ని రూల్స్, పద్ధతులు ఉంటాయని తెలిపారు. అవన్నీ తెలుసుకుని జగన్ అసెంబ్లీకి రావాలని కోరారు. ప్రజలు ఎన్నుకున్నారు కాబట్టి మీరు అసెంబ్లీకి రావాలని జగన్‌కు అయ్యన్నపాత్రుడు సూచించారు. ప్రజా సమస్యలు, రాష్ట్ర సమస్యల గురించి మాట్లాడాలని సూచించారు. పద్ధతి ప్రకారం ఎంత టైమ్ ఇవ్వాలో అంత టైమ్ ఇస్తానని తెలిపారు. అంతేతప్ప సభకు రానంటే ప్రజలు ఒప్పుకుంటారా? అని ప్రశ్నించారు.

# ఆపరేషన్ ఆకర్ష్‌లో ఎవరిదారి వారిదే

● విశాఖలో టీడీపీలోకి 7గురు కార్పొరేటర్లు. 5గురు కార్పొరేటర్లు జనసేనలో చేరిక ● అనంతపురం జిల్లాలో వైసీపీ జిల్లా అధ్యక్షులు బీజేపీలో చేరిక



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆపరేషన్ ఆకర్ష్ విధానంలో కూటమి నేతలు ఎవరిదారి వారిదే అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. పది రోజుల క్రితం బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు నేతలు, కార్యకర్తల వలసల విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకుందామనుకున్నాయి. ఏ పార్టీలో ఎవరు చేరడానికి ముందుకు వచ్చినా, మిగిలిన పార్టీలకు ఆ నాయకుల సమాచారాన్ని తెలియ చేయాలని నిర్ణయం తీసుకున్నాయి. యువనేత నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లు చేరికల ప్రస్తావన వచ్చిన సమయంలో ఒకరికొకరం సంప్రదింపులు జరిపిన తరువాతనే వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులను చేర్చుకుందామని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఆ నిర్ణయాన్ని ఇప్పుడు మూడు పార్టీలు పాటించడం లేదు. తమ పార్టీ నేతల్ని ఎవరు సంప్రదిస్తే, వారిని హడావుడిగా పార్టీలో చేర్చేసుకుంటున్నారు. ఒక వారం రోజుల్లో జరిగిన వరుస సంఘటనలు ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు. వైసీపీ అనంతపురం జిల్లా ప్రెసిడెంట్ పైలా నరసింహయ్య ఆ పార్టీకి రాజీనామా చేసి బిజేపీలో చేరిపోయారు. వ్యక్తిగత కారణాల వలన తాను పార్టీ ప్రెసిడెంట్ పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. బీజేపీ రాష్ట్ర అధినేత్రి దగ్గుపాటి పురందేశ్వరీ సమక్షంలో ఆ పార్టీ తీర్థం తీసుకున్నారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల సమయంలో వైసీపీ చిత్తుచిత్తుగా ఓడిపోయిన విషయం విధితమే. ఇప్పుడు ఓటమిపాలైన నాయకులు, కార్యకర్తలు తమ భవిష్యత్ పై ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఇతర పార్టీల్లోని సీనియర్ నాయకులను కలిసి తాము ఆ పార్టీలో చేరాలనుకుంటున్నామని, అందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. అయితే వైసీపీ నాయకులను ఏ పార్టీ చేర్చుకోడానికి ఆసక్తి చూపడం లేదు. దీంతో వైసీపీ నాయకులు తమకు తెలిసిన నాయకుల ద్వారా సిఫారసు చేయించుకుని పార్టీలోకి రావడానికి ప్రయత్నం చేస్తున్నారు. అనంతపురం జిల్లాలోనూ ఇదే జరిగింవిశాఖపట్నంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఇతరపార్టీల నాయకులు, కార్యకర్తలను చేర్చుకునే విషయంలో ఎటువంటి సంప్రదింపులు జరపలేదు. టీడీపీ నేత గండిబాబ్జీ ఆధ్వర్యంలో ఏడుగురు వైసీపీ కార్పొరేటర్లను చేర్చుకున్నారు. అదే విధంగా విశాఖ సిటీ జనసేన అధ్యక్షులు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఐదుగురు వైసీపీ కార్పొరేటర్లు జనసేనలో చేరారు. బిజేపీ శాసన సభ్యులు విష్ణుకుమార్ రాజు అధ్వర్యంలో బిజేపీ చేరిన కార్పొరేటర్లుకూడా ఎవరి సంప్రదింపులు లేకుండా జరిగినట్లు పార్టీ వర్గాల కథనం. గుంటూరు జిల్లాలో వైసీపీకి చెందిన మాజీ శాసన సభ్యులు కిలారి రోశయ్య, మద్దాలి గిరిధర్ లు వైసీపీకి రాజీనామా చేశారు. అయితే వీరిలో కిలారి రోశయ్య జనసేన పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కావు సామాజికవర్గానికి చెందిన రోశయ్య వైసీపీ నుంచి పొన్నూరు శాసన సభ్యునిగా 2019 సంవత్సరంలో పోటీ చేసి గెలుపొందారు. 2024 ఎన్నికల్లో అక్కడ సీటు ఇవ్వకుండా గుంటూరు ఎంపీగా పోటీ చేయాలని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ అదేశించారు. అక్కడి నుంచి పోటీ చేసే అవకాశాలు లేవని ముందుగానే ఊహించిన రోశయ్య ప్రచార కార్యక్రమాలు కూడా చేపట్టలేదు. ఒక దశలో తాను పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేయలేనని రోశయ్య ఆ పార్టీ అధినేత జగన్ కు చెప్పారు. ఎన్నికల తేదీ సమీపించడంతో రోశయ్యనే కొనసాగించారు. తనకు ఇష్టం లేకుండా పోటీ చేయాల్సిన పరిస్థితి రావడంతో రోశయ్య ఫలితాల అనంతరం వైసీపీకి రాజీనామా చేశారు. జనసేన అధినేత పవన్ తో ఆ కుటుంబానికి సన్నిహిత సంబంధాలు ఉండటంతో రోశయ్య ఆ పార్టీలో చేరనున్నారని తెలుస్తోంది. ఇక్కడ కూడా టీడీపీ, జనసేన పార్టీల మధ్య ఎటువంటి సంప్రదింపులు జరగలేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే రోశయ్య రాకను ఇప్పటి నుంచే జనసేనలో వ్యతిరేకించే నాయకులు అధిక సంఖ్యలో ఉండటంతో పార్టీల మధ్య విబేధాలు పెరిగే అవకాశాలు కనపడుతున్నాయి. విజయవాడలో మాజీ డిప్యూటీ మేయరు అళ్ల చల్లారావు వైసీపీకి శుక్రవారం రాజీనామా చేశారు. కావు సామాజికవర్గానికి చెందిన వారు కావడంతో జనసేన పార్టీలో చేరనున్నారని తెలుస్తోంది. టీడీపీ నాయకులు ఇతని పట్ల వ్యతిరేకంగా ఉన్నప్పటికీ, ఆ పార్టీకి మిత్రపక్షమైన జనసేన చేర్చుకుంటోంది. నేతల చేరిక విషయంలో పార్టీలు ఎవరి దారి వారిదే అనే రీతిలో వ్యవహరిస్తున్నారు.

## విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

విశాఖ: ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కూటమి అభ్యర్థి ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతోంది. అందరి అభిప్రాయాలు తీసుకున్న అధినేత చంద్రబాబు.. క్షేత్రస్థాయిలో ఓట్ల అధ్యయనానికి ఆరుగురు సభ్యులతో కమిటీ వేశారు. సభ్యులుగా పల్లా శ్రీనివాసరావు, వంగలపూడి అనిత, గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తి, జనసేన నుంచి పంచకర్ల రమేష్, భాజపా నుంచి విష్ణుకుమార్‌రాజు అధ్యయనం చేయనున్నారు. అర్బన్‌లో ఎన్ని ఓట్లు, రూరల్‌లో ఎన్ని ఓట్లనే అంశంపై పూర్తి నివేదిక ఇవ్వాలని కమిటీని చంద్రబాబు ఆదేశించారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఇప్పటికే చాలా మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కూటమికి మద్దతు తెలిపారని సీఎంకు నేతలు వివరించారు. కొంతమంది ఎంపీటీసీలు, జెడ్పీటీసీలను వైకాపా ఇప్పటికే క్యాంపులకు తరలించిందని అధినేత దృష్టికి తెచ్చారు. జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీల బలా బలాలపై నేతలతో చర్చించారు.

# గొప్పతనం అనేది సంపాదించటంలో కాదు, దాన్ని సద్వినియోగం చేసుకోవటంలో ఉంటుంది

● భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య ఉద్బోధ ● గూడూరులోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు ఏ.శ్యామసుందర్ రెడ్డి డా. సి.రాధాకృష్ణా రెడ్డి గార్ల విగ్రహాలను ఆవిష్కరించిన పూర్వ ఉపరాష్ట్రపతి ● విగ్రహాల ఏర్పాటు పరమార్థం... వారి స్ఫూర్తిని అందిపుచ్చుకోవటమే ● వారిరువురూ ఆ రోజుల్లోనే మహిళలకు ప్రత్యేక కళాశాలను ఏర్పాటు చేయటం స్ఫూర్తిదాయకం ● మహిళా సాధికారత దిశగా సమాజ దృక్కోణంలో మార్పు రావాలి ● మహిళా సాధికారత ద్వారానే ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాల సాధికారత సాధ్యమౌతుంది

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గొప్పతనం అనేది సంపాదించటంలో ఉండదని, దాన్ని సద్వినియోగం చేసుకోవటంలో దాగి ఉంటుందని భారతదేశ గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. సంపద పెంచుకోవటంతో పాటు సమాజానికి మనకు సంపాదనలో కొంత భాగాన్ని పంచటంలోనే నిజమైన ఆనందం దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. గూడూరులోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాల ఆవరణలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు ఏ.శ్యామసుందర్ రెడ్డి డా. సి.రాధాకృష్ణా రెడ్డి గార్ల విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థినులతో కాసేపు ముచ్చటించిన ఆయన, కార్యక్రమంలో భాగంగా మహనీయమూర్తి డా. సి.ఆర్.రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు. మహనీయుల విగ్రహావిష్కరణల్లోని పరమార్థం వారి జీవితాన్ని ముందు తరాలకు తెలుసుకుని, వారి స్ఫూర్తితో సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావటమే అని ఆయన పేర్కొన్నారు. గూడూరు లాంటి ఊర్లో ఆ రోజుల్లోనే ఓ మహిళా కళాశాల నెలకొల్పాలన్న ఈ మిత్రద్వయం స్ఫూర్తి ముందు తరాలకు ఆదర్శనీయమైనదన్న శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు, 1981లో 56 మంది విద్యార్థులు, 6 మంది ఉపాధ్యాయులతో ప్రారంభమైన కళాశాల ఈరోజు ఆదర్శనీయమైన స్థితిలో ఉండటం ఆనందదాయకమన్నారు. శ్రీ అల్లారెడ్డి శ్యామసుందర రెడ్డి గారి వ్యాపారదక్షతను ప్రశంసించిన ఆయన, వారి పట్టుదల, క్రమశిక్షణ, కష్టపడి పని చేసే తత్వం, చిత్తశుద్ధి కార్యదీక్ష వంటి వాటితో పాటు వారి నిరడంబరతను ఈతరం యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. బంగారానికి తావి అబ్బినట్లు... శ్రీ శ్యామసుందర్ రెడ్డి గారికి శ్రీ సి.ఆర్.రెడ్డి గారు మిత్రునిగా లభించటం, వీరిరువురి సారథ్యంలో వారి మానసపుత్రికగా కళాశాలను ప్రారంభించిన వారి క్రాంతదర్శనం ఉన్నతమైనదని పేర్కొన్నారు. మహిళా సాధికారతను అనేక కోణాల్లో ఆలోచించి, అర్థం చేసుకోవలసిన అవసరం ఉందన్న శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు, వ్యక్తిగత విశ్వాసాలు, విలువలు, వైఖరుల గురించి సమాజం ఆలోచించే తీరులో మార్పు రావాలని పేర్కొన్నారు. పురాణాలు మొదలుకుని భారతదేశంలో మహిళలకు ఇచ్చిన విలువ ఉన్నతమైనదన్న ఆయన, బ్రిటీష్ వారి పాలనా సమయంలో వివిధ కారణాల వల్ల మహిళలు వివక్షతకు గురయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఇంకా మహిళపై హింస, అసమానతలు, వివక్ష, అత్యాచారాల వంటివి అక్కడక్కడా చోటు చేసుకోవటం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, ఈ పరిస్థితి మారాలంటే యువతకు భారతీయ సంస్కృతిని అలవాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బావి, చెరువు, వనం, మండపం, దేవాలయం, రావిచెట్టు, పుత్రుడు అనే పెద్దలు వివరించిన సప్త సంతానాల గురించి ప్రస్తావించిన శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు, సంతానం అంటే నలుగురికీ సేవ చేయటమనే విషయాన్ని శ్రీ శ్యాంసుందర్ రెడ్డి గారు గుర్తించి వారి మేనమామ, మేనత్తలకు నిజమైన సంతానంగా ఈ కళాశాల స్థాపన ద్వారా నిలిచారన్నారు. ఇలాంటి పెద్దల జీవితాలను యువత అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్న ఆయన, వారి జీవితాల నుంచి విజయాలను కాక, విజయం కోసం పడిన శ్రమను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



సూర్య
విజయవాడ శనివారం
10 ఆగస్టు 2024



# స్వాతంత్ర్య దినోత్సవం రోజున పతాకావిష్కరణ చేసే మంత్రుల జాబితా

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీలో ప్రతీ ఏటా జరిగే తరహాలోనే స్వాతంత్ర దినోత్సవం రోజున పతాకావిష్కరణకు మంత్రుల్ని ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరుగుతున్న తొలి జెండా ఆవిష్కరణ వేడుక కావడంతో ఏయే మంత్రులకు ఏయే జిల్లాలు కేటాయించారన్నది ఆసక్తి రేవుతోంది. ప్రభుత్వం ఇవాళ విడుదల చేసిన జాబితాలో 25 జిల్లా కేంద్రాల్లో జెండా ఆవిష్కరించేందుకు ఎంపిక చేసిన మంత్రుల జాబితా ఇలా ఉంది. విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయి స్వాతంత్ర వేడుకలు నిర్వహిస్తోంది. నగరంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో సీఎం చంద్రబాబు పతాకావిష్కరణ చేస్తారు. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించిన మంత్రులు కూడా ఇందులో హాజరవుతారు. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాకినాడలో పతాకావిష్కరణ చేయనున్నారు. నారా లోకేష్ గుంటూరులోనూ, అచ్చెన్నాయుడు శ్రీకాకుళంలోనూ జెండాలు ఎగరేస్తారు. కొల్లు రవీంద్ర మచిలీపట్నంలో, నాదెండ్ల మనోహర్ నరసరావుపేటలో, నారాయణ నెల్లూరులో, వంగలపూడి అనిత అనకాపల్లిలో, సత్యకుమార్ చిత్తూరులో, నిమ్మల రామానాయుడు భీమవరంలో, ఫరూక్ కడపలో, ఆనం రామనారాయణరెడ్డి తిరుపతిలో, పయ్యావుల కేశవ్ అనంతపురంలో, అనగాని సత్యప్రసాద్ విశాఖలో, పార్థసారథి ఏలూరులో, డోలా బాలవీరాంజనేయస్వామి ఒంగోలులో, గొట్టిపాటి రవి బాపట్లలో, కందుల దుర్గేష్ రాజమండ్రలో జెండా ఎగరవేయనున్నారు.బీసీ జనార్ధన్ రెడ్డి నంద్యాలలో, వాసంశెట్టి సుభాష్ అమలాపురంలోనూ, కొండపల్లి శ్రీనివాస్ విజయనగరంలోనూ, మండిపల్లి రాంపప్రాద్ రెడ్డి రాయచోటిలోనూ జెండా ఎగరవేయనున్నారు. అయితే అల్లూరి సీతారామరాజు జిల్లాకు మాత్రం కలెక్టర్ దినేష్ కుమార్ ను జెండా ఎగరవేసేందుకు ప్రభుత్వం ఎంపిక చేసింది.






## 5 దశాబ్దాల ఈనాడుకు
# ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఈనాడు పత్రిక స్వర్ణోత్సవాన్ని పునస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ పత్రికకు, ఆ సంస్థ యాజమాన్యానికి, పాఠకులు, పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ పత్రికతో తనకున్న సంబంధాన్ని, అక్షర యోధుడు దివంగత రామోజీరావుతో ఉన్న అనుబంధాన్ని ఒకసారి మననం చేసుకున్నారు. వారి మాటల్లోనే... జనం కోసమే జర్నలిజం....ప్రజల కోసమే పత్రికా రంగం అని చాటిన 50 ఏళ్ల అక్షర శిఖరం ఈనాడు పత్రిక. 1974లో విశాఖలో ప్రస్థానాన్ని ప్రారంభించి తెలుగు ప్రజల జీవన విధానంలో భాగమైన అద్భుత ఆవిష్కరణ ఈనాడు. సమాజాన్ని జాగృతం పరచడానికి, ప్రజల గళం వినిపించడానికి ఆవిర్భవించి.. దిన దిన ప్రవర్ధమానమై వెలుగొందుతున్న ఈనాడు పత్రికకు స్వర్ణోత్సవ వేళ మన సారా శుభాకాంక్షలు తెలువుతున్నాను. అక్షర యోధుడు రామోజీరావు గారు తెలుగు జర్నలిజంపై వేసిన తిరుగులేని ముద్ర ఈనాడు తన 50 ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయులకు, పాఠకులకు, జర్నలిస్టులకు శుభాకాంక్షలు. విలువలు, విశ్వసనీయత, ప్రజల తరవున పోరాటం, తలవంచని నైజం, నిత్య నూతనంతో అనునిత్యం ప్రజాహితంగా సాగుతున్న ఈనాడు దినపత్రిక తెలుగు జాతికి లభించిన ఆభరణం. పత్రిక అంటే వ్యాపారం కాదని, మీడియా అంటే సమాజహితం అని నమ్మి, ఆ సిద్ధాంతాన్ని 5 దశాబ్దాల పాటు ఆచరించింది కాబట్టే...నేడు ఈనాడు పత్రిక ఎవరూ అందుకోలేని స్థాయిని చేరుకుంది.

కొన్ని లక్షల మందికి రోజువారీ దినచర్య ఈనాడు పఠనంతోనే ప్రారంభం అవుతుంది. వార్తల గురించి ఏ అంశంపై చర్చ వచ్చినా ఈనాడులో వచ్చిందా అని అడిగే పరిస్థితి మనం ఎప్పుడూ చూస్తాం. అదీ ఈనాడుకు ఉన్న విలువ, గౌరవం. ఉన్నది ఉన్నట్టు చెప్పడంలో ఈనాడు ఎప్పుడూ నిష్కర్షగా పనిచేసింది. ప్రభుత్వం ఎవరిది అన్నది చూడదు...ప్రజల కష్టనష్టాలే చూస్తుంది. పలుసందర్భాల్లో మా ప్రభుత్వంలో తప్పులను ఈనాడు రాస్తే...వాటిని మేం సరిదిద్దుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. 1984 నాటి ప్రజాస్వామ్య ఉద్యమంలో ఈనాడు పోషించిన పాత్ర నాకెప్పటికీ గుర్తుంటుంది. విశ్వసనీయత ఉన్న ఒక పత్రిక న్యాయం వైపు నిలబడి వాస్తవాలను ప్రజలకు వివరిస్తే ఎంతటి ప్రజా చైతన్యం వస్తుంది అనే దానికి నాటి ప్రజాస్వామ్య ఉద్యమం ఒక మచ్చుతునక. ఈనాడు అనేది పూర్తిగా ప్రజల పత్రిక.

ప్రజల కోసం పనిచేసే ప్రజాస్వామ్య కరదీపిక. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, ప్రజా చైతన్యం తేవడం, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో సామాన్యుడి అక్షర ఆయుధంగా పనిచేసిన ఈనాడు దినపత్రిక అర్ధ శతాబ్దపు ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న వేళ...అందరికీ శుభాకాంక్షలు తెలువుతున్నాను. తెలుగు జాతికి ఆస్తి లాంటి ఈనాడును అందించిన దివంగత రామోజీ రావుకి నివాళులు అర్పిద్దాం. ఈనాడు వార్తా పత్రికను సమున్నతంగా తీర్చిదిద్దిన ఆయనను ఈ సందర్భంగా స్మరించుకుందాం. 10.08.1974 వ తేదీన పుట్టిన ఈనాడు పత్రిక తెలుగు నేల కీర్తి....దాని సృష్టికర్త రామోజీరావు ఎప్పటికీ స్ఫూర్తి.

## ఆళ్ల నాని వైసీపీకి ప్రత్యక్ష రాజకీయాలకు గుడ్ బై



ఏలూరు,సూర్య బ్యూరో: మాజీ డిప్యూటీ సీఎం, నాటి ఆరోగ్య శాఖ మంత్రి, ఏలూరు మాజీ శాసనసభ్యులు, ఏలూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని ) వైయస్సార్సీపీకి రాజీనామా చేస్తున్నట్టు, అదేవిధంగా ప్రత్యక్ష రాజకీయాలకు గుడ్ బై చెబుతున్నట్టు సంచలన ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో తన వ్యక్తిగత కారణాలతో వైసీపీకి, రాజకీయాలకు స్వస్తి చెబుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, పార్టీ రీజినల్ కో-- ఆర్డినేటర్, ఎంపీ మిథున్ రెడ్డికి తన రాజీనామా లేఖను పంపారు. కాగా ఆళ్ల నాని గా ప్రసిద్ధి చెందిన ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని , ప్రస్తుతం జిల్లా కేంద్రమైన ఏలూరు నుండి 6 సార్లు ఎన్నికల్లో పోటీ చేశారు.3 సార్లు విజయం సాధించారు.3 సార్లు ఓటమి పాలయ్యారు. ఆళ్ల నాని 2004,2009,2019 ఎన్నికల్లో ఏలూరు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1999,2014,2024 లలో జరిగిన ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు.ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య ( చంటి) ఆళ్ల నాని పై ఘన విజయం సాధించారు. ఇదిలా ఉండగా దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి రాష్ట్రంలో ఉన్న ముఖ్య అనుచర గణంలో ఒకరిగా పేరు ఉన్న ఆళ్ల నాని వారి కుటుంబానికి కూడా అత్యంత సన్నిహితులు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజకీయాల్లో ప్రవేశించిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి, వైఎస్ కుటుంబం సహకారంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వరకు బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ కు రాజీనామా చేసి సొంత పార్టీ పెట్టిన తర్వాత వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంట నడిచి, ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలై, ఆ తరువాత మళ్లీ పోటీ చేసి గెలిచారు. అంతేకాకుండా ఏలూరు నుండి 2004,2009 లలో వరుసగా గెలిచిన ఏకైక ఎమ్మెల్యేగా ఆళ్ల నాని ప్రసిద్ధి చెందారు. వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నాని కి శాసనమండలి సభ్యులుగా పనిచేసే అవకాశం కూడా ఇచ్చారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర క్యాబినెట్లో ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు కీలకమైన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిత్వ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో కరోనా కష్టకాలంలో ప్రతినిత్యం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో సమావేశమై ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటు, కరోనా కట్టడి, సహాయ పునరావాస కార్యక్రమాలు అమలు చేసే బాధ్యతలను కూడా చేపట్టారు. అంతకుముందు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షులుగా, ఆ తర్వాత విడిపోయిన ఏలూరు జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో ఓటమిపాలయ్యాక, సుదీర్ఘంగా ఆలోచించి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం.

## అప్లికేషన్ తీసుకోవడం కాదు,
# స్పాట్‌లోనే పరిష్కరిస్తాం

- ప్రజల కోసమే... ప్రజా సమస్యల పరిష్కార వేదిక
- మరికొన్నింటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కారం
- టిడ్కో ఇళ్లపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి
- నిధుల దుర్వినియోగంపై ప్రభుత్వం సీరియస్
- ఎవరిని వదిలి పెట్టే ప్రసక్తే లేదు
- రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వార్నింగ్
- నెల్లూరు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు స్వీకరించిన మంత్రి, రూరల్ ఎమ్మెల్యే
- పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, కమిషనర్, జేసీ, పలువురు అధికారులు
- అధిక సంఖ్యలో తరలి వచ్చిన బాధితులు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రజల కోసమే...రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తీసుకువచ్చారని...ఈ వేదికలో అప్లికేషన్లు తీసుకోవడం కాదని... వాటికి స్పాట్లోనే పరిష్కారం చూవుతున్నామని...రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు కలెక్టరేట్లో శుక్రవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, కమిషనర్ సూర్యతేజలతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలువురు బాధితులు సార్... మా సమస్యను పరిష్కరించాలంటూ నారాయణకు మొర పెట్టుకున్నారు. వెంటనే స్పందించిన నారాయణ...కొన్ని అర్జీలను స్పాట్లోనే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మరి కొన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి...విచారించి పరిష్కరించాలని సంబంధిత అధికారుల్ని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఈ రోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుమారు 50 మంది వరకు అర్జీలు ప్రజలు అందచేశారన్నారు. వాటిలోనే కొన్నింటిని స్పాట్లోనే పరిష్కరించడం జరిగిందన్నారు. మరి కొన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించామని తెలిపారు. కొన్నింటిని కేబినెట్ స్థాయిలో పరిష్కరించాలని..వాటన్నింటిని కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ రోజు కొన్ని రెవెన్యూ సమస్యలు, అదే విధంగా టౌన్ ప్లానింగ్ శాఖలో మరి కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. టౌన్ ప్లానింగ్ లో కమిషనర్ సూర్యతేజ స్పాట్లోనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. అదే విధంగా పోలీసు డిపార్ట్ మెంట్ కి సంబంధించి ఒక కేసు వచ్చిందని...దానిని కూడా ఎస్పీ బాధితులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారన్నారు. ఏదో అర్జీ తీసుకున్నామా... అయిపోయిందనే విధంగా కాకుండా... బాధితులు అందించే ప్రతీ అర్జీని పరిష్కరించేందుకే...సీఎం ప్రజా సమస్యల పరిష్కార వేదికను తీసుకువచ్చారన్నారు. ఉదాహరణకి బుచ్చిరెడ్డిపాళెంలో ప్రభుత్వ పార్కు స్థలంలో ఓ వ్యక్తి ఇటుక బట్టీలు పెట్టుకొని ఉన్నారన్నారు. వెంటనే సంబంధిత అధికారుల్ని ఆదేశించి...అక్కడ పరిస్థితి పరిశీలించి వివరాలు సేకరించాలని చెప్పడం జరిగిందన్నారు. ఆ బిల్డింగ్ పూర్తయిపోగానే...ఆ స్థలంలో పార్కుని నిర్మించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు తీసుకోవడం కాదని... వాటిని పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని నారాయణ స్పష్టం చేశారు. ఈ సిస్టమ్ని కంటిన్యూ చేస్తామని చెప్పారు. అలాగే టిడ్కో ఇళ్లపై ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. వాటన్నింటిని విజిట్ చేయమని మంత్రులందరికి సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రజల సొమ్ముని దుర్వినియోగం చేసిన వారిని ఎట్టి పరిస్థితిలో వదిలేదని లేదని తనదైన శైలిలో హెచ్చరించారు. ఈ క్రమంలోనే తణుకులో టీడీఆర్ బాండ్లలో సుమారు రూ. 700 వందల కోట్లు దుర్వినియోగానికి పాల్పడ్డారని. ఇప్పటికే దానిపై విచారణ జరుగుతోందని, ఎంక్వైరీ రిపోర్ట్ వచ్చిందని...దానిని కూడా సీఎంకి పంపించడం జరిగిందన్నారు. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం ప్రజా పాలన కనిపించని పాలన చేసింది. వీటన్నింటిని పూర్తి స్థాయిలో విచారించి...లీగల్ గా యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## తలా తోక లేని వివరణ ఇస్తారేంటి? మంత్రిగారూ

- మంత్రి అచ్చెన్నాయుడుపై వైఎస్ షర్మిల ఫైర్

అమరావతి ఏపీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటర్లు కూటమికి పట్టం కట్టిన సంగతి తెలిసిందే. రైతు పక్షపాతిగా ఉంటామని ఎన్నికలకు ముందు ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. రైతు పక్షపాతిగా ఉంటామని హామి ఇచ్చి నేడు పట్టించుకోవడం లేదంటూ ట్విట్టర్ ఎక్స్ వేదిక ద్వారా ఆరోపించారు. ఏపీ వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడి కి రైతుల బాధలు కనిపించడం లేదంటూ విమర్శించారు. పల్నాడు జిల్లాలో విత్తనాల కోసం రాత్ర సమయాల్లో కూడా క్యూలైన్లో నిలబెట్టడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. సాగర్ కుడికాలువ కింద రైతులకు విత్తన కొరత తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. కుండపోత వర్షంలోనూ మహిళలు విత్తనాల కోసం ఇబ్బందులు పడ్డారని తెలిపారు. విత్తనాల కొరతపై వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ఇచ్చిన వివరణ తలా తోక లేకుండా ఉందంటూ ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. దీనిపై ఆమె ఎక్స్(ట్విట్టర్) లో ట్వీట్ చేశారు. సాగర్ కుడికాలువ కింద రైతులకు విత్తన కొరత లేదని గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పగలరా? పల్నాడు జిల్లాలో కౌంటర్ల దగ్గర రైతుల పడుతున్న కష్టాలు మీకు కనిపించడం లేదా? సంబంధిత శాఖ మంత్రిగా నేరుగా పరిస్థితి చూసే మాట్లాడుతున్నారా? రాత్రంతా క్యూలైన్లో రైతులను నిలబెట్టడమా మీ ఎన్డీఏ ప్రభుత్వ కట్టుబడి? సంక్షోభం నుంచి సంక్షేమం అంటే కుండపోత వర్షంలో మహిళలను ఇబ్బందులు పాలు చేయడమే కాబోలు అని విమర్శలు గుప్పించారు.



# ఆదివాసీల అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం

- ఆదివాసీల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు
- ఆదివాసీల డప్పును మోగించి వారితో కలిసి నృత్యం చేసిన బాబు
- గిరిసీమల నుండే రాష్ట్రపతిగా ముర్ము ఎదిగారు
- సమగ్ర ప్రణాళికతో ఆదివాసీల్లో పేదరికం రూపుమాపుతాం
- ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గురించి మాట్లాడుకునే రోజుల్లో డోలీ మోతలు బాధాకరం
- గిరిజనుల అభివృద్ధి కోసం ఇకపై చైతన్యం 2.0 కార్యక్రమం
- 2,191 గ్రామాలకు రోడ్ కనెక్టివిటీ కల్పిస్తాం
- రూ.2,373 కోట్లతో ప్రతి గిరిజన కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు
- గత పాలకులు దోచిన ప్రజల సొమ్మును కక్కించి పేదలకే ఖర్చు చేస్తాం
- అరకు కాఫీతో పాటు ఆర్గానిక్ ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం
- పాడేరులో మెడికల్ కాలేజీని రూ.500 కోట్లతో పూర్తి చేస్తాం
- లంబసింగిలో స్వాతంత్ర్య సమరయోధుల కోసం మ్యూజియం ఏర్పాటు
- ప్రపంచ ఆదివాసీ దినోత్సంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అమరావతి :– గిరిజనులు పేదరికంలో వుట్టి పేదరికంలోనే చనిపోతున్నారు. పేదరికం లేని సమాజాన్ని మనం నిర్మించుకోవాలి. ఏ పని చేసినా పేదలను దృష్టిలో పెట్టుకోవాలి. ఆదివాసీల్లో పేదరికం ఎక్కువగా ఉంది...వారిని అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు నేను తప్పకుండా శ్రద్ధ తీసుకుంటా. రాబోయే ఐదేళ్లలో నిర్దిష్ట ప్రణాళికతో పేదరికాన్ని తగ్గిస్తాం. పేరుకు పథకాలు ఇవ్వడం కాదు...వాటి ఫలితాలు ఇచ్చేలా ఉండాలి. చేసే ప్రతి ఒక్క పనితో గిరిజనుల జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకొస్తాం. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ గురించి మాట్లాడుకుంటున్న ఈ రోజుల్లో డోలీ మోతలు కనబడటం చాలా బాధగా ఉంది. నేను రాజకీయ వివక్ష చూపించను...కక్ష సాధింపులకు పాల్పడను. కానీ రాష్ట్ర ప్రజల ఖజానాను, ఆస్తులను దోచిన వారిని శిక్షిస్తా. దోచిన సొమ్మును రికవరీ చేసి పేదలకు ఖర్చు పెడతా. ఈ రోజు నుండి చైతన్యం 2.0 ప్రారంభమైంది. ఈ 2.0 చైతన్యం ఎక్కడ పేదవాడుంటే అక్కడికొచ్చి మీకు కావాల్సిన వనరులు ఇచ్చి పేదరికం నుండి బయటకు తీసుకొస్తాం. మీ జీవితాల్లో వెలుగులు రావాలని కోరుకుంటున్నానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఆదివాసీలు పండించే ఉత్పత్తులు, తయారు చేసే కళాకృతులను పరిశీలించారు. అరకు కాఫీని తాగారు. స్వాతంత్రోద్యమంలో ఆదివాసీల పాత్ర, చరిత్రను తెలియజేసేలా రూపొందించిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. ఆదివాసీ చీరను అడవి తల్లికి సమర్పించారు. అనంతరం ఆదివాసీలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు.

**డీఎస్సీ రాసే గిరిజన అభ్యర్థుల కోసం శిక్షణా కేంద్రాలు..** ఇటీవల 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాం. డీఎస్సీకి పోటీ పడే గిరిజన అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందిస్తాం. గిరిజన విద్యార్థుల కోసం విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తాం. ఆదివాసీల్లో అనేక కళలున్నాయిఅరకు గిరిజన నృత్యం దేశంలోనే ప్రత్యేకమైంది. అనేక కళలున్న ఆదివాసీలు చాలా రంగాల్లో వెనకబడి ఉన్నారు. ప్రతి యేడాది ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో నిర్ణయించారు. ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించాలని జీఓ నెంబర్ 123ను నాడు తెలుగుదేశం ప్రభుత్వంలోనే విడుదల చేసి నిర్వహించాం. కానీ గత ప్రభుత్వం ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించడం మానేసింది. మన దేవానికి రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ఉన్నారు, ఆమెను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి. పాఠశాలలో ఉపాధ్యాయిరాలిగా పని చేస్తూ అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రపతి అయ్యారంటే అదీ ఆదివాసీల్లో ఉండే ప్రతిభ. ఆదివాసీలు అనగానే శౌర్యం, ప్రతిభ, నైపుణ్యం కలిగి ఉంటారు. ప్రకృతిని ఆరాధిస్తారు. ఎగ్జిబిషన్ లో ఏకలవ్యుడి ఫోటోలు చూశాను. గిరిజన కుటుంబంలో వుట్టాడు. విలువిద్యను అందించేందుకు గురువులు నిరాకరిస్తే పట్టుదలతో విద్యనభ్యసించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. అలాంటి వ్యక్తి గిరజనుల్లో వుట్టడం అదృష్టం. వ్యవసాయం, హస్తకళలు, నృత్యం, సంప్రదాయ ఆహారాలను గిరిజనులు పాటిస్తున్నారు. వాటిద్వారా అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. స్వాతంత్ర్యం పోరాటంలో ఆదివాసీలు పెద్దఎత్తున పోరాడారు. బిర్సాముండా, తాత్యా బిల్, మన తెలుగువారైన కొమరం భీం లాంటి వాళ్లు బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. అల్లూరి సీతారామరాజు మీ అండతోనే బ్రిటిష్ వారి ఆధిపత్యాన్ని అంతం చేయడానికి పోరాడి ప్రాణత్యాగం చేశారు. అందుకే దేశానికే ముద్దబిడ్డగా మిలిగిలారు. మీ త్యాగాలు, మీ మద్దతు జాతి మరవదు. దేశంలో 10.42 కోట్ల మంది గిరిజనులున్నారు. రాష్ట్రంలో 5.56 శాత మంది ఉన్నారు. అని సీఎం వివరించారు.

**ఆదివాసీలు వెనకబాటుతనంపై సమగ్ర అధ్యయనం..** మీలో అనేక కట్టుబాట్లు ఉన్నాయి. మైదానంలో ఉండే వారి జీవన ప్రమాణాలు తక్కువగా ఉన్నాయి...ఏజన్సీలో ఉండే వారికి కనీసం రోడ్లు కూడా సరిగా లేవు. సమైఖ్య రాష్ట్రంలో చైతన్యం అనే కార్యక్రమం పెట్టి పెనుమార్పులకు శ్రీకారం చుట్టాం. మైదాన ప్రాంతాల్లో ఉండేవారి కంటే ఏజన్సీలో ఉండేవారికి వనరులు ఎక్కువ అందుబాటులో ఉంటాయి. అరకు కాఫీని ప్రమోట్ చేశాం. అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలను అందిపుచ్చుకున్నాం. చాలామంది అర్గానిక్ ఆహార ఉత్పత్తులను పండిస్తున్నారు. ఎక్కడా దొరకని తేనె మన ప్రాంతాల్లో దొరుకుతోంది. కాఫీకి ప్రాధాన్యం ఇవ్వడమే కాకుండా వ్యాపారంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు సాగును ప్రోత్సహించాం. ప్యారిస్ లో కూడా ప్రస్తుతం అరకు కాఫీ అమ్ముతున్నారు. ఆదివాసీల మహిళలు డ్వాక్రా సంఘాల్లో కూడా ఉన్నారు. పేద మహిళలను సంఘటిత శక్తిగా మార్చాలని నాడు ఆలోచించాను. మారుమూల ప్రాంతాల్లోని ఆడబిడ్డలు చేసే కుల, చేతివృత్తులను ప్రోత్సహించాం. మల్టీ గ్రెయిన్ బిస్కెట్ల తయారీని ప్రోత్స హించాం. ఏ పని చేసినా అనునిత్యం సాధన చేస్తూ నైపుణ్యం పెంచుకుంటే ఆదాయం వస్తుంది. కానీ ప్రభుత్వం నుండి ఆధారం లేకపోవడంతో దెబ్బతిన్నారు. ఆదివాసీలు ఎందుకు వెనకబడి ఉన్నారో అధ్యయనం చేస్తున్నానని అన్నారు.

**గత ప్రభుత్వం దుర్మార్గంగా 16 సంక్షేమ పథకాలు రద్దు చేసింది..** స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లైంది. చాలా వర్గాలు అభివృద్ధి చెంది ముందుకెళ్తున్నాయి. కానీ ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆర్థికంగా వెనకబడి ఉన్నారు. ఆదివాసీల్లో వుట్టిన పిల్లలతో పాటు తల్లులు కూడా చనిపోతున్నారు. ఈ సంఖ్యను తగ్గించాలి. పిల్లల సంఖ్య తగ్గితే వృద్ధుల సంఖ్య పెరుగుతుంది. మన పిల్లలే మనకు ఆస్తి. వారిని బాగా చదివిస్తే మనం కష్టంలో ఉన్నప్పుడు చూసుకుంటారు. దేశంలో తలసరి ఆదాయం రూ.1.72 లక్షలు ఉంటే ఏపీలో రూ. 2.20 లక్షలు ఉంది. కానీ ఆదివాసీల్లో రూ.1.20 లక్షలే ఉంది. పేదల జీవన ప్రమాణాలపై శ్రద్ధ పెడతాం. అన్ని విధాలా పైకి తీసుకొస్తాం. తెలుగుదేశం పార్టీ హయాంలో 16 పథకాలు తీసుకొచ్చాం. 199 గురుకులాలు తీసుకొచ్చాం. 2,705 విద్యాసంస్థల్లో ప్రస్తుతం 2,45,380 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఆదివాసీల్లో విద్యాభ్యాసం తక్కువగా ఉందని ఆలోచించిన ఎన్టీఆర్ ఏ ఊరిలో స్కూలు కావాలంటే ఆ ఊరిలోనే స్కూలు నిర్మించారు. గురుకుల పాఠశాలలు తీసుకొచ్చారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులే ఉపాధ్యాయులుగా ఉండాలని చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్. మీ పిల్లల విద్య కోసం 2014–19లో రూ.450 కోట్లు ఖర్చు చేస్తే గత ప్రభుత్వం సగం కూడా ఖర్చు చేయలేదు. గిరిజన పిల్లలు అటవీ ప్రాంతాలకు పరిమితం కాకూడదని ఐఏఎస్, ఐఐఎంలలో చదవాలని శ్రద్ధ పెట్టాం. సివిల్ సర్వీస్ కోచింగ్ కు వెళ్లేందుకు 1000 మందికి రూ.13 కోట్లు ఖర్చు చేశాం. కానీ గత ప్రభుత్వం రూ.3 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టి ముగ్గురికే ట్రైనింగ్ ఇచ్చింది. గిరిజనుల్లో ప్రతిభ ఉంది...దాన్ని సానబెట్టి బయటకు తీయాలి. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి విదేశాల్లో చదువుకునేందుకు రూ.15 లక్షల చొప్పున సాయం అందించి 55 మందిని విదేశాలకు పంపాం. దీనికోసం రూ.7.5 కోట్లు ఖర్చు పెట్టాం. కానీ గత ప్రభుత్వం అంబేద్కర్ పేరు తొలగించి జగన్ పేరు పెట్టుకుని ఒక్కరికి మాత్రమే విదేశీ విద్యను అందించింది. బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, కార్పొరేట్ స్కూళ్లలో చదువించుకునేవారి కోసం



ప్రభుత్వం నుండి ఫీజులు చెల్లించాం. గిరిపుత్రిక కింద 9,222 మంది గిరిజన యువతులకు రూ.56 కోట్లు పెళ్లికానుక అందించాం. దాన్ని కూడా గత ప్రభుత్వం నీరుగార్చింది. గిరిజనులు చనిపోతే రూ.5 లక్షలు ఆర్థిక సాయం బీమా ద్వారా అందించాం. రహదారి సదుపాయం లేని ప్రాంతాల నుండి ఆసుపత్రులకు డోలీల్లో వెళ్తున్నారని గుర్తించి ఫీడర్ అంబులెన్సులు తీసుకొచ్చాం. కానీ గత ప్రభుత్వం వాటిని కూడా నిర్వీర్యం చేయడంతో మళ్లీ డోలీల్లో మోసుకొచ్చే పరిస్థితికి తీసుకొచ్చింది. డోలీల్లో తీసుకొచ్చే సమయంలో ప్రసవం అవుతున్నారంటే ఏంటి ఈ దౌర్భాగ్యం.? ఆధునిక యుగంలో ఉన్నాం...అయినా డోలీల్లో తీసుకొస్తున్నారంటే అందరూ బాధపడాలి. గిరిజన ప్రాంతాల్లో మొబైల్ టవర్లు ఏర్పాటు చేశాం. మేము ఉచితంగా కరెంట్ ఇస్తే దాన్ని కూడా గత ప్రభుత్వం రద్దు చేశారు. బాక్సైట్ తవ్వకాలు నిలిపేస్తే లేట్ రైట్ పేరుతో తవ్వకాలు చేశారు అని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు.

**లంబసింగిలో మ్యూజియం ఏర్పాటు:** ఆరోగ్య, ఆర్థికంతో పాటు కుటుంబానికి కావాల్సిన వసతులపై సమగ్ర విధానం తీసుకొస్తాం. ఇంకా విద్యుత్తు, మరుగుదొడ్లతో పాటు తాగునీరు లేని గ్రామాలున్నాయి. ఈ గ్రామాల్లో ప్రతి ఇంటికీ కనీస అవసరాలు కల్పిస్తాం. గిరిజన వాడల్లో రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. పాఠశాలకు పిల్లలందరూ వెళ్తున్నారో లేదో కూడా సమీక్ష చేస్తాం. గ్రామంలోని వనరులు ఉపయోగించి ఆదాయం పెంచే మార్గం చూపిస్తాం. ట్రైకార్ ద్వారా రుణాలు ఇస్తాం. 2014–19 మధ్య ఇచ్చినట్లుగానే ఇన్నోవా కార్లు అందిస్తాం. గతంలో 80 స్కూళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చాం...వాటి కోసం కొత్త భవనాలు నిర్మిస్తాం. గిరిజనుల్లోని సమరయోధుల త్యాగాలను తెలియజేసేందుకు లంబసింగిలో మ్యూజియం ఏర్పాటు చేస్తాం. గ్రామ సచివాలయాల్లో పని చేసే ఏఎన్ఎంలను ట్రైబల్ వెల్ఫేర్ స్కూళ్లలో పెట్టి పిల్లల ఆరోగ్యాన్ని పరీక్షించేలా చేస్తాం. దేశంతో పాటు, ప్రపంచంలోని ముఖ్య నగరాల్లో అరకు కాఫీని ప్రమోట్ చేసి మరింత గుర్తింపు తీసుకొస్తాం. అరకు కాఫీ నాణ్యతను పెంపొందిస్తాం. పార్వతీపురం ఐటీడీఏ కొమరాడ మండలంలోని పూర్ణపాడు–లాబేసు గ్రామాల మధ్య నాగావళి నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తాం. చింతూరు ఐటీడీఏ పరిధిలో 11 ఎత్తిపోతల పథకాలను రూ.2.5 కోట్లతో నిర్మిస్తాం. పాడేరులో మెడికల్ కళాశాలను రూ.500 కోట్లు ఖర్చు చేసి పూర్తి చేస్తాం. 418 ఏకోపాధ్యాయ పాఠశాలలకు రూ.50 కోట్లతో భవనాలు పూర్తి చేస్తాం. అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలో ప్రధాన కేంద్రంలో మూడు ప్రధాన రహదారుల కారిడార్ ను రూ.50 కోట్లతో పూర్తి చేస్తాం. పాడేరు ఏజన్సీలో రూ.10 కోట్లతో పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తాం. 2,191 గిరిజన గ్రామాలకు త్వరలో రోడ్డు మార్గాలు నిర్మిస్తాం. 16,816 గిరిజన నివాస ప్రాంతాలకు తాగునీరు లేదు, ఆ ప్రాంతాలకు కుళాయి ద్వారా నీళ్లు అందిస్తాం. అని సీఎం హామీల వర్షం కురిపించారు.

ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మీకు శుభాకాంక్షలు తెలపడమే కాదు...నిర్దిష్ట ప్రణాలికతో అభివృద్ధి చేస్తాం. అరకు పార్లమెంట్ పరిధిలో 5 స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించారు. మంచి పనులు జరగాలంటే ఆలోచనా విధానం కూడా మారాలి. మొన్నటి ఎన్నికల్లో సుడిగాలి వచ్చింది...ఆ సుడిగాలిలో తిరిగి రానంతగా జగన్ కొట్టుకుపోయారు. దీనికి కారణం అవినీతి, దోపిడీ, పేదల పొట్టకొట్టే పాలకులు ఉండటమే. ఇక్కడుండే వారిని అడుగుతున్నా....గత ప్రభుత్వంలో ఎవరికైనా న్యాయం జరిగిందా.? మీకు ఒక్క రుణమైనా ఇచ్చిందా.? మీ పిల్లల భవిష్యత్తు ను నిర్వీర్యం చేశారు. గిరిజనులపై దౌర్జన్యాలు చేసి కేసులు పెట్టారు. అందుకే నిశ్శబ్ద విప్లవం వచ్చి ఎవరూ ఊహించని విధంగా 93 శాతం స్థానాలు కూటమికి వచ్చాయి. మీరు అనేక కష్టాలు అనుభవించారు. వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు అప్పులు చేసింది..వాటికి ప్రతి నెలా వడ్డీలు కట్టాలి. ఇప్పటికే కొన్ని పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల ముందు చెప్పిన విధంగానే పింఛను రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచి పెద్దకొడుకుగా ఉన్నా. వాలంటీర్ల లేకుంటే పింఛన్లు ఇవ్వలేరని చెప్పి 35 మంది వృద్ధుల ప్రాణాలు తీశారు. కానీ మనం ఒక్కరోజులోనే 97 శాతం మందికి పింఛన్లు అందించాం. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే శక్తి తెలుగుదేశం పార్టీకి ఉంది. ఆగస్టు 15న అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం. రానున్న రోజుల్లో గిరిజన



ప్రాంతాల్లోని అన్ని మండలాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. ల్యాండ్ టైట్లింగ్ యాక్టు ద్వారా మీ భూములను దోచుకోవాలని చూశారు. అందుకే ఆ చట్టాన్ని రద్దు చేశాం. అని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విజయవాడ
శనివారం
10 ఆగస్ట్ 2024
4
సంపాదకీయం
editpage@suryaa.com

మానవ కనీస అవసరాలుగా కూడు, గూడు, గుడ్డ వస్తాయి. అన్నదాత వ్యవసాయం తరువాత అతి పెద్ద పరిశ్రమగా నేతన్న చేనేతకు పేరుంది. ప్రతి వ్యక్తికి పుట్టిన క్షణం నుంచి తుది శ్వాస వరకు వస్త్రధారణ తప్పనిసరి. మనం ధరించే వస్త్రాలే మన మానసిక, ఆర్థిక, సామాజిక స్థాయిని, గౌరవాన్ని కట్టబెడతాయి. పంచె కట్టులో పురుషులు, చీర కట్టులో స్త్రీలు హుందాగా, అందంగా, ఆకర్షణీయంగా, సాంప్రదాయం ఉట్టిపడేలా కనిపించడానికి ఏకైక కారణం మనం ధరించే అద్భుత వస్త్రాలే అని మనందరికీ తెలుసు. చేతులో మాయాజాలం, సప్తవర్ణ సింగిడి చీర నేతలో సృజన, దారం పోగును నాట్యం చేయించగల నైపుణ్యం నేతన్న హస్తానికే ప్రత్యేకం. నాడు విదేశీ వస్త్రాలను బహిష్కరించి,

## స్వదేశీ చేనేత ఉద్యమానికి ఊపిరి పోద్దాం

స్వదేశీ చేనేత వస్త్రాలను ప్రోత్సహించిన మహాత్మాగాంధీకి ఊపిరిగా నిలిచిన నూలు వడికే రాట్నంతో ప్రారంభమైన చేనేత వస్త్రాల ప్రచారం నేడు ఆధునిక సాంకేతిక యంత్రాల పోగుల మధ్య నలిగి ప్రాభవాన్ని పోతున్నది. సిరిసిల్ల చేనేత వస్త్రాలు, మంగళగిరి చీరలు, బెనారస్ వస్త్ర వెలుగులు, ధర్మవరం ధగధగలు, కలంకారీ కళాకాంతుల వస్త్ర రంగులు లాంటివి మనల్ని నేటికీ మంత్రముగ్ధుల్ని చేస్తూనే ఉన్నాయి. భారతదేశం 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న వేళ భరతజాతి 07 ఆగస్టున 'జాతీయ చేనేత దినోత్సవం' పాటించడం శుభపరిణామంగా చెప్పాలి. మన చేనేతలు ప్రపంచానికే ఆదర్శమని, మన దేశానికి గర్వకారణమని ప్రచారం చేయాల్సిన సందర్భమిది. 2015 ఆగస్టు 07న ప్రారంభమైన జాతీయ చేనేత దినం వేదికగా చేనేత వస్త్రాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, ఆరోగ్య సాధనకు చేనేత వస్త్రాలను వాడాలనే ప్రచారం చేయడం జరుగుతుంది. చేనేత వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాలు 31.45 లక్షలు ఉన్నారని, అదనంగా 4.33 మిలియన్ల ఉద్యోగ ఉపాధులను కల్పిస్తున్నదని అంచనా. 07 ఆగస్టు 1905న ప్రారంభమైన 'స్వదేశీ ఉద్యమానికి' గుర్తుగా ప్రతి ఏట 07 ఆగస్టున చేనేత దినం పాటించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షదాయకం. నేతన్న హస్తకళా నైపుణ్యంతో స్త్రాలపై వెలసే రంగుల సింగిడిలు మన కళ్ళకు విందులు చేస్తున్నాయి. జాతీయ స్థాయిలో నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నేతృత్వంలో పలు వస్త్ర ప్రదర్శనలను నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలకు విస్తృత ప్రచారం చేయడం, చేనేత బట్టల్ని ధరించేలా ప్రజలకు ప్రేరణ కలిగించడం జరుగుతోంది. దేశంలో 1246 చేనేత క్లస్టర్లు ఉండగా, ఆంధ్రలో 98, తెలంగాణలో 34 ఉన్నాయి. ప్రపంచ వస్త్ర ఉత్పత్తుల్లో భారతదేశం 6.9 శాతంగా ఉండగా, చైనా 52.2 శాతం మార్కెట్ను కైవసం చేసుకుంటున్నది. ప్రపంచ చేనేత వస్త్ర ఉత్పత్తుల్లో 95 శాతం భారతదేశమే ఉత్పత్తి చేస్తున్నది. మన దేశ సంస్కృతి వారసత్వం ఉట్టిపడేలా నేతన్న చూపిస్తున్న హస్తకళానైపుణ్యాలతో చేనేత పరిశ్రమకు ఆదరణ పెరగాలని, నేతన్న కుటుంబం ఆర్థికంగా బలపడాలని మనందరం కోరుకోవాలి. చేనేత పరిశ్రమలో 70 శాతం మహిళలే ఉంటారని, వారిలో ఆత్మవిశ్వాసం పెరిగేలా చేనేత బట్టలు కట్టడం అత్యవసరమని గమనించాలి. చేనేత వస్త్రాల్లో ముఖ్యంగా కాటన్, సిల్క్, ఉన్ని, ఖాదీ, పట్టు వస్త్రాలు వస్తాయి. నేతన్నకు చవకగా నూలు అందుబాటులోకి తేవడం, పరిశ్రమలు నెలకొల్పడానికి ఆర్థిక చేయూతను ఇవ్వడం, వస్త్ర ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యతగా గుర్తించాలి. నేతన్న ఉత్పత్తుల్లో చీరలు, పంచెలు, కాటన్ దుస్తులు, గృహ వస్త్ర ఉత్పత్తులు, బెడ్ షీట్స్, దుప్పట్లు, శాలువాలు, కండువాలు, కార్పెట్లు, డ్రెస్ మెటీరియల్స్, అంగవస్త్రాలు లాంటివి అనేకం వస్తాయి. చేనేత నూలును ఖాదీ వస్త్రంగా, మిల్లులో ఒడికిన నూలును హ్యాండ్లూమ్ ఫాబ్రిక్గా ఉత్పత్తులు అందుబాటులోకి వస్తున్నాయి. ఆత్మనిర్భర్ భారత్ నినాదంలో భాగంగా 'ఒకల్ ఫర్ లోకల్' ప్రచారాన్ని క్షేత్ర స్థాయిలో చేసి చూపించాల్సిన సమయం ఆసన్నమైంది. ఒడిసా ఇక్కత్, ఆంధ్రప్రదేశ్ కలంకారి, గుజరాత్ బంధనీ మరియు పటన్ పటోల, యుపీ బ్రొకేడ్స్ ఉత్పత్తులకు అనాదిగా విశేష ఆదరణ కొనసాగుతున్నది. మన దేశంలో బహుళ ఆదరణ పొందిన హ్యాండ్లూమ్లలో కాలికో గిల్డ్, రేవా సొసైటీ, వైశాలి యస్, జిగ్మత్ కోచూర్, హెర్లూమ్ నాగా, రా మాంగో, అబ్రహమ్ తాకోర్, సరితా హండాలు వస్తాయి. మన మూలాలను వెతుక్కుంటూ, సదాచారాలను పాటిస్తూ, చేనేత హస్తకళలను ఆదరిస్తూ, అందంతో పాటు హుందాగా కనిపించే చేనేత వస్త్రాలను సగర్వంగా ధరిస్తూ, ఖాదీ త్రివర్ణ పతాకానికి సవినయంగా సలామ్ చేద్దాం. నేతన్న కళ్ళల్లో ఆనంద హరివిల్లులు దర్శిద్దాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# నిప్పు లేకుండా పొగ రాదు




● బీజేపీ, బీఆర్ఎస్ మధ్య విలీన చర్చలు నిజమేనా? ● విలీనాన్ని ఖండిస్తున్న బిఆర్ఎస్ నేతలు ● బిజెపి కంటే తమదే కేడర్ బేస్ పార్టీ అంటున్న బిఆర్ఎస్ ● విలీనం కావడం ఖాయం అని అంటున్న కాంగ్రెస్ శ్రేణులు ● ఒకవేళ అదే జరిగితే తెలంగాణలో సరికొత్త రాజకీయాలు ● భవిష్యత్తు ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే

విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో
9391618181

తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. ఉద్యమ పార్టీగా పుట్టి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన టిఆర్ఎస్ బిఆర్ఎస్ గా మారడంతో అధికారం కోల్పోయి ఇబ్బందులు పడుతోంది. భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీల మధ్య విలీన చర్చలు జరుగుతున్నాయని డీల్ ఫైనల్ అయిపోయిందని విస్తృత ప్రచారం ప్రారంభమయింది. గత నాలుగుదు నెలలుగా ఈ తరహా ప్రచారం అంతర్గతంగా సాగుతోంది.కానీ ఎవరూ స్పందించలేదు. ఇప్పుడు ప్రచారం మరింత ఊపందుకుంది. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఖండించారు. ఓ ట్వీట్ ద్వారా వీలైనంత బలంగా విలీనం ప్రచారం కుట్ర పూరిత ప్రచారం అన్నారు కానీ ఆ వాదనలో బలం ఉందని రాజకీయవర్గాలు భావించడం లేదు. బీఆర్ఎస్ పార్టీ విలీనంపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టడానికి బీఆర్ఎస్ వ్యూహాత్మక నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. అందుకే ఎక్కువ మంది విలీన చర్చలు నిజమేనని అనుకుంటున్నారు. గత నెలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీకి వెళ్లారు. కొన్ని కీలక సమావేశాలు ఉన్నప్పటికీ వారు ఢిల్లీలో మకాం వేశారు. దాదాపుగా వారం రోజుల పాటు ఢిల్లీలో ఉన్నారు. ఎవరితో సమావేశమయ్యారో ఎవరికీ తెలియదు. వారు కూడా చెప్పలేదు. వీరి ఢిల్లీ టూర్పై కాంగ్రెస్ పార్టీ సెటైర్లు వేసింది. రేవంత్ రెడ్డి అయితే పార్టీని తాకట్టు పెట్టడానికి వెళ్లారని విమర్శించారు. బీజేపీ నేతల కోసం పడిగాపులు పడుతున్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శలు గుప్పించారు. అయితే ఈ విషయంలో బీఆర్ఎస్ వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇప్పుడు తాజాగా మరోసారి కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీకి వెళ్లారు. ఒక్క రోజు కొంత సేపు కవితతో తీహార్ జైల్లో ములాఖత్ అయ్యారు. మిగిలిన రోజుల్లో ఏం చేస్తున్నారో ఎవరితో సమావేశం అవుతున్నారో స్పష్టత లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేయించేందుకు న్యాయనిపుణులతో చర్చిస్తున్నట్లుగా ఓ సారి ఫోటో రిలీజ్ చేశారు. అందు కోసం రోజుల తరబడి అక్కడ ఉండాల్సిన అవసరం లేదు. వీరు బీజేపీ పెద్దలతో రహస్యంగా విలీన ప్రతిపాదనపై చర్చలు జరుపుతున్నారన్న బలమైన సమాచారం బయటకు రావడంతో కొంత మంది నేరుగా ఈ విషయాన్ని ప్రచారం చేస్తున్నారు. నిజానికి బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పొత్తు లేదా విలీనం అంశంపై చాలా కాలంగా చర్చలు జరుగుతున్నాయని బీఆర్ఎస్సే నేరుగా ప్రతిపాదన పెట్టినా తెలంగాణ బీజేపీ నేతల్లో ఏకాభిప్రాయం లేకపోవడం వల్లనే డీల్ ఆలస్యమవుతోందని ఢిల్లీ వర్గాలు గట్టిగా చెబుతున్నాయి. బీఆర్ఎస్తో తీవ్రంగా పోరాడిన ముగ్గురు ఎంపీలు ఆ పార్టీతో ఎలాంటి సంబంధాలు పెట్టుకున్నా సరే అది బీజేపీకి నష్టం చేస్తుందని గట్టిగా వాదిస్తున్నారని అంటున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీకి ఉన్న క్యాడర్ బలం..బీజేపీకి కలిసి వస్తుందని.. కింది స్థాయి వరకూ పార్టీ నిర్మాణం ఏర్పడుతుందని ఇతర సీనియర్ నేతలు పాజిటివ్గా స్పందిస్తున్నారని అంటున్నారు. ఈ కారణంగానే చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడిందని వ్యతిరేకించే వారిని .. సముదాయించి అధికారిక ప్రకటన చేస్తారని చెబుతున్నారు. అయితే బీఆర్ఎస్ క్యాడర్ మాత్రం అలాంటి పరిస్థితి రాదని కేసీఆర్ తన పార్టీని ఇతర పార్టీల్లో కలిపేంత నిర్ణయం తీసుకోరని అనుకుంటున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎలాంటి విలీనం చర్చలు జరగకపోతే ఈ విషయాన్ని ఖండించడానికి రెండు పార్టీలు ఎందుకు తటపటాయిస్తున్నాయన్నది రాజకీయవర్గాల నుంచి వస్తున్న మొదటి ప్రశ్న. నిర్మోహమాటంగా ఖండించడానికి బీఆర్ఎస్ ముఖ్య నేతలు సిద్ధంగా లేరు.కీలక నేతలు ప్రతి రోజూ తెలంగాణ భవన్ లో ప్రెస్మీట్లు పెడుతున్నారు కానీ.. బీజేపీతో పొత్తు లేదా విలీనం అంటూ జరుగుతున్న ప్రచారంపై స్పందించడానికి నిరాకరిస్తున్నారు. కేటీఆర్ కూడా ఓ ట్వీట్ పెట్టారు కానీ.. బీజేపీతో ఎలాంటి సంబంధాలు ఉండవని చెప్పడం లేదు. తెలంగాణ కోసం పోరాడతామని చెబుతున్నారు. అది బీఆర్ఎస్ పార్టీ ద్వారానేనా అన్నదానిపై బెనిఫిట్ ఆఫ్ డౌట్ అన్నట్లుగా స్పందిస్తున్నారు. బీఆర్ఎస్ మాత్రమే కాదు..అసలు బీజేపీ కూడా స్పందించడం లేదు. బీజేపీ నేతలు స్పందించినా కాస్త క్లారిటీ ఉండేది. కానీ స్పందించడానికి వారు కూడా వెనుకడుగు వేస్తున్నారు. అంటే నిప్పు లేనిదే పొగ రాదన్నట్లుగా ఢిల్లీలో ఏదో జరుగుతోందని సులువుగా అర్థమైపోతుంది. స్వయంగా మజ్లిస్ పార్టీ చీఫ్ అసుద్దన్ కూడా ఈ అంశంపై బీఆర్ఎస్ను ప్రశ్నించినా స్పందన లేదు.మరోవైపు బీఆర్ఎస్పై కొంతమంది కుట్రలు చేస్తున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ సైతం పలుమార్లు విలేకరుల సమావేశాల్లో బిజెపి లో బిఆర్ఎస్ విలీనంపై ఖండించారు. కొంతమంది పార్టీ పని అయిపోయిందని దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కూడా కొందరికి పాత బుద్ధి మారలేదని విమర్శించారు. ఇప్పుడు బీజేపీలో విలీనం అంటూ అత్యుత్సాహంతో కథనాలు రాస్తున్నారని ధ్వజమెత్తారు. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీపై కుట్రలు జరిగాయన్నారు. టీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం. భూమి ఉన్నంత వరకు తమ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వంలో ఉంటే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందని ప్రతిపక్షంలో ఉంటే ప్రశ్నిస్తుంది. ప్రజల పక్షాన కొట్లాడుతుందని ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు రాష్ట్ర పరిస్థితి, ఏర్పడ్డ తర్వాత పరిస్థితిని పోల్చి చూడాలని సూచించారు. వ్యవసాయం, విద్యుత్, ఆర్థిక స్థితిగతులు, తెలంగాణ అస్తిత్వం ఎలా ఉండేదో గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. తెలంగాణ పేరు ఉచ్చరించడానికి కూడా కొంతమంది భయపడేవారని అన్నారు. సచివాలయంలో భాష (యాస) మార్చుకుని మాట్లాడిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ పేరు చెబితే గతంలో ఢిల్లీ ఏపీ భవన్లో గదులు కూడా ఇవ్వకపోయేవారని గుర్తుచేశారు. ఢిల్లీకి వస్తే పార్టీని విలీనం చేసినట్టా..? ఢిల్లీకి మేం రాకూడదా..? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై సుప్రీంకోర్టులో పోరాటం కోసం ఢిల్లీకి వచ్చామని వెల్లడించారు. కోడి గుడ్డుపై ఈకలు పీకినట్టు నోటికొచ్చింది ప్రసారం చేయడం తగదని అన్నారు. ఊహాజనితంగా కథనాలు రాయడం జర్నలిజానికి మంచిది కాదని వార్నింగ్ ఇచ్చారు. ఇలాంటి కథనాలు రాస్తున్నది, ప్రసారం చేస్తున్నది ఎవరో కూడా అందరికీ తెలుసునని అన్నారు. ఇద్దరు ఎంపీలతో బీజేపీ ప్రస్థానం మొదలైందని.. అలాగని ఆ పార్టీ అక్కడితో ఆగిపోయిందా? అని నిలదీశారు. ఇప్పుడు బీఆర్ఎస్ కూడా అంతే. కొందరు డబ్బులకు ఆశపడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారని. అంతమాత్రాన బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయినట్టు కాదని తేల్చిచెప్పారు. ప్రజలు కూడా రైతు బంధు సహా చాలా పథకాలు ఎక్కువ ఇస్తామని చెబితేనే నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని అన్నారు. ఏ పార్టీ శాశ్వతంగా అధికారంలో ఉండదని. కొన్నేళ్ల తర్వాత ప్రజలు మార్పు కోరుకుంటారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బలహీనపడలేదు. తాము బలంగానే ఉన్నామని అన్నారు.ప్రజలు 39 సీట్లు ఇవ్వడం అంటే బలహీనమైనట్టు కాదని చెప్పారు. నిన్నగాక మొన్న మహబూబ్నగర్లో స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీని తాము గెలుచుకున్నామని గుర్తుచేశారు. ఒక జాతీయ పార్టీగా ఎదగాలని కోరుకోవడం తప్పేం కాదు కదా..? అని ప్రశ్నించారు. ఆ జాతీయ పార్టీ పక్క రాష్ట్రంలో ఏం చేసిందో ప్రజలు చూశారని అన్నారు. మొన్నటి లోక్సభ ఎన్నికల్లో ప్రధానిగా మోదీయా.. రాహుల్ గాంధీయా అన్నదే చూశారని... అందుకే ప్రాంతీయ పార్టీలకు అవకాశం దక్కలేదని చెప్పారు. తాము అటో ఇటో ఉంటే బీఆర్ఎస్కు కూడా 10-15 సీట్లు వచ్చి ఉండేవని జోస్యం చెప్పారు. తాము ఈ రెండు కూటముల్లో లేకపోవడంతోనే ఫలితాలు ఇలా వచ్చాయని అన్నారు. ఎన్నికలప్పుడు లేని ఆలోచన ఇప్పుడు ఉండదని ఏ కూటమిలో చేరే ఆలోచన బీఆర్ఎస్ పార్టీకి లేదని తేల్చిచెప్పారు. ఇక విలీనం అన్న ప్రస్తావన అస్సలే లేదని అది పూర్తిగా దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు. ప్రజాగ్రహం ఎదురైతే శ్రీలంక, బంగ్లాదేశ్లో లాంటి దేశాల్లో సైతం ప్రజలు తిరగబడ్డారని గుర్తు చేశారు. ఓ వైపు క్యాడర్.. మరో వైపు పార్టీ భవిష్యత్ మధ్య బీఆర్ఎస్ అగ్రనాయకత్వం ఊగిసలాడుతోంది. ఏ నిర్ణయం తీసుకున్నా తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులు ఖాయమని చెప్పవచ్చు.

# అక్రమ కేసులు పై సుప్రీం కోర్టు ఆదేశాలు అమలయ్యేనా?

● జగన్ బెయిల్ రద్దు చేసి విచారణ వేగవంతం చేయాలంటూ రఘురామ పిటిషన్ ● జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వం లోని ధర్మాసనం సీబీఐ పై అసహనం ● కోర్టు ఇచ్చిన ఆదేశాలు తప్పంటూ కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం ● దరఖాస్తులతో సంభంధం లేకుండా విచారణ కొనసాగించాలన్న సుప్రీం ● ఇంతవరకు 3,041 సార్లు వాయిదాలు పడినట్లు న్యాయవ్యవస్థ దృష్టికి ● ప్రజాధనం దోపిడి చేసిన ఆర్థిక నేరగాళ్లకు కు మాత్రం వీర గంధాలు పూ స్తున్న కొందరు



నీరుకొండ ప్రసాద్
9849625610

వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులపై ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్పై విచారణ చేపట్టిన జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వం లోని ధర్మాసనం సీబీఐ పై అసహనం వ్యక్తం చేసింది. జగన్పై నమోద్కెన కేసుల ను తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని, జగన్ బెయిల్ రద్దు చేసి విచారణ వేగవంతం చేయాలంటూ రఘురామ పిటిషన్ దాఖలు చేసారు. దీనిపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు మే 2న సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్లో పేర్కొన్న అంశాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఆరుగురు జడ్జిలు మారిపోవడంతో పాటు రిటైర్ కూడా అయ్యారని రఘురామ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలు తప్పంటూ కాలయాపన చేస్తున్నారని జస్టిస్ సంజీవ్ ఖన్నా అసహనం వ్యక్తం చేశారు.డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తున్నారని, ట్రయల్ ముందుకు సాగకుండా ఇది అడ్డంకిగా మారుతోందని సుప్రీంకోర్టుకు సీబీఐ తెలిపింది. సుప్రీంకోర్టులో తాము కూడా అనేక పిటిషన్లు విచారించి డిశ్చార్జ్ చేస్తున్నామని, తమకు ఎలాంటి అడ్డంకి రావడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. సీబీఐ తరపున వాదనలు వినిపించేందుకు అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్జీ) రాజు అందుబాటులో లేరని ఇతర న్యాయవాదులు న్యాయమూర్తికి తెలిపారు. ఇలాంటి కేసుల విచారణలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ట్రయల్ చేపట్టాలని, ఇప్పటికే మార్గదర్శకాలు ఉన్నందున వాటిని అనుసరించాల్సిందేనని,వివిధ వ్యక్తులు దాఖలు చేస్తున్న దరఖాస్తులతో సంభంధం లేకుండా విచారణ కొనసాగించాలని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆదేశించారు.జగన్ అక్రమాస్థుల కేసుల విచారణలో ఎలాంటి పురోగతి లేదని, రఘురామ తరపు న్యాయవాది. సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్ లోని 12 వ పేరా చూస్తే దిగ్భ్రా%శీ%తి కి గురవుతారన్నారు రఘురామ తరపు న్యాయవాది. జస్టిస్ ఖన్నా స్పందిస్తూ తాను సీబీఐ నివేదిక చూశానని బాధ కలిగించింది అన్నారు. విచారణ కోర్టులో వరుసగా దాఖలవుతున్న దరఖాస్తుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ దరఖాస్తులతో సంబంధంలేకుండా విచారణ మొదలు పెట్టాలని సుప్రీం కోర్టు న్యాయ మూర్తి ఆదేశించడం సంతోషం. ప్రజా ప్రతినిధుల కేసుల దర్యాప్తులో మితిమీరిన జాప్యం జరుగుతుందంటూ ఈడీ,సీబీఐ లకు సుప్రీం కోర్టు రెండేళ్ల క్రితమే తలంటింది.కేసులను ముగింపుకు తీసుకురావడం లేదని ఆక్షేపించింది. ఎన్నటికీ తేలుతాయో ఎవరికీ అంతుపట్టని అటువంటి కేసుల్లో మాజీ సియం జగన్ రెడ్డికి సంభందించినవి ప్రత్యేక మైనవి.జగన్ రెడ్డి పై సీబీఐ 11-ఈడీ 7 చార్జి షీట్లు చొప్పున దాఖలు చేశాయి. 16 నెలలు జైలు లో వున్నజగన్ పదేళ్లుగా బెయిల్ పై ఉంటూ రాజ్యపాలన వెలగ బెట్టడం జగన్ నేరచరిత్ర కిరీటంలో కలికితురాయి. జగన్ కేసుల విచారణలో దశాబ్ద కాలంగా అతీగతీ లేదు. జగన్ పై సీబీఐ నమోదు చేసిన కేసులు ఇంతవరకు 3,041 సార్లు వాయిదా పడినట్లు న్యాయవ్యవస్థ దృష్టికి రాగా అక్రమాస్తుల కేసుల్లో అలివిమాలిన ఆలస్యానికి కారణమేమిటంటూ సీబీఐ ని నిగ్గదీసింది. వేగవంతం కానీ విచారణలు సుప్రీం కోర్టు ఆకాంక్షలను నీరుగారుస్తున్నాయి. దర్యాప్తు సంస్థలు కొందరి పెంపుడు జాగిలాలుగా మారి కాలం చెల్లిన విచారణ పద్ధతుల్లో కోర్టుల్లో కేసులను కొండల్లా పేర్చి అవినీతి పరులకు రక్షా కవచాలు తొడుగుతున్నాయి .నేరాలు నిజం, న్యాయం మిధ్య గా మారి దోచుకొన్నవారికి దోచుకొన్నంతగా పరిస్థితి విషమించింది.అవినీతి పంకిలాన్ని ప్రక్షాళించడానికి ఏర్పాటు చేసుకొన్న వ్యవస్థలు కూడా అదే అడుసులో ఈదులాడుతున్న దుస్థితి ఆలోచనా పరులను ఆవేదనకు గురిచేస్తుంది. ప్రజాధనాన్ని ఆబగా భోంచేయ్యడం కొందరి విశిష్టాధికార పరిదిలో ని అంశం అయినట్లు దర్యాప్తు సంస్థలు తేలిగ్గా తీసుకోవడం,ఆయా కేసులు దశాబ్దాల బాటు తెమలక పోవడం ఇండియా విలక్షతగా మారింది . కొందరి రాజకీయ బాసుల కనుసన్నల్లో మసలుతూ దర్యాప్తు సంస్థలు నామమాత్రం కావడం వల్లనే అవినీతి పరులకు కొమ్ములొస్తున్నాయి.అవినీతి మోతుబరుల పట్ల సింహ స్వప్నం కావాల్సిన సీబీఐ లాంటి వ్యవస్థలు కాగితం పులులు గా మారాయి.ఐపిసి తో పాటు ఇతర చట్టాల కింద శిక్షకు గురైన ప్రభుత్వఉద్యోగులను జీవితకాలం విధుల నుండి బహిష్కరిస్తున్నారు.చిన్న నేరాభియోగం వుంటే కానిస్టేబుల్ ఉద్యోగానికి అనర్హుడిగా ప్రకటిస్తున్నారు.కానీ వేల కోట్ల ప్రజాధనం దోపిడి చేసిన ఆర్థిక నేరగాళ్లకు కు మాత్రం వీర గంధాలు పూ స్తున్నారు.చట్టం కొందరికి చుట్టంగా మారడం ఇదెక్కడి న్యాయం?ఏటా వందల కోట్ల ప్రజాధనంతో నడుస్తున్న సీబీఐ రికార్డును గమనిస్తే ఎంత నేల బారుగా అఘోరిస్తుందో బోధపడుతుంది .ఇటువంటి వ్యవస్థ వున్నది ఎవరి కోసం? అవినీతి,అక్రమార్కులకు వంతపాడటానికా ?అవినీతి జరిగింది అనడానికి టన్నుల కొద్ది పత్రాలు,సాక్ష్యాలు వున్నా ఆ కేసులు ముందుకు సాగకుండా ఏళ్ల తరబడి అడ్డుకొంటున్నారు.దాదాపు రూ 43 వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయినట్లు సీబీఐ తన ప్రాథమిక నివేదికలో నిగ్గు తేల్చింది.ఆ లూటీ లో జగన్ చేసిన కుట్రల చిట్టా ఎంత పెద్దదో సీబీఐ వెలువరించిన 16 చార్జి షీట్లను పరిశీలిస్తే తెలుస్తుంది.అలాంటి ఆర్థిక నేరస్థుడు జైలు నుంచి బెయిల్ పై బయటకు రావడమే ఒక వింత అయితే,బెయిల్ పై బయటికి వచ్చి రాజ్యం ఏలడం మరొక వింత. ఎన్ని దారుణాలకు పాల్పడినా తిమ్మిని,బమ్మిని చేసి దర్జాగా బయట తిరగ గలిగె వెసులు బాటు ఇండియాలో తప్ప ప్రపంచంలో ఎక్కడా లేదు. అతి పెద్ద ప్రజా స్వామ్య దేశంగా విరాజిల్లే ఇండియాలో నేరస్తులదే రాజ్యం.జేబు దొంగలను జైలు లో పెడుతున్నారు. కానీ వేలకోట్ల ప్రజాధనం దోచిన వారికి మాత్రం శిక్షలు పడటం లేదు. అసలైన సమస్యను సమస్య కాదన్న విధంగా వ్యవహరిస్తు వారికి వత్తాసు పలక బట్టే వేల కోట్ల ప్రజాధనం దోచిన నేరగాళ్ళు కూడా నీతులు వల్లిస్తూ శాసన నిర్మాతలుగా వెలిగి పోతున్నారు.అవినీతి కేసుల విచారణ కొన్నేళ్లు పట్టడం వల్ల సాక్షులను ప్రభావితం చేసి నిందితులు శిక్షలు పడకుండా తప్పించు కొంటున్నారు. భారత దేశ రాజకీయ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు ఎదుర్కొనన్ని అవినీతి కేసులు ఎదుర్కొంటున్నారు జగన్ రెడ్డి. రాజకీయ ప్రయోజనాలకు వాడుకొన్నారు తప్ప ఆర్థిక నేరగాళ్ల అంతు చూసే దిశగా అడుగులు పడటం లేదు. రాజకీయ అవసరాలకోసం అవినీతి పరుల కేసులను ఉద్దేశ పూర్వకంగానే నీరుకారుస్తున్నారు. అవినీతి పరులను తుంచి,అభివృద్దిని పెంచే సచ్ఛీల పాలన సగటు పౌరుడి ఆశ. జగన్ అవినీతి చీకటి కోణాలను ఏకరువు పెట్టి జగన్ రెడ్డి అవినీతి కేసులను వేగంగా విచారణ చెయ్యాల్సిన బాధ్యత సీబీఐ కి లేదా? జగన్ అవినీతి కేసుల విషయంలో మీన మేషాలు లెక్కిస్తున్నది అనడంలో ఎటువంటి సందేహం లేదు. చట్టం ముందు అందరూ సమానులే అన్న సూక్తి జగన్ విషయంలో ఎందుకు అమలు కావడం లేదు అనే దానికి సీబీఐ సమాదానం చెప్పాలి.తప్పు చేస్తే దేశాధ్యక్షుణ్ణి అయినా బొనెక్కించగల స్థాయిలో అమెరికా లో ప్రాసిక్యూషన్ వ్యవస్థ రాణిస్తుంది. కానీ ఇండియాలో రాజకీయ జోక్యమే ఈ వైపల్యానికి మూలకారణం. రాజకీయ నాయకుల కేసుల దర్యాప్తు లో ఆలస్యానికి కారణం ఏమిటో ఈడీ,సీబీఐ స్పష్ట%శీ%గా చెప్పడం లేదని సర్వోన్నత న్యాయస్థానం గతం లోనే తప్పు పట్టింది. కేసులను ఏళ్లతరబడి సాగదీస్తూ నేరస్థులకు రక్షణ నిలుస్తున్నాయి దర్యాప్తు సంస్థలు. ఇప్పటికైనా జగన్ అక్రమాస్తుల కేసులపై సుప్రీం కోర్టు ఆదేశాలు అమలు కావాలని ప్రజలు కోరుకొంటున్నారు.

# ప్రజాస్వామ్య హననం- నియంతృత్వ జననం

● బంగ్లాదేశ్ లోశరవేగంగా రాజుకున్న రాజకీయ అస్థిత్వం ● భారత్ లో ఆశ్రయం పొందుతున్న హసీనా అమెరికా వీసా రద్దు ● వీసా నిరాకరించిన అమెరికాకు ఈ కుట్రలో భాగస్వామ్య మున్నట్టు ఆరోపణలు ● బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధానిగా మహ్మద్ యూనస్ ను నియమకం ● అయినా సైనిక పాలన వైపే ఆర్మీ మొగ్గ చూపుతున్నదన్నది యదార్థం



సుంకవల్లి సత్తిరాజు
9704903463

బంగ్లాదేశ్ లో రాజకీయ అస్థిత్వం నెలకొన్నది. బంగ్లాదేశ్ ఇప్పుడు సైన్యం కనుసన్నల్లోకి జారిపోయింది. త్రివిధ దళాలు రంగ ప్రవేశం చేసి, అధ్యక్ష భవనాన్ని ఆక్రమించడం,ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి, భారత్ లో ఆశ్రయం పొందడం, ఖలిదా జియా జైలు నుండి విడుదల కావడం వంటి సంఘటనలు చకచకా జరిగిపోయాయి. భారత్ లో ఆశ్రయం పొందుతున్న హసీనా కు అమెరికా వీసా రద్దు చేసింది. లండన్ లో స్థిరపడాలన్న ఆమె ఆశ నెరవేరలేదు.ఉద్యమం చేసిన విద్యార్థుల కోసం పని చేస్తానని తాత్కాలిక ప్రభుత్వ నేత చెబుతున్నారు. ఆర్మీ చీఫ్ పైకి ఎన్ని కబుర్లు చెబుతున్నా, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధానిగా మహ్మద్ యూనస్ ను నియమించినా, సైనిక పాలన వైపే ఆర్మీ మొగ్గు చూపుతున్నదనే నిజాన్ని ఏమార్చలేరు. బంగ్లాదేశ్ లో సైనిక జోక్యం ప్రజాస్వామ్యాన్ని పాతరేసి, మరో పాకిస్తాన్ లా మార్చడమే అవుతుంది. అవినీతి కేసులో 13 సంవత్సరాల జైలు శిక్ష పడి,గత రెండేళ్ల గా జైలు జీవితం గడుపుతున్న బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ నాయకురాలు, మాజీ ప్రధాని ఖలీదా జియా విడుదల వెనుక ఆంతర్య మేమిటి? ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన హసీనా గద్దె దిగడం వెనుక రిజర్వేషన్ల ఉద్యమమే కారణమా? లేక విదేశీ హస్తమున్నదా? హసీనాకు వీసా నిరాకరించిన అమెరికాకు ఈ కుట్రలో భాగస్వామ్య మున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బంగ్లాదేశ్ లో మైనారిటీల ఇళ్లను తగల బెట్టడం, దుకాణాలను ధ్వంసం చేయడం, పోలీసు స్టేషన్ల ను ముట్టడించి తుపాకులను ఎత్తుకు పోవడం, వాహనాలను దొంగిలించడం అమాయకులను హత్య చేయడం, కొందరిని సజీవ దహనం చేయడం మానవత్వానికి మాయని మచ్చ. విద్యార్థులు ఏ లక్ష్యంతో హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించారో, అదే విద్యార్థులపై మతం పేరుతో దౌర్జన్యాలు చేయడం దారుణం. ప్రస్తుతం బంగ్లాదేశ్ పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యి లోకి పడినట్లయింది. బంగ్లాదేశ్ లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినా అది త్వరలో సైనికుల చేతుల్లోకి వెళ్ళక తప్పదు. ఒక్కసారి ప్రభుత్వం సైనిక పాలకుల చేతికి చిక్కితే ఇక బంగ్లాదేశ్ లో నియంతృత్వం ఏర్పడుతుంది. ఇదే గనుక జరిగితే ఇది విద్యార్థులు కావాలని కొని తెచ్చుకున్న సంకట పరిస్థితిగా మారుతుంది. ఈ సందర్భంలో షేక్ హసీనా గురించి,ఆమె రాజకీయ నేపథ్యాన్ని,పరిపాలనను విశ్లేషించడం సముచితం,సందర్భోచితం. రాజకీయ కక్షలతో అల్లకల్లోల మైన బంగ్లాదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ధీరవనిత, అత్యధిక కాలం బంగ్లాదేశ్ ను పాలించిన అవామీ లీగ్ నాయకురాలు షేక్ హసీనా. అభివృద్ధికి అర్థం తెలియని బంగ్లా దేశ్ ను ప్రగతి పథంలో ముందుకు నడిపారు. జి.డి.పి లో భారత్ ను అధిగమించారు. అక్షరాస్యతా శాతం పెంచారు. హసీనా జీవితం పూల పాన్పు కాదు. తండ్రి షేక్ ముజిబర్ రహమాన్ బంగ్లా జాతి పితగా, బంగ్లా దేశ్ ప్రభుత్వ నేతగా పని చేస్తూ ఆర్మీ చేతిలో దారుణంగా హతుడైనాడు. తండ్రి మరణం హసీనాలో పట్టుదల పెంచింది. పోరాట పటిమ చూపింది. కష్టకాలంలో హసీనాకు అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం ఆశ్రయమిచ్చింది. అలుపెరుగని పోరాట పటిమతో బంగ్లాదేశ్ కు ఐదు పర్యాయాలు ప్రధానిగా పని చేసి, ప్రజాస్వామ్య వ్యవస్థలో మిలటరీ ప్రమేయం తగదని చాటి చెప్పిన హసీనాను గద్దె దించి,తరిమేయడం తాత్కాలిక ఆవేశం నుండి పుట్టిన ఆగ్రహమే. హసీనా బంగ్లాదేశ్ ప్రజా జీవితాలను మెరుగు పరిచారు. ఏ ప్రజల కోసమైతే పోరాడారో, ఏ గడ్డ కోసమైతే శ్రమించారో ఆ గడ్డ పైనే అవమాన పడి, ఇండియాకు శరణార్థిగా వచ్చారు. తండ్రి ముజిబర్ రహమాన్ కూడా ప్రజలకోసం పని చేసి ఆత్మబలిదానం చేసారు. ఇప్పుడు కుమార్తె కూడా రిజర్వేషన్ల ఉద్యమానికి పదవి కోల్పోయి, దేశం విడిచి పెట్టారు. ఈ సందర్భంగా హసీనా తండ్రి ముజిబుర్ రహ్మాన్ గురించి సంక్షిప్త విశ్లేషణ అవసరం.భారతదేశం ఆగష్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు జరుపుకుంటున్న తరుణంలో అదే రోజు 1975 వ సంవత్సరంలో షేక్ ముజిబర్ రహమాన్ ను ఆయన నివాసంలో బంగ్లా సైన్యం కాల్చి చంపడం జరిగింది. తిరిగి ఇదే ఆగష్టు నెలలో షేక్ హసీనా గద్దెదిగి, భారత్ ను ఆశ్రయించడం యాదృచ్ఛికమే కావచ్చు. కాని ఆలోచించదగ్గ విషయం. ఏది ఏమైనప్పటికీ బంగ్లాదేశ్ లో ఏర్పడిన రాజకీయ అస్థిరత్వం భారత్ కు ముప్పుగా మారే అవకాశముంది. భారత్ కు చుట్టూ ఉన్న దేశాలన్నీ శత్రుదేశాలుగా మారడం ఆందోళనకరం. బంగ్లా దేశ్ లో ఎవరు అధికారం లోకి వచ్చినా భారత్తో స్నేహ సంబంధాలు కొనసాగించడం అవసరం. బంగ్లా విమోచనలో భారత్ నిర్వహించిన పాత్ర మరువలేము. బంగ్లాదేశ్ కు స్వాతంత్ర్యం భారత్ వలనే సిద్ధించింది. జాతి ప్రయోజనాల కంటే మత ప్రయోజనాలే ముఖ్యం కావడం వలన బంగ్లాదేశ్ ఏనాడూ పూర్తి స్థాయిలో భారత్ కు స్నేహ హస్తం అందించ లేదు. ఏది ఏమైనప్పటికీ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధానిగా నోబెల్ బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ నియమితులు కావడం, ఆయన శాంతికాముకుడు కావడం విశేషం. అయితే బంగ్లాదేశ్ సైనికాధికారుల కనుసన్నల్లో ఆయన ఎంత కాలం అధికారంలో ఉంటారో తెలియదు. ఎన్నికలు జరిగినా, ఇక మీదట బంగ్లా దేశ్ లో ప్రజాస్వామ్య బద్ధమైన పాలన కొనసాగుతుందని ఆశించలేం.హసీనా బంగ్లాదేశ్ లో లౌకిక వాదానికి కట్టు బడి మైనారిటీ సోదరుల అభిమానాన్ని సైతం చూరగొన్నారు. హసీనా త్యాగాలను సాంఘిక మాధ్యమాలు మసకబార్చాయి. విద్యార్థుల ఆవేశం బంగ్లా దేశ్ భవితవ్యాన్ని వెనక్కునెట్టింది. బంగ్లాదేశ్ కు మొదటి ప్రధానిగా పనిచేసిన ఖలీదా జియా తిరిగి రాజకీయ రంగ ప్రవేశం చేయవచ్చు. ఖలీదా జియా బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు దివంగత జియావుర్ రహ్మాన్ సతీమణి. ఖలీదా జియా హసీనాకు ఆమె చిరకాల రాజకీయ బద్ధ శతృవు. హసీనా మాదిరి ఉదార స్వభావం ఖలీదా లో లేదు. భారత్ పట్ల కూడా ఆమె విశ్వసనీయత అంతంత మాత్రమే. బంగ్లాదేశ్ లో ఎన్నికలు జరిగి, ఖలీదా జియా కనుక ప్రధానిగా మరో సారి పగ్గాలు చేపడితే భారత్ తో ఆమె సత్సంబంధాలు కొనసాగిస్తుందా? పాక్ తో అంట కాగుతుందా? కాలమే సమాధానం చెప్పాలి. ఏది ఏమైనప్పటికీ బంగ్లా దేశ్ లో సైనిక జోక్యానికి స్వస్తి చెప్పి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే సత్వరమే ఎన్నికలు జరపాలి. హసీనాను దేశానికి రప్పించి, ఎన్నికల్లో ఆమె పాల్గొనేటట్టు చేయాలి. హసీనా లేని ఎన్నికలు బంగ్లా దేశ్ నేషలిస్ట్ పార్టీకి ఆయాచిత వరంగా మారతాయి.

# బిజినెస్

## భారీ లాభాల్లో ముగిసిన సూచీలు

### సెన్సెక్స్ 819 పాయింట్లు, నిఫ్టీ 250 పాయింట్లు చొప్పున లాభం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. సెన్సెక్స్ 800 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 24,350 ఎగువన ముగిసింది. అమెరికాలో నిరుద్యోగ క్లెయింలు అంచనాల కంటే తక్కువగా నమోదైనట్లు గణాంకాలు వెల్లడి కావడం.. ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై నెలకొన్న మాంద్యం భయాలు కొంతమేర తొలగాయి. దీంతో ప్రపంచ మార్కెట్లతో పాటు మన సూచీలూ లాభపడ్డాయి. మదుపర్ల సంపద దాదాపు రూ.4 లక్షల కోట్లు మేర పెరిగింది. సెన్సెక్స్ ఉదయం 79,984.24 పాయింట్ల (క్రితం ముగింపు 78,886.22) వద్ద భారీ లాభాల్లో ప్రారంభమైంది.

ఆద్యంతం అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 79,549.09 – 79,984.24 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ చివరకు 819 పాయింట్ల లాభంతో 79,705.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 250.50 పాయింట్లు లాభంతో 24,367.50 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.80గా ఉంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.445.8 లక్షల కోట్ల నుంచి రూ.450 లక్షల కోట్లకు పెరిగింది. సెన్సెక్స్ 30 సూచీలో కోటక్ మహీంద్రా బ్యాంక్, సన్‌ఫార్మా షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.



## ఐటిసి సన్‌ఫీస్ట్ 'సూపర్ ఎగ్ & మిల్క్' బిస్కెట్ విడుదల




పోషకాహారాన్ని అందించడంలో తమ సహకారాన్ని నొక్కి చెబుతూ, పాలు, గుడ్లను పిల్లలకు మరింత ఆకర్షణీయంగా చేయడంలో ఐటిసి సన్ ఫీస్ట్ సూపర్ ఎగ్ మిల్క్ బిస్కెట్ ను విడుదల చేసింది. దీనిలోని సవాళ్ల పై ఐటిసి సన్ ఫిస్ట్ వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులతో కూడిన పెద్ద చర్చా కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్ ) ఛైర్మన్ మదన్ మోహన్ మైతీ, ఐడిఏ ఈస్ట్ జోన్ వైస్ ఛైర్మన్ డాక్టర్ దులాల్ చంద్ర సేన్, క్లినికల్ న్యూట్రిషనిస్ట్ లైఫ్ స్టైల్ కన్సల్టెంట్ డాక్టర్ అనన్య భౌమిక్, సెలబ్రిటీ మామ్ కొనినికా బెనర్జీ, నరిషింగ్ స్కూల్స్ సహ వ్యవస్థాపకులు సీఈఓ అర్చన సిన్హా పాల్గొన్నారు . పిల్లల అభివృద్ధి చెందుతున్న సంవత్సరాల్లో గుడ్డు పాలు రెండూ చాలా కీలకమని ప్యానెల్ లోని సభ్యులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. విటమిన్లు ఎ, డి, ఇ, ఐరన్ మొదలైన అనేక ఇతర పోషకాలతో కూడిన ప్రోటీన్కు మూలం అని వెల్లడించారు. పాలు, గుడ్డు వినియోగం పిల్లలకు మరింత ఉత్తేజాన్ని అందించేలా వినూత్న మార్గాలను ప్యానెల్ చర్చించింది. ఈ పరిజ్ఞానం ఆధారంగా మరియు గుడ్డు పాల బిస్కెట్ పరంగా పరిశ్రమ అంతరాన్ని అర్థం చేసుకుంటూ, ఐటిసి సన్‌ఫీస్ట్ ఈరోజు తమ తాజా ఉత్పత్తి ఆవిష్కరణ అయిన సన్‌ఫీస్ట్ సూపర్ ఎగ్ %డ% మిల్క్ బిస్కెట్లు 'గుడ్నెస్ ఆఫ్ ప్రోటీన్'తో పరిచయం చేసింది. పిల్లలు పోషకాహారాన్ని పొందేలా ఐటిసి యొక్క ఉత్పత్తి అభివృద్ధి బృందం ఈ బిస్కెట్లు జాగ్రత్తగా రూపొందించింది. ఇంకా, "సూపర్ కాంబో, సూపర్ టేస్టీ" అనే ట్యాగ్లైన్, తమ వినియోగదారులకు 'గుడ్ ఫర్ యు ' ఉత్పత్తులను అందించడంలో బ్రాండ్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఐటిసి ఫుడ్స్ యొక్క బిస్కెట్స్ కేక్స్ క్లస్టర్, సీఓఓ, అలీ హారిస్ షేర్ ఈ సందర్భంగా చెప్పారు. సన్‌ఫీస్ట్ ఎగ్ & మిల్క్ బిస్కెట్లు దక్షిణ తూర్పు భారతదేశం అంతటా రూ.5, రూ. 10, రూ.30. ధరల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## 40 శాతం అభివృద్ధిని ఆకాంక్షిస్తున్న మైట్రైడెంట్




న్యూఢిల్లీ – ట్రైడెంట్ గ్రూప్ యొక్క ఫ్లాగ్‌షిప్ డొమెస్టిక్ హోమ్ ఫర్నిషింగ్ బ్రాండ్ అనగానే మన అందరికి గుర్తుకు వచ్చే బ్రాండ్ మైట్రైడెంట్. అలాంటి మైట్రైడెంట్ న్యూఢిల్లీలోని ఏరోసిటీలో అందాజ్ లో ఫాల్-వింటర్ '24 కలెక్షన్‌ను ఆవిష్కరించింది. ట్రైడెంట్ గ్రూప్ ఎమెరిటస్ ఛైర్మన్ గౌరవనీయులు డాక్టర్ రాజిందర్ గుప్తా... ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ సమావేశాన్ని నిర్వహించారు. హోమ్ కమింగ్ పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి 1500 మందికి పైగా రిటైలర్లు హాజరయ్యారు. " రాబోయే రోజుల్లో మేము గణనీయమైన వృద్ధిని సాధించాలని లక్ష్యంగా చేసుకున్నాం. కొత్త మార్కెట్ లలోకి చొచ్చుకుపోవటం, ఇప్పటికే ఉన్న వాటిపై మా పట్టును బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తున్నాము. 'ఘర్ ఘర్ మే మైట్రైడెంట్' అనే లక్ష్యంతో మరింత ముందుకు వెళ్తున్న మేము, ప్రతి రిటైల్‌లో అందుబాటులో ఉన్న మైట్రైడెంట్ ఉత్పత్తులతో భారతదేశం అంతటా చొచ్చుకుపో వాలని కోరుకుంటున్నాము. తద్వారా రాబోయే రోజుల్లో 40శాతం వృద్ధిని సాధిం చాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మా ఆదాయాన్ని రెట్టింపు చేయడం మరియు మా మార్కెట్ వాటాను పెంచుకోవాలని అనుకుంటున్నాం" అని అన్నారు మైట్రైడెంట్ ఛైర్‌పర్సన్ నేహాగుప్తా బెక్టర్. ఈ సందర్భంగా మైట్రైడెంట్ సీఈఓ రజనీష్ భాటియా మాట్లాడుతూ... "మా రిటైల్ టచ్‌పాయింట్‌లను రెట్టింపు చేయడం ద్వారా విస్తృతమైన వినియోగదారులకు మైట్రైడెంట్ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురా వడమే మా లక్ష్యం. మేము పెద్ద-ఫార్మాట్ స్టోర్‌లలో మా ఉనికిని విస్తరించడంపై దృష్టి పెడుతున్నాము. తద్వారా ఈ ఏడాది అద్భుతమైన వ్యాపారాన్ని చేయాలని నిశ్చయించుకున్నాం. ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్‌లో మా స్థానాన్ని బలోపేతం చేయడం మా వ్యూహం. ప్రస్తుతం, మా ఉత్పత్తులు దాదాపు 5,000 అవుట్ లెట్ లలో అందుబాటులో ఉన్నాయి. రాబోయే మూడేళ్లలో ఈ సంఖ్యను 10,000కి రెట్టింపు చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము అని అన్నారు ఆయన.

## సిట్రియోన్ బసాల్ట్ 31 అక్టోబర్ నాటికి డెలివరీలు



చెన్నై: సిట్రియోన్ ఇండియా భారత దేశంలో మొదటి ముఖ్య విభాగమైన ఎస్ యు వి కూప్ యొక్క బుకింగ్స్ ని గర్వంగా ప్రకటించింది %–% ఈ బసాల్ట్ వినియోగదారులకి ప్రపంచంలోనే మెరుగైన ఆఫర్లను అందిస్తుంది. ఇది ఎస్ యు వి యొక్క బోల్డ్ స్వభావాన్ని మెరుగైన సిల్హౌట్ కి జోడించి కూప్ కి చక్కని శుద్ధి ని అందిస్తుంది. సిట్రియోన్ బసాల్ట్ డ్రైవింగ్ అనుభవం బట్టీ ఎక్కడా చూడని డ్రైవింగ్ అనుభవాన్నిఈ నాలుగు ముఖ్యస్తంబాలైన బోదల డిజైన్, మెరుగైన టెక్నాలజీ, మెరుగైన సౌకర్యం మరియు సేఫ్టీ ప్లస్ లని అందిస్తుంది. ఎస్ యు వి కూప్ ఇప్పుడు ప్రత్యేకమైన పరిచయ ధర తో 7.99 లక్షలు రూపాయల నుంచి మొదలవుతుంది. ఈ ప్రత్యేక ధర అన్ని బుకింగ్స్ కి 31అక్టోబర్ 2024 కి ముందు చేసిన డెలివరీలు అన్నిటికీ సరైనది. కొత్త సిట్రియోన్ బసాల్ట్ ని పరిచయం చేస్తూ, "మా వినియోగదారుల సౌకర్యం మరియు శ్రేయస్సుకు సహజంగా ప్రాధాన్యత ఇచ్చే కంపెనీగా, భారతదేశం యొక్క మొదటి ముఖ్య విభాగ ఎస్ యూ వీ కూపేను పరిచయం చేయడం మాకు చాలా సంతోషంగా ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న మధ్య తరహా పరిమాణం మరియు కాంపాక్ట్ ఎస్ యూవీ మార్కెట్లో ప్రావృత మరియు అధునాతన ప్రత్యామ్నాయాన్ని అందించడం మా దార్శనికత. బసాల్ట్ ఆధునిక, విలక్షణమైన ఎస్ యూవీ డిజైన్, అసమానమైన సౌకర్యం, అధునాతన సాంకేతికత, టాప్-టైర్ భద్రత మరియు సిట్రోయెన్ ప్రసిద్ధి చెందిన అసాధారణ విలువను అందిస్తుంది. అంతేకాక, ఇది కూపే యొక్క విశాలత మరియు బహుముఖ సొగసును అందిస్తుంది, ఆటోమోటివ్ ఎక్సలెన్స్ లో కొత్త బెంచ్ మార్క్ ను సెట్ చేస్తుంది." అని స్టెల్లాంటిస్ ఇండియా యొక్క సి ఈ వొ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శైలేష్ హాజీలా అన్నారు.

## సోనీ పిక్చర్స్ నెట్వర్క్స్ ఇండియా నుండి వైదొలిగిన నీరజ్ వ్యాస్

సోనీ పిక్చర్స్ నెట్వర్క్స్ ఇండియా (ఎస్పీఎన్ఐ) సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్, సోనీ ఎస్ఏబీ, పీఏఎల్, సోనీ మ్యాక్స్ మూవీ క్లస్టర్ బిజినెస్ హెడ్ నీరజ్ వ్యాస్ 2024 ఆగస్టు 31 నుంచి కంపెనీ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. దాదాపు మూడు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్ తర్వాత నీరజ్ కొత్త ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ప్రయాణాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకున్నాడు. ఫ్లాగ్షిప్ జనరల్ ఎంటర్టైన్మెంట్ ఛానల్స్ (జీఇసి), సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్, సోనీ సాబ్, సోనీ పాల్ మరియు హిందీ మూవీస్ క్లస్టర్తో సహా ఎస్పిఎన్ఐలో అనేక కీలక వ్యాపారాలను రూపొందించడంలో నీరజ్ వ్యాస్ కీలక పాత్ర పోషించారు. ఎస్పీఎన్ఐతో అతని ప్రయాణం సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్ (సెట్) కోసం అమ్మకాలలో ప్రారంభమైంది మరియు అతను వేగంగా 2005 లో ఛానెల్కు నేషనల్ సేల్స్ హెడ్ స్థాయికి ఎదిగాడు. ఐదు సంవత్సరాలలో, అతను నెట్వర్క్ యొక్క హిందీ మ్యూజిక్ ఛానెల్ అయిన సోనీ మిక్స్కు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్గా నియమించబడ్డాడు, అసాధారణ నాయకత్వం మరియు వ్యూహాత్మక దార్శనికతను ప్రదర్శించాడు. నీరజ్ 2011లో సోనీ మ్యాక్స్, 2017లో సోనీ ఎస్ఏబీ, సోనీ పీఏఎల్, 2023లో సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్ బాధ్యతలను చేపట్టారు. అతని మార్గదర్శకత్వంలో, సోనీ సాబ్ విజయవంతంగా ప్రీమియం ఎంటర్టైన్మెంట్ బ్రాండ్గా పునర్నిర్మించబడింది, పునరుజ్జీవించిన ప్రోగ్రామింగ్ లైనప్ మరియు కంటెంట్ వ్యూహం ద్వారా గణనీయమైన వృద్ధిని సాధించింది. ఆయన నాయకత్వం ఇండస్ట్రీలో ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచింది.



## 40కి పైగా పరిశ్రమలతో డీఆర్డీవో భాగస్వామ్యం

హైదరాబాద్ : ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణ ప్రభావాన్ని తగ్గించే దిశగా రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) కీలక ముందడుగు వేసింది. పెట్రోలియం ఉత్పత్తులు లేదా మొక్కల నూనెల నుంచి సేకరించిన బయోడీగ్రేడబుల్ పాలిమర్ అయిన పీబీఏటీని ఉపయోగించి బయోడీగ్రేడబుల్ ప్యాకేజింగ్ ఉత్పత్తులను డీఆర్డీవో శాస్త్రవేత్త డాక్టర్ కె.వీరబ్రహ్మం, ఆయన బృందం అభివృద్ధి చేశారు. ఈ వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా స్వీకరించడమే లక్ష్యంగా 40కి పైగా పరిశ్రమలతో ఉచితంగా పంచుకున్నారు.సంప్రదాయ ప్లాస్టిక్ లతో పోల్చదగిన దాని అద్భుతమైన బలం, మన్నికతో పీఏబీటీ ఆధారిత బయోడీగ్రేడబుల్ ప్యాకేజింగ్... సంప్రదాయ మార్కెట్‌ను మార్చడానికి సిద్ధంగా ఉంది. ఈ ఉత్పత్తులు నాణ్యతలో రాజీపడకుండా పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయి. ఈ బయోడీగ్రేడబుల్ బ్యాగులు మూడు నెలల్లో కుళ్లిపోతాయని, హానికరమైన అవశేషాలు ఉండవని, అవి కంపోస్టబుల్ అని ఐఎస్ 17088 పరీక్షతో సహా విస్తృతమైన పర్యావరణ ప్రభావ అధ్యయనాలు నిర్ధారించాయి. సంప్రదాయ పాలిథిలిన్ బ్యాగులతో పోలిస్తే కిలోకు రూ.160 నుంచి రూ.180 వరకు ఉత్పత్తి వ్యయం ఉన్నా.. ఈ బయోడీగ్రేడబుల్ బ్యాగులను చౌకగా ఉంచేందుకు డీఆర్డీవో, దాని భాగస్వాములు కట్టుబడి ఉన్నారని డీఆర్డీవో శాస్త్రవేత్త డాక్టర్ కె.వీరబ్రహ్మం తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉచితంగా పంచుకోవడం ద్వారా, సహకారాలను ప్రోత్సహించడం ద్వారా, ఉత్పత్తి, పంపిణీలను సమర్థవంతంగా పెంచాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఈ విధానం ఈ పర్యావరణ అనుకూల పరిష్కార ప్రయోజనాలను విస్తృత ప్రేక్షకులకు చేరేలా చేస్తుందని వివరించారు. మిండియా మీడియా ప్రైవేట్ లిమిటెడ్ ఒక అద్భుతమైన




డాక్యుమెంటరీ ద్వారా ఈ విషయాన్ని ప్రపంచం దృష్టికి తీసుకొచ్చింది. డీఆర్డీవో వారి అత్యద్భుతమైన బయోడీగ్రేడబుల్ ప్యాకేజింగ్ టెక్నాలజీ గురించి వ్యవస్థపకుడు, సీఈవో గణేశ్ శంకర్ రాజ్ మాట్లాడుతూ, "ఈ సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా, దాని స్వీకరణను ప్రోత్సహించడం ద్వారా, డీఆర్డీవో.. ఇతర సంస్థలు, పరిశ్రమలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఈ చౌరవ స్థిరమైన ప్యాకేజింగ్ పరిష్కారాల తక్షణ అవసరాన్ని పరిష్కరించడమే కాకుండా పరిశుభ్రమైన, పచ్చని భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుంది" అని చెప్పారు.

## ఫ్లాగ్‌షిప్ బ్రాండ్‌ల కోసం గ్రీన్‌లామ్ ప్రత్యేక డిస్‌ప్లే సెంటర్

హైదరాబాద్ : సర్ఫేసింగ్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్గా ఉన్న గ్రీన్లామ్ ఇండస్ట్రీస్, హైదరాబాద్లోని స్ప్లెక్స్ (మెసర్స్ శ్రీ సాయి ప్లైవుడ్ ఎల్ఎల్పి యూనిట్)లో తన ఫ్లాగ్షిప్ బ్రాండ్ల కోసం ప్రత్యేకమైన డిస్ప్లే సెంటర్ను ప్రారంభించింది. అఫ్జల్‌పూర్, జ్ఞాన్ బాగ్ కాలనీ, గోషామహల్, నాంపల్లి సమీపంలోని పాన్ మండి రోడ్లో ఉన్న ఈ షోరూమ్లో మికాసా ఫ్లోర్స్, న్యూమికా లామినేట్స్ మరియు మికాసాప్లైతో పాటు డెకోవుడ్ వెనియర్స్ అద్భుతమైన కలెక్షన్లు ప్రముఖంగా ప్రదర్శించారు. నగరంలో ఇంతటి వైవిధ్యమైన ప్రీమియం సర్ఫేసింగ్ ఉత్పత్తులను ఒకే పైకప్పు క్రింద అందిస్తున్న మొదటి స్టోర్ ఇది. గ్రీన్లామ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రతి పనిలో సృజనాత్మకతను చొప్పించి, వాటిని పరిపూర్ణ అందం మరియు ప్రకాశంగా మార్చడం ద్వారా సంవత్సరాల తరబడి ఈ విభాగంలో ఉన్న అంతరాలను భర్తీ చేసి, మెరుగుపరుస్తోంది. ప్రధాన ఉత్పత్తుల కోసం 120 దేశాలలో ప్రసిద్ధి చెందిన గ్రీన్లామ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వినూత్న సాంకేతికత మరియు సృజనాత్మక పరిష్కారాల మార్గదర్శక తత్వాలతో ఉన్నతంగా నిలుస్తోంది. డీకోవుడ్ వెనియర్స్ సెంటర్ స్టేజ్ను తీసుకోగా, దాని విస్తృతమైన సేకరణను 200 కన్నా ఎక్కువ రకాల కలప పొరలను నాలుగు విభాగాలలో ప్రదర్శిస్తుంది: నేచురల్, ది స్పెషల్స్, ఇంజినీర్డ్ మరియు టేక్. టీడీ టెక్నాలజీ వంటి వినూత్న సాంకేతికతల ద్వారా మెరుగుపరచబడిన, డెకోవుడ్ వెనియర్స్ గ్రెయిన్ ప్యాటర్న్స్ నమూనాలకు లోతు మరియు అధునాతనతను తీసుకువస్తుంది. అయితే దాని అధిక-సాంద్రత కలిగిన గట్టి చెక్క, ప్లైవుడ్ మన్నిక మరియు స్థిరత్వం రెండింటినీ నిర్ధారిస్తుంది. దీన్ని ప్రారంభించిన సందర్భంలో గ్రీన్లామ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డైరెక్టర్ పరుల్ మిట్టల్ మాట్లాడుతూ, "హైదరాబాద్లో మా ప్రత్యేకమైన డిస్ప్లే సెంటర్ను ఆవిష్కరిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఇక్కడ మేము గ్రీన్లామ్ అత్యుత్తమ ఉత్పత్తులను సగర్వంగా ప్రదర్శిస్తాము. షోరూమ్లో మికాసా రియల్ వుడ్ ఫ్లోర్స్, డికోవుడ్ వెనీర్స్, న్యూమికా లామినేట్స్ మరియు మా ప్లైవుడ్ బ్రాండ్ మికాసాప్లై ఉన్నాయి. మా రిటైల్ ఫుట్ప్రింట్ను విస్తరించాలనే మా నిబద్ధతలో భాగంగా, ఈ కేంద్రం ఏదైనా స్థలాన్ని మార్చడానికి సమగ్ర పరిష్కారాన్ని



అందిస్తుంది. మా వినియోగదారులు అడ్డంకులు లేని, లీనమయ్యే ఉత్పత్తి ఎంపిక అనుభవాన్ని ఆస్వాదించేలా చేస్తుంది. గ్రీన్లామ్ ఇండస్ట్రీస్లో, స్పేస్ల సౌందర్యాన్ని పెంపొందించడానికి మేము అంకితభావంతో ఉన్నాము. ఆవిష్కరణ మరియు వినియోగదారుని సంతృప్తిపై దృష్టి సారించేందుకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఈ షోరూమ్ అద్భుతమైన విజయాన్ని సాధిస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని ఆమె తెలిపారు.

## జూలైలో స్థిరంగా యూజ్డ్ వాహనాల ధరలు : శ్రీరామ్ మొబిలిటీ బులెటిన్

ముంబయి : జూలైలో రెండు నెలల స్తబ్దత తర్వాత, ప్రధాన ట్రంక్ మార్గాల్లో ట్రక్కు అద్దెలు మెరుగు పడ్డాయి. శ్రీరామ్ మొబిలిటీ బులెటిన్లోని గణాంకాల ప్రకారం, తయారీదారులు బలమైన పండుగ డిమాండ్ను ఊహించి ముఖ్యమైన వాణిజ్య కేంద్రాలకు వస్తువులను బదిలీ చేయడం ప్రారంభించారు, ఇది జూలైలో ట్రక్కుల డిమాండ్ను పెంచిం ది. అదనంగా, విమానాల ఆక్యుపెన్సీ రేట్లు పెరగడం ప్రారంభించా యి. కోల్కతా–గౌహతి–కోల్కతా మార్గంలో ట్రిప్ రెంట ల్స్ 3.9% పెరిగాయి. చాలా కాలం తర్వాత మార్కెట్లో ్కి మొదటి డిస్కౌంట్ల ఫలితంగా కొత్త వాహనాల అమ్మకాలు ఊపందుకున్నాయి. జూలైలో కార్ల అమ్మకాలు 11% ఎంఓఎం పెరుగుదల మరియు 9% పెరిగాయి. ఎంఓఎం ప్రాతిపదికన ద్విచక్ర వాహనాల అమ్మకాలు 5% పెరిగాయి (ఏడాదికి 17% పెరుగు దల). కమర్షియల్ వాహనాల అమ్మకాలు కూడా ఎంఓఎం మరియు ఏడాది ప్రాతిపదికన కార్లతో కూడిన ఇ-రిక్షాలు 87% పెరుగుదలను నమోదు చేయడంతో పాటు ఎంఓఎం ప్రాతిపదికన 19% పెరుగుదలను నమోదు చేశాయి. జూన్ 2024 వినియోగ స్థాయిలతో పోలిస్తే జూలైలో డీజిల్ ఇంధన వినియోగం 10% తగ్గింది, అయితే పెట్రోల్ ఇంధన వినియోగం స్థిరంగా ఉంది. అదేవిధంగా, జూన్ 2024 లో ఇంట్రా–స్టేట్ మరియు ఇంటర్–స్టేట్ ఇ-వే బిల్ జనరేషన్, సప్లయర్స్ సంఖ్య మరియు ఇ-వే బిల్ వాల్యూ అన్నీ ఎంఓఎంప్రాతిప దికన తగ్గాయి. జూన్ 2024 వసూళ్లతో పోలిస్తే ఫాస్ట్యాగ్ టోల్ కలెక్షన్లు కూడా మారలేదు. జూలై 2024 మొబిలిటీ బులెటిన్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఎండి సిఈఓ చక్రవర్తి, మాట్లాడుతూ "ఖరీఫ్ పంటలు త్వరలో చేతికందనున్నా యి మరియు మంచి రుతుపవన వర్షాల కారణంగా రిజర్వాయర్లలో సమృద్ధిగా నీరు నిల్వ ఉండటంతో, రాబోయే నెలల్లో వ్యవసాయ కార్యకలాపాలు ఊపందుకోనున్నాయి. తయారీదారులు కూడా ఉత్పత్తి వర్గాలలో అధిక పండుగ డిమాండ్ను పెంచడానికి వ్యాపార కేంద్రాలకు తమ సరఫరాను పెంచుతున్నారు.




సెంటిమెంట్లో సానుకూల మార్పులు మనం చూస్తున్నాము. గ్రామీణ రవాణాకు వెన్నెముకగా నిలిచే ద్విచక్ర వాహనాల విక్రయాలు బాగా జరుగుతాయని అంచనా. 2ఊ (దసరా నుండి ధన్తేరాస్)లో ద్విచక్ర వాహనాల విక్రయాలు 54 లక్షల నుండి 55 లక్షల యూనిట్ల వరకు ఉండవచ్చు, ఇది గత సంవత్సరం దాదాపు 45 లక్షల కంటే పెరిగింది అని అన్నారు.

## ట్యూబ్ & పైప్ ఫెయిర్‌లో పాల్గొన్న సంభవ్ స్టీల్

హైదరాబాద్, ఆగస్టు 2024: అత్యున్నత నాణ్యమైన స్టీల్ ఉత్పత్తుల తయారీలో అగ్రగామి సంస్థ అయిన సంభవ్ స్టీల్ ట్యూబ్స్ లిమిటెడ్, 2024 ఆగస్టు 5 నుండి 7 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరుగనున్న ప్రతిష్ఠాత్మక ట్యూబ్ %డ% పైప్ ఫెయిర్‌లో పాల్గొంటున్నట్లు సగర్వంగా ప్రకటించింది. సంభవ్ కార్యకలాపాలలో ప్రత్యేకంగా నిలిచే లక్షణం దాని బ్యాక్ వార్డ్ ఇంటిగ్రేటెడ్ సెటప్, ఇది ధాతువును శుద్ధి చేయడం నుండి సంపూర్ణ ఉక్కు ఉత్పత్తులను ఉత్పత్తి చేయడం వరకు మొత్తం ప్రక్రియను పర్యవేక్షించడం ద్వారా ఉన్నతమైన నైపుణ్యం మరియు స్థిరమైన నాణ్యతను నిర్ధారిస్తుంది. నిజానికి, సింగిల్ లొకేషన్ బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేషన్ మాన్యుఫ్యాక్చరింగ్ సెటప్‌ను కలిగి ఉన్న ఏకైక సంస్థ సంభవ్. ఈ ఇంటిగ్రేటెడ్ విధానం సంభవ్‌ని అత్యధిక దేశీయ మరియు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా కఠినమైన నాణ్యత నియంత్రణను నిర్వహించడానికి




అనుమతిస్తుంది. ఈ కార్యక్రమం పై , సంభవ్ స్టీల్ ట్యూబ్స్ లిమిటెడ్ సీఈఓ %డ% మేనేజింగ్ డైరెక్టర్ వికాస్ గోయల్ మాట్లాడుతూ, "ఈ మెగా ఫెయిర్‌లో భాగమైనందుకు మేము సంతోషిస్తున్నాము. సంభవ్ యొక్క తయారీ ప్రక్రియ ఎల్లప్పుడూ మా హాల్ మార్క్ లక్షణంను ప్రదర్శిస్తుంది. ఇది మమ్మల్ని మరింత ముందుకు నడిపిస్తుంది. ట్యూబ్ %డ% పైప్ ఫెయిర్‌లో మా భాగస్వామ్యం ఆవిష్కరణ మరియు శ్రేష్ఠత ద్వారా ఉక్కు పరిశ్రమను ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళడానికి మా సంపూర్ణ అంకితభావాన్ని తెలియజేస్తుంది. మా అత్యాధునిక ఉత్పత్తులను ప్రదర్శించడానికి మరియు మా ఉత్పత్తులు స్థిరమైన భవిష్యత్తుకు ఎలా దోహదపడతాయో చర్చించడానికి మేము ఆసక్తిగా ఉన్నాము. 'సబ్ సంభవ్ హై' అని అనువదించేలా ప్రతిదీ సాధ్యమేనని సంభవ్ వద్ద మేము విశ్వసిస్తున్నాము. ఈ తత్వమే , మేము సాధించగలిగే దాని సరిహద్దులను నిరంతరం నెట్టడానికి మమ్మల్ని నడిపిస్తుంది" అని అన్నారు.

## సెల్ఫ్-లాండ్రీ సర్వీస్‌ను విస్తరించిన ఎల్జి ఎలక్ట్రానిక్స్

విద్యార్థి జీవితాన్ని మెరుగుపరిచే తమ మిషన్ కొనసాగింపులో, భారతదేశపు ప్రీమియర్ వినియోగదారు డ్యూరబుల్ బ్రాండ్ ఎల్జి ఎలక్ట్రోనిక్స్, తమ వినూత్నమైన సెల్ఫ్-లాండ్రీ సర్వీస్ ను శ్రీ విష్ణు ఇంజనీరింగ్ కాలేజీ కోసం విడుదల చేసింది. దీనిలో భాగంగా 5 మెషీన్లు ఇన్ స్టాల్ చేసింది. గల్ గోటియాస్ కాలేజీ, గల్ గోటియాస్ యూనివర్శిటీ, బిటగ్సొమ్ నిట్గోవా మొదలైన ప్రాంతాల్లో విజయవంతంగా చేసిన పరిచయంపై ఈ విస్తరణను కొనసాగించింది.కాలేజీలో కొత్త సెల్ఫ్-లాండ్రీ సదుపాయం సుమారు 5300 మంది విద్యార్థులకు సేవలు అందిస్తుంది, 'లాండ్రీ క్రూ' యాప్ ద్వారా ఎల్జీ కమర్షియల్ వాషింగ్ మెషీన్స్ ను ఉపయోగించే సౌకర్యాన్ని అందిస్తుంది. మెషీన్ రిజర్వేషన్స్, ఆపరేషన్స్, మరియు స్వయంచాలిత చెల్లింపులను ప్రారంభించడం ద్వారా ఈ యాప్ లాండ్రీ ప్రక్రియను అమలులోకి తెస్తుంది, విద్యార్థులకు ఇబ్బందులు లేని అనుభవం కలగచేస్తుంది."విద్యార్థులకు ఆచరణసాధ్యమైన మరియు వినూత్నమైన పరిష్కారాలను తీసుకురావడం, తమ సమయాన్ని మెరుగ్గా నిర్వహించడంలో వారికి సహాయపడటం మా లక్ష్యం," అని శ్రీ. హెయాంగ్ జు జియాన్, ఎల్జి ఎలక్ట్రానిక్స్ ఇండియా ఎండి అన్నారు."ఈ సేవతో, మేము విద్యార్థుల కోసం మరింత సౌకర్యవంతమైన మరియు సమర్థవంతమైన వాతావరణాన్ని సృష్టించే లక్ష్యాన్ని కలిగి ఉన్నాము. ఆధునిక టెక్నాలజీకి మరియు మా వినియోగదారుల కోసం రోజువారీ జీవితాన్ని మెరుగుపరచడానికి మేము కట్టుబడ్డాము. మా ఇటీవలి 'లైఫ్ ఈజ్ గుడ్ విత్ ఆప్టిమిజమ్' కాంపైన్ జెన్ జెడ్ తో మరింత కలుపుతుంది, మన దిగ్గజ 'లైఫ్ ఈజ్ గుడ్ ' సిద్ధాంతంపై విస్తరిస్తోంది." అని వివరించారు.

## సింబియాసిస్‌లో ఎంబిఏ అడ్మిషన్స్

దేశంలో అగ్రగామి విశ్వవిద్యాలయంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న సంస్థ సింబియాసిస్ యూనివర్శిటీ. అలాంటి సింబియాసిస్ యూనివర్శిటీ క్రమం తప్పకుండా నిర్వహించే సింబియాసిస్ నేషనల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ 2024 ని నిర్వహిస్తోంది. దీని ద్వారా సింబయాసిస్ ఎంబిఏ నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించిందీ సంస్థ. భారతదేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన అప్లికేషన్ ప్రక్రియ ఆగస్టు 5, 2024 నుంచి ప్రారంభం కానుంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, అర్హత ప్రమాణాలు, ఇతర ముఖ్యమైన సమాచారం కోసం అధికారిక వెబ్సైట్ను సందర్శించాలి. పరీక్ష నగరం మరియు పరీక్ష తేదీ ఫస్ట్ కమ్, ఫస్ట్ సర్వ్ బేసిస్ పై అందించబడతాయని దయచేసి విద్యార్థులు గమనించగలరు. 2024లో నిర్వహించే స్నేప్ కంప్యూటర్ ఆధారిత పరీక్ష మూడు విభిన్న తేదీల్లో జరుగుతుంది. డిసెంబర్ 8, 2024 (ఆదివారం), డిసెంబర్ 15, 2024 (ఆదివారం), మరియు డిసెంబర్ 21, 2024 (శనివారం) రోజుల్లో నిర్వహిస్తారు. స్నాప్ 2024 యొక్క పరీక్షా ఫలితాలు జనవరి 8, 2025 (బుధవారం)న ప్రకటిస్తారు. రాబోయే పరీక్ష ద్వారా ఔత్సాహిక అభ్యర్థులు ఒకే దరఖాస్తు ఫారమ్తో సింబియాసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్శిటీ) కింద 17 ఇన్స్టిట్యూట్ ల లోని 27 ప్రోగ్రామ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని అందుకుంటారు. "సింబియాసిస్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం ద్వారా వినూత్నమైన మరియు సరికొత్త ఆవిష్కరణలను అందించే నిపుణులను తయారు చేస్తామని మేం బలంగా నమ్ముతున్నాం. స్నేప్ అనేది అద్భుతమైన వృత్తి విద్యా కోర్సులతో పాటు అసాధారణమైన ఉద్యోగ అవకాశాలను పొందేందుకు ఉన్న గేట్ వే లాంటిది. మేము ఔత్సాహిక విద్యార్థులను ఈ అవకాశాన్ని ఉపయోగించుకోమని కోరుకుంటున్నాం. తద్వారా వారు మాతో కలిసి వారి అత్యుత్తమ ప్రయాణాన్ని ప్రారంభించేలా ప్రోత్సహిస్తాం. అని అన్నారు" సింబయాసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్శిటీ) వైస్ ఛాన్సలర్ డాక్టర్ రామకృష్ణన్ రామన్. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ పరీక్ష భారతదేశంలోని 80 నగరాల్లో నిర్వహిస్తారు. ఈ పరీక్షను అభ్యర్థులు మొత్తంగా మూడు సార్లు ప్రయత్నించవచ్చు. "బెస్ట్ ఆఫ్ త్రీ" విధానాన్ని అనుసరించి, అత్యధిక మార్కులు వచ్చిన పరీక్షనే పరిగణిస్తారు. ప్రతి ప్రయత్నానికి రిజిస్ట్రేషన్ రుసుముగా రూ. 2250 చెల్లించాలి. ఒక్కో ప్రోగ్రామ్కి రూ. 1000 అదనపు రుసుము వర్తించబడుతుంది.




## కుశాల్స్ ఫ్యాషన్ జువెలరీ లో 'వరమహాలక్ష్మీ వ్రతం' కలెక్షన్



బెంగుళూరు – భారతదేశపు అగ్రగామి ఫ్యాషన్ మరియు వెండి ఆభరణాల బ్రాండ్ అయిన కుశాల్స్ తమ వరమహాలక్ష్మీ వ్రతం ప్రచారాన్ని "మీలోని దేవతను వేడుక చేసుకోండి" అనే నేపథ్యంతో ప్రారంభించింది, ఈ ప్రచారం, ప్రతి మహిళలో అంతర్లీనంగా దాగి ఉన్న బలం , అందం మరియు శక్తిని గౌరవించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రచారం యొక్క ప్రధాన అంశం స్త్రీలలో మూర్తీభవించిన దైవిక లక్షణాలను వేడుక చేసే డిజిటల్ ఫిల్మ్. ఈ చిత్రం పూజ్యనీయమైన లక్ష్మీ దేవతకు సమాంతరంగా ఆధునిక మహిళ యొక్క స్థిరత్వం, గాంభీర్యం మరియు సహజమైన శక్తిని హైలైట్ చేస్తుంది. వరమహాలక్ష్మీ వ్రతం కలెక్షన్లో యాంటిక్ ఫినిష్ మరియు 92.5 వెండిలో తీర్చిదిద్దిన టెంపుల్ జ్యువలరీ ఉన్నాయి. ఈ కలెక్షన్ లో అద్భుతమైన చోకర్లు, షార్ట్ నెక్లెస్లు, లాంగ్ హార్, మెడాలియన్లతో కూడిన స్టేట్మెంట్ పీస్ లు మరియు లేయర్డ్ చైన్లతో కూడిన 200కి పైగా అసాధారణ డిజైన్లు ఉన్నాయి. ప్రతి ఆభరణం మినీ ముత్యాలు, రంగు రాళ్లు, బంగారు పూసలు మరియు జిర్కాన్తో అద్భుతాన్ని ప్రదర్శిస్తుంది. 30 నగరాల్లో 90కి పైగా స్టోర్లను కలిగి ఉన్న కుశాల్స్ ఫ్యాషన్ జ్యువెలరీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, తిరుపతి మరియు మరెన్నో దక్షిణ భారతదేశంలోని బ్రాండ్ స్టోర్లలో ఈ అందమైన కొత్త కలెక్షన్ ను అందుబాటులో ఉంచింది.

## బజాజ్ అలయంజ్ లైఫ్ ఈ-టచ్

పుణె: పాలసీదారులకు, వారి కుటుంబాలకు ఆర్థిక భద్రతతో పాటు నిశ్చింత కల్పించడానికి సంబంధించి ఫైనాన్షియల్ ప్లానింగ్లో టర్మ్ ఇన్సూరెన్స్ కీలకమైన అంశంగా ఉంటుంది. ఇది తక్కువ ప్రీమియంలతో గణనీయంగా లైఫ్ కవరేజీనిస్తుంది. పాలసీదారు అకాలంగా కన్నుమూసినా కుటుంబానికి ఆర్థిక స్థిరత్వాన్ని అందించగలదు. బజాజ్ అలయంజ్ లైఫ్ ఈ-టచ్ అలాంటి సమగ్రమైన టర్మ్ ఇన్సూరెన్స్ పథకమే. పాలసీదారుల కుటుంబాలు తమ జీవిత లక్ష్యాల సాధన బాటలో ముందుకెళ్లడంలో తోడ్పడేలా విలువైన ఫీచర్లు గల మూడు వేరియంట్లలో ఈ పాలసీ లభిస్తుంది. మార్కెట్లలో బజాజ్ అలయంజ్ లైఫ్ ఈ-టచ్ వంటి ఇతరత్రా వినూత్నమైన, వేల్యూ-ప్యాక్డ్ ప్రోడక్టులు తక్కువ ధరలకే లభిస్తున్నప్పటికీ తగినంత కవరేజీ ఉండాల్సిన ప్రాధాన్యతను కస్టమర్లు గుర్తించాలి. అండర్‌ఇన్సూరెన్స్ అనేది భారత్లో పెద్ద సమస్య. చాలా మంది తమ కుటుంబ ఆర్థిక అవసరాలకు తగినంత కవరేజీ తీసుకోవడం లేదు. కవరేజీ అనేది వార్షికాదాయానికి కనీసం 10 రెట్లు ఉండాలనేది బండగుర్తు. బజాజ్ అలయంజ్ లైఫ్ ఈ-టచ్తో పాలసీదార్లు ఈ ప్రమాణాన్ని అందుకోగలరు. అలాగే ఇది సమగ్రమైన హెల్త్ మేనేజ్మెంట్ సర్వీసులను కూడా అందిస్తుంది. బజాజ్ అలయంజ్ లైఫ్ ఈ-టచ్లో మూడు వేరియంట్స్ ఉన్నాయి. అవేమిటంటే లైఫ్ షీల్డ్, లైఫ్ షీల్డ్ ఆర్వోపీ మరియు లైఫ్ షీల్డ్ ప్లస్. ఈ మూడింటిలోనూ ప్రమాదవశాత్తూ శాశ్వత వైకల్యం ఏర్పడినా లేక దీర్ఘకాలిక అనారోగ్యం బారిన పడినా ప్రీమియం వెయివర్ ఫీచర్ ఉంటుంది. లైఫ్ షీల్డ్ ఆర్వోపీ వేరియంట్లో, ఒకవేళ పాలసీ వ్యవధి ఆసాంతం పాలసీదారు జీవించి ఉన్న పక్షంలో, వారు చెల్లించిన మొత్తం ప్రీమియంలకు సరిసమానమైన వన్-టైమ్ అమౌంటు మెచ్యూరిటీ సమయంలో లభిస్తుంది. ఇక లైఫ్ షీల్డ్ ప్లస్ వేరియంట్లో పాలసీదారు దురదృష్టవశాత్తూ ప్రమాదంలో మరణించిన పక్షంలో వారి కుటుంబానికి రెగ్యులర్ డెత్ బెనిఫిట్తో పాటు అదనపు పేఅవుట్ కూడా చెల్లించబడుతుంది.మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన హెల్త్ మేనేజ్మెంట్ సర్వీసులను ఆఫర్ చేయడమనేది సమగ్ర ఆరోగ్య సంరక్షణ సేవలు అందజేయడంలో కంపెనీకి గల నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. ఈ సర్వీసులతో వైద్య సదుపాయాలకు సత్వరంగా, సులభతరంగా యాక్సెస్ లభిస్తుంది. అలాగే ఆరోగ్య లక్ష్యాల సాధనలో కస్టమర్లకు తోడ్పాటు కూడా అందుతుంది. ఈ రెండు సదుపాయాలు ఒకే ప్రోడక్టులో సమగ్రపర్చబడ్డాయి. దీనితో సమగ్ర హెల్త్ చెకప్, రొటీన్ చెకప్లు మరియు చిన్నపాటి చికిత్సల కోసం కోసం ఓపీడీ ఇన్-క్లీనిక్ కన్సల్టేషన్లు పొందవచ్చు. అలాగే, మెడికల్ కన్సల్టేషన్లు మరియు సమగ్ర వెల్-బీయింగ్ ఆఫరింగ్లకు కూడా సత్వరం యాక్సెస్ లభిస్తుంది.



## ఉపాధి హామీ నిధులు రూ.2812.98 కోట్లు మంజూరు చేసిన కేంద్రం

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అంటే 2024-25లో మదర్‌శాంక్షన్ కింద కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉపాధి హామీ వేతనాల చెల్లింపుల నిమిత్తం 21.5 కోట్ల పనిదినాలకుగానూ రూ.5743.90 కోట్లను మంజూరు చేసిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. కాగా గతంలో ఆమోదించిన 15 కోట్ల పని దినాలకు సంబంధించి వేతన నిధులు రూ.2934.80 కోట్లు మంజూరు చేసి.. విడుదల చేసిందనీ, అదనంగా ఇప్పుడు రూ.2812.98 కోట్లను మంజూరు చేస్తూ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు ఇచ్చిందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

# నీరజ్ చోప్రాకు అభినందనలు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మన దేశ మేటి జావెలిన్ త్రో క్రీడాకారుడు నీరజ్ చోప్రా పారిస్ ఒలింపిక్స్ లో రజత పతకం సాధించడం ఆనందదాయకమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. రజతం గెలుచుకున్న నీరజ్ చోప్రాకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను. మన జాతీయ గీతం వినిపించలేకపోయాను, మరింత సాధించాల్సి ఉంది, సమీక్షించుకుంటాను అనే నీరజ్ చోప్రా మాటలు కదిలించాయన్నారు.

**ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు**

ప్రకృతినే సర్వంగా నమ్ముకొని జీవించే ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో విలువైనవని, వారు వన్యప్రాణులను, చెట్టుచేమలను తోబుట్టువులుగా భావిస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని ఆదివాసీలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఆదివాసీ ప్రాంతాలకు మెరుగైన సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించేలా కూటమి పాలన సాగుతుందన్నారు.

ఉపాధి, విద్య, వైద్యం సదుపాయాలను అందించడాన్ని తొలి ప్రాధాన్యంగా తీసుకుంటామని, ఆదివాసీలు అన్ని రంగాల్లోనూ మెరుగ్గా రాణించాలని ఆకాంక్షిస్తున్నానని చెప్పారు.



## ఆర్టీసీ బలోపేతానికి

# కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర రవాణా రంగాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం బస్టాండు వద్ద నూతనంగా కొనుగోలు చేసిన బస్సుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఆర్టీసీ అధికారులు గజమాలతో సత్కరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జెండా ఊపి బస్సుల్ని ప్రజలకు అంకితమిచ్చారు. ఆర్టీసీ ఆదాయం పెంచడమే లక్ష్యంగా గతంలో కార్గో సేవల్ని చంద్రబాబు ప్రారంభించారని, ప్రస్తుతం కొత్త బస్సులతో ఆర్టీసీకి సరికొత్త హంగులు జోడించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 కొత్త బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయించి, తొలివిడతలో 200 బస్సులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మచిలీపట్నం డిపోకు 5 కొత్త బస్సులు కేటాయించారన్నారు. విలీనం పేరుతో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల జీవితాలతో గత ప్రభుత్వం చెలగాటం ఆడారు. వారి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చారు. కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేలా చర్యలు తీసుకున్నారు. అదే సమయంలో గత ప్రభుత్వం చేసిన విధ్వంసం నుండి ఆర్టీసీ వ్యవస్థను బయటకు లాగే ప్రయత్నం చేస్తున్నామన్నారు. నాడు చంద్రబాబు తీసుకున్న కార్గో సేవల నిర్ణయంతో ఆర్టీసీకి మెరుగైన ఆదాయం సమకూరుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే ఆడబిడ్డలకు శుభవార్త చెబుతామని, ఉచిత బస్సు ప్రయాణానికి మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. గతంలో రవాణా శాఖ మంత్రిగా ఉన్నవారు చేసిందేమీ లేదన్నారు. మచిలీపట్నం ఆర్టీసీ డిపోలో మురుగు నీరు చేరి అవస్థలు పడుతున్నారు. కనీస సదుపాయాలు కూడా లేక ప్రజలు బస్ ప్రయాణమంటేనే భయపడుతున్నారు. ఇప్పటికీ వర్షం వస్తే రోడ్లపై ఉండాల్సిన మురుగు మొత్తం బస్టాండుకు చేరుతోంది. గత ప్రభుత్వ పాపాల నుండి మచిలీపట్నాన్ని కాపాడుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాననని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

# సాగులోకి 30 లక్షల హెక్టార్ల బీడు భూములు

- ప్రతీ గ్రామంలోనూ ప్రకృతి వ్యవసాయం
- పార్లమెంట్ నియోజకవర్గపరిధిలో 10 వేల ఎకరాల్లో సాగు
- ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు అయిదు రెట్ల ఆదాయం
- రసాయన వ్యవసాయం వల్ల నష్టాలు
- వ్యవసాయ శాఖ, ఏపీసీఎన్ఎఫ్‌లు సమన్వయంతో పని చేయాలి : బుడితి రాజశేఖర్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలోని 30 లక్షల హెక్టర్ల బీడు భూములను సాగులోకి తీసుకురావాలని వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, రైతు సాధికార సంస్థ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయకుమార్ కోరారు. వ్యవసాయ శాఖ, ఏపీసీఎన్ఎఫ్ లు సమన్వయంతో పనిచేసి, దీనిని సాధించాలన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు విస్తరించి ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో పది వేల ఎకరాలను ప్రకృతి వ్యవసాయం లోకి తీసుకు రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశించినట్లు వారు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో అనుసరిస్తున్న ఉత్తమ వ్యవసాయ పద్ధతులను సంప్రదాయ వ్యవసాయంలో సమీకృతం చేసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ రెండు రోజుల వర్క్ షాప్ ను ఏర్పాటు చేసింది. గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జిల్లా వ్యవసాయ అధికారులు, ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు ప్రకృతి వ్యవసాయం వైపు చూస్తున్నాయని, వాతావరణంలో వచ్చే విపరీత మార్పులను అధిగమించాలంటే ప్రకృతి వ్యవసాయమే శరణ్యమని సూచించారు.

రసాయన వ్యవసాయం వల్ల రైతులకు ఆదాయం రాకపోగా, సన్న, చిన్నకారు రైతులు ఆత్మహత్యలకు గురి అవుతున్నారని గుర్తు చేశారు. మన రాష్ట్రంలో 30 లక్షల హెక్టార్ల బీడు భూములు ఉన్నాయని, రాబోయే అయిదు సంవత్సరాలలో బీడు భూములన్నింటినీ సాగులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతుల ఆదాయం, ఆనందంతో పాటు, ప్రజల ఆరోగ్యం, భూమాత సంరక్షణ ప్రకృతి వ్యవసాయం మీదనే ఆధారపడి ఉందని అన్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు అయిదు రెట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అన్నారు.

అదే లక్ష్యంగా ముందుకు నడవాలని సూచించారు. రైతు సాధికార సంస్థ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి. రామారావు మాట్లాడుతూ 45 దేశాల నుంచి రాష్ట్రానికి వచ్చిన ప్రతినిధుల బృందాలు ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించి అధ్యయనం చేసాయని, సమీప భవిష్యత్ లో 4 దేశాలకు మన రాష్ట్రంనుంచి కమ్యూనిటి రిసోర్స్ పర్సన్ లు వెళ్ళి ప్రకృతి వ్యవసాయ పునాదులు వేస్తారని చెప్పారు. ఈ రెండు రోజులు జరిగే కార్యక్రమములో అన్ని విషయాలను చర్చించి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శామ్యూల్ ఆనంద్, సలహాదారులు రాయుడు, మురళీధర్ , ఛీఫ్ టెక్నాలజీ ఇన్నోవేటివ్ ఆఫీసర్ శ్రీ లక్ష్మా నాయక్, 26 జిల్లా నుంచి జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ లు పాల్గొన్నారు.

## సిఎస్‌తో భేటీ అయిన భారత నావికాదళ వైస్ అడ్మిరల్ ఎవై సర్దేశాయి



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: భారత నావికాదళ ప్రధాన కేంద్రం న్యూఢిల్లీ వైస్ అడ్మిరల్ ఎవై సర్దేశాయి ( )శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు రాష్ట్రంలో నావికాదళ కార్యకలాపాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో రియర్ అడ్మిరల్ గిరిష్ కె.గార్గ్(విఎస్ఎం),రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దుతాం

- యుద్ధప్రాతిపదికన ఏన్కూరు లింక్ కెనాల్ పనులు
- రాబోయే కొద్ది రోజుల్లో రూ. లక్షన్నర నుండి రెండు లక్షల వరకు రుణమాఫీ
- తెల్ల రేషన్ కార్డ్, ఆరోగ్యశ్రీ కార్డ్ విడివిడిగా అందజేయుటకు నిర్ణయం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం, సూర్య ప్రతినిధి ఆగస్టు 9: యుద్ధప్రాతిపదికన ఏన్కూరు లింక్ కెనాల్ పనులు చేపడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు సంబంధించి లింక్ కెనాల్ నిర్మాణ పనులను ఏన్కూరు వద్ద మంత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జలయజ్ఞం లో భాగంగా ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2400 కోట్లతో 3.75 లక్షల ఎకరాల ఆయకట్టు కొరకు రాజీవ్ ఇందిరా సాగర్ ప్రాజెక్టు రూపకల్పన చేసిందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అధికారం లోకి వచ్చిన ప్రభుత్వం రీడిజైన్ పేరుతో సీతారామ ప్రాజెక్టు గా పేరు మార్చి, 2.75 లక్షల ఆయకట్టు చూపెట్టి రూ. 18 వేల కోట్ల అంచనా ఖర్చు పెంచిందని తెలిపారు. అప్పటికే ప్రాజెక్టు కొరకు అప్పటి ప్రభుత్వం రూ. 1000 కోట్లకు పైగా ఖర్చుపెట్టిన తర్వాత, గత ప్రభుత్వం రీడిజైన్ చేసి రూ. 8000 కోట్లు ఖర్చుపెట్టిందని, పనులు సవ్యంగా చేపట్టక, ప్రజాధనం దుర్వినియోగం చేసిందని మంత్రి అన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్ది, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు, రైతులకు ప్రయోజనం చేకూరేలా ప్రస్తుత ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఇందులో భాగంగా సుమారు 8.7 కి.మీ. లింక్ కెనాల్, 16 వేల క్యూసెక్కుల డిశ్చార్జ్ తో, ఎన్ఎస్పీ పాత ఆయకట్టు 1.35 లక్షల ఏకరాలతోపాటు, వైరా, లంకాసాగర్ మీడియం ప్రాజెక్టులు, తెలంగాణ లోని 15 మండలాల్లో ఉన్న మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ ల స్థిరీకరణ కు లింక్ కెనాల్ నిర్మాణం చేపట్టామన్నారు. రాబోయే కొద్దీ రోజుల్లో పనులు పూర్తయి, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకొనున్నామని ఆయన తెలిపారు. గ్యాస్ లైన్ షిఫ్టింగ్, మరికొన్ని అడ్డంకులు అధిగమించి, మొదటి విడతగా గోదావరి నీటిని ఎన్ఎస్పీ ఆయకట్టు 1.75 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించడానికి వేగంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం రైతుపక్షపాతి అని మంత్రి అన్నారు. ఇప్పటికే ఒక రూపాయి నుండి లక్షన్నర రూపాయల వరకు అమలుచేశామన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో రూ. లక్షన్నర నుండి రెండు లక్షల వరకు రుణమాఫీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. మొదటి విడతగా రూ. 22500 కోట్లతో 4.50 లక్షల ఇండ్లు, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున రాబోయే కొద్ది రోజుల్లో ముగ్గులు వేయనున్నట్లు ఆయన అన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లని యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి అర్హులకు అందజేస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డుల కోసం గడచిన 10 సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డ్, ఆరోగ్యశ్రీ కార్డ్ విడివిడిగా అందజేయుటకు నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ దిశగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన దామోదర రాజ నర్సింహ, తాను సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేసిందని, త్వరలో అర్హులకు రేషన్ కార్డులు అందజేస్తామని అన్నారు. ధరణి తో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మోక్షం కల్పిస్తామని, దేశంలో ఎక్కడా లేని విధంగా అద్భుత రెవెన్యూ చట్టం తీసుకొస్తామని అన్నారు. నాలుగు గోడల మధ్య, నలుగురితో కాకుండా, ప్రజల ముందు చట్టం పెట్టి, ఈ నెల 2 నుండి 23 వరకు సవరణలు, సలహాలు, మార్పులు చేర్పులు కావాలనుకుంటే ఎవరు ఇచ్చిన మంచి సలహాలు చిత్తశుద్ధి తో ప్రజల, భూములున్న రైతుల కోసం స్వీకరిస్తామని అన్నారు. ఒక రోల్ మోడల్ చట్టాన్ని రూపకల్పన చేస్తామన్నారు.

## న్యాయం, చట్టాల అభివృద్ధిలో జస్టిస్ యు.దుర్గాప్రసాద్ రావు సేవలు ప్రశంసనీయం

**రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్**

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో న్యాయం, చట్టాల అభివృద్ధిలో జిస్టిస్ యు.దుర్గాప్రసాద్ రావు సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అభినందించారు. పలు కేసుల్లో వారు వెలువరించిన తీర్పులు భవిష్యత్ తరాల న్యాయవాదులకు మార్గదర్శంగా ఉంటాయని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా సేవలు అందిస్తున్న జస్టిస్ యు.దుర్గా ప్రసాద రావు ఈ నెల 11 వ తేదీన పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గా ప్రసాద్ రావు సేవలను ప్రత్యేకంగా కొనియాడారు.సివిల్,క్రిమినల్, కాన్సిట్యూషనల్ మరియు ట్యాక్సేషన్ లాకు సంబందించి దాదావు 16 వేల కేసులను పైగా వీరు పరిష్కరించారని అభినందించారు.న్యాయ వ్యవస్థపై వారికి ఉన్న అపార పరిజ్ఞానం,అనుభవం రాష్ట్రంలో న్యాయం,చట్టాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడిందని, పలు కేసుల్లో వారు వెలువరించిన తీర్పులు భవిష్యత్ తరాల న్యాయవాదులకు మార్గదర్శంగా ఉంటాయన్నారు.

న్యాయవాదుల కుటుంబంలో 1962 ఆగస్టు 12 న జన్మించిన జస్టిస్ యు.దుర్గా ప్రసాద్ రావు తల్లి,తండ్రి వైపు తాతలు మరియు వారి మామగారు కూడా న్యాయవాదులు కాడవడం వల్ల వీరు కూడా న్యాయవాద వృత్తినే చేపట్టడానికి అభిరుచి చూపడం జరిగిందన్నారు. లా లో గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన తదుపరి 1986 లో తల్లి వైపు తాతగారి ఆఫీసులో న్యాయవాద వృత్తిని ప్రారంభించి, వారి మార్గదర్శకంలో న్యాయవాద వృత్తిలో మంచి నైపుణ్యాన్ని సాధధించారన్నారు. పార్వతీపురం,బొబ్బిలి, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాల్లో విస్తృత స్థాయిలో న్యాయవాద వృత్తిని వీరు నిర్వహించడం జరిగిందన్నారు.1998 లో డైరెక్టు రిక్రూట్మెంట్ ద్వారా అదనపు జిల్లా జడ్జిగా నియామకంతో న్యాయమూర్తి గా క్యారీర్ ను వీరు ప్రారంభించారన్నారు.2013 అక్టోబరులో బెంచ్ న్యాయమూర్తిగా పదోన్నతి పొందే ముందు 15 సంవత్సరాల పాటు న్యాయాధికారి వృత్తిలో మీరు ప్రిన్సిఫల్ డిస్ట్రిక్టు జడ్జిగా, ఏపీ జుడిషియల్ అకాడమీ అదనపు డైరెక్టరుగా, జ్యుడిషియల్ రిజిస్ట్రారుగా మరియు సెంట్రల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గా పలు హోదాల్లో పనిచేసి ఆ స్థానాలకు వన్నె తెచ్చారన్నారు.న్యాయ వృత్తిలో వీరికున్న అభిరుచి మేరకు రాజ్యాంగ న్యాయశాస్త్రం,నేర శిక్షా స్మృతిలో వీరు పట్టభద్రులు అయ్యారన్నారు.ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మెన్ గా 2024 జూన్ నుండి బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో నిర్వహించిన నేషనల్ లోక్ అధాలత్ లో దాదావు 20,173 పెండింగ్ కేసులను, 5,695 ప్రిలిటిగేషన్ కేసులను పరిష్కరించారని అన్నారు.హైకోర్టు లీగల్ కమిటీ చైర్మన్ గా పనిచేస్తున్నప్పుడు హైకోర్టులో పెండింగ్లో ఉన్న వందలాది లీగల్ కేసులను పరిష్కరించారన్నారు. న్యాయపరంగానే కాకుండా పరిపాలనా పరంగా కూడా వీరు ఎనలేని సేవలు అందించి రాష్ట్రంలో న్యాయ నిర్వహణను మెరుగు పర్చేందుకు ఎంతగానో దోహద పడ్డారన్నారు.న్యాయ,చట్ట పరమైన అవగాహన పెంచడంలో ఎంతో అభిరుచి ఉన్న వీరు జ్యుడీషియల్ అకాడమేలో శిక్షణ పొందుతున్న వారితో నిత్యమూ ఇంటర్యాక్టు అవుతూ వారిలో లీగ్ అవేర్నెస్ ను పెంచుతుండేవారని అభినందించారు.న్యాయ వ్యవస్థలో ఎంతో అనుభవం ఉన్న వీరు పదవీ విరమణ చేస్తూ మన అందరికీ దూరం కావడం ఎంతో బాధగా ఉందన్నారు.పదవీ విరమణ చేస్తున్నపటికీ సమాజానికి అవసరమైన న్యాయ సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

పదవీ విరమణ చేస్తున్న న్యాయమూర్తి జస్టిస్ యు. దుర్గాప్రసాద్ రావు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల పాటు న్యాయ సేవలు అందజేసేందుకు తనకు అవకాశం ఇచ్చిన న్యాయ దేవతకు శిరస్సు వంచి ప్రణామాలు చేస్తున్నానన్నారు. నిరుపేదలకు, నిరాధారులకు నిష్పక్షపాతంగా న్యాయ సేవలు అందజేయడం అనేది న్యాయ స్థానాల ముఖ్యమైన విధి అని, అలా వ్యవరించినవుడే కోర్టుల ఘనత పెరుగుతుందని, న్యాయ వ్యవస్థలో పనిచేసే వారికి కూడా సముచితమైన గౌరవం దక్కుతుందన్నారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జర్మన్ దళాలు లండల్ సిటీపై దాడిచేసి పలు కట్టడాలను నాశనం చేసినప్పుడు అప్పటి ప్రధాని విన్ స్టన్ చర్చిల్ మాట్లాడుతూ న్యాయ స్థానాలు సక్రమంగా పనిచేస్తున్నాయా? లేదా? అని ప్రశ్నిస్తూ న్యాయస్థానాలు సక్రమంగా పనిచేస్తూ న్యాయాన్ని అందరికీ నిష్పక్షపాతంగా అందజేసినప్పుడు ఎటు వంటి తప్పుతూ జరుగదన్నారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో ప్రజలచేత



ఎన్నుకోవడిన ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసం ఉన్నంత వరకూ, న్యాయ వ్యవస్థను, ఇతర సంస్థలను చక్కగా నడువుకుంటూ దేశ ప్రజలతో పాటు బాధితులు అందరీ న్యాయం, స్వేచ్ఛా, స్వాంత్ర్యాలను నిష్పక్షపాతంగా అందచేసే అవకాశం ఉంటుందని, ధ్వంశమైన కట్టడాలను పునరుద్దరించు కోవచ్చని అన్నట్లు ఆయన తెలిపారన్నారు.వీరి మాటల ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయ స్థానాలకు, న్యాయ మూర్తులకు ఉన్న ఘన కీర్తిని తెలువుతున్నాయని,అటు వంటి ఘన కీర్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత న్యాయ వ్యవస్థలో భాగమైన మనందరిపై ఉందని ఆయన తెలిపారు.

నేను ఈ స్థాయిలో ఉండేందుకు, నిష్పక్ష పాతంగా న్యాయ సేవలు అందజేసేందుకు ఎంతో మంది సహకరించాలని, వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెవుతున్నానన్నారు. ఆడ్వొకేట్ జనరల్ దమ్మలపాటి శ్రీనివాస్, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం, ఎపి హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి మరియు అడిషనల్ సొలిసిటర్ జనరల్ పి.నరసింహ శర్మ తదితరులు మాట్లాడుతూ జస్టిస్ యు. దుర్గాప్రసాద్ రావు న్యాయ వ్యవస్థకు మంచి సేవలు అందించారని కొనియాడారు.అత్యంత నిరాడంబరంగా జరిగిన ఈవీడ్కోలు కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయ మూర్తులు, అదనపు అడ్వకేట్ జనరల్ సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిష్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, పలువురు ఇతర రిజిష్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నాడు స్నేహితుడు.. నేడు సైనికుడు

- నాడు చంద్రబాబుకు తోడుగా శివ ప్రసాద్
- నేడు చంద్రబాబు అడుగు జాడల్లో నరసింహ ప్రసాద్
- టిడిపికి నమ్మిన బంటుగా మారిన పంతగాని
- చంద్ర బాబు మాటే తన బాట అంటున్న సాంస్కృతిక విభాగం అధ్యక్షులు



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్; కొన్ని పార్టీలలో అత్యంత నమ్మదగ్గ వ్యక్తులు కొందరు ఉంటారు. ప్రస్తుత పరిస్థితుల్లో స్వార్ధ రాజకీయాలు రాజ్యమేలుతున్న తరుణంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వైపు చూడడం, అవకాశం వస్తే అన్నం పెట్టిన వారిని నోటికొచ్చినట్టు తిట్టడం ప్రస్తుత రాజకీయాలలో ఫ్యాషన్ అయిపోయింది. అయితే కొంతమంది మాత్రం తమకు అవకాశం ఇచ్చి ఆదరించిన పార్టీలను ఎన్ని కష్టనష్టాలు వచ్చినా ఓర్చుకుని పార్టీ నిర్ణయానికి, ఆదేశాలకి కట్టుబడి ఉంటారు. అలాంటి వ్యక్తులలో ఒకప్పుడు చంద్రబాబు స్నేహితుడు చిత్తూరు మాజీ ఎంపీ, సినీ నటుడు దివంగత డాక్టర్ ఎన్ శివప్రసాద్ ఒకరు. చంద్రబాబుకు అత్యంత ప్రియ మిత్రుడు గా పేరు పొందడంతో పాటు రాజకీయాలలోనూ చంద్రబాబు ఏమి చేసినా అందుకు అండగా నిలిచే నాయకునిగా శివప్రసాద్ కు పేరు ఉంది. ముఖ్యంగా టిడిపి పార్టీకి సంబంధించి జరిగే కార్యక్రమాలలోనూ, చంద్రబాబు ఆశయాలకు, ఆదర్శాలకు అనుగుణంగా ఢిల్లీ స్థాయిలో వినూత్న పద్ధతిలో గళం విప్పిన ఘనత డాక్టర్ ఎన్. శివప్రసాద్ ధి. అయితే ఆయన మరణించడం తో అదే కుటుంబానికి చెందిన ఆయన మేనల్లుడు, ప్రస్తుత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ మామ అడుగుజాడల్లోనే నడుస్తూ మామ చంద్రబాబుకు తోడుగా ఉంటే అల్లుడు మాత్రం చంద్రబాబు సైనికుడిగా పనిచేస్తూ టిడిపికి అత్యంత నమ్మిన బంటుగా తయారయ్యారు. అది ఎంతలా అంటే వైసిపి అధికారంలో ఉన్న సమయంలో విమర్శించేందుకు కూడా కొందరు భయపడే తరుణంలో ఈయన వినూత్న వేషధారణలతో వైసిపి వైఫల్యాలను ఎండగట్టిన విధానం చూసి రాష్ట్రవ్యాప్తంగా ఆయనకు ప్రత్యేక అభిమానులు ఏర్పడే అంతగా తెలుగుదేశం కోసం పనిచేశారు. అయితే 2019 ఎన్నికల్లో రైల్వే కోడూరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేయడం వైసిపి గాలి జోరుగా వీచడంతో ఓటమిపాలవడం జరిగింది. అయితే ఓటమిపాలైన 2019 నుండి 2024 వరకు నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నెలకొల్పుతూ టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. కానీ 2024లో కూటమి పార్టీలు పొత్తులో భాగంగా రైల్వే కోడూరు నియోజకవర్గం ను జనసేనకు కేటాయించడం, జనసేన అభ్యర్థి బరిలోకి దిగడంతో పంతగాని నరసింహ ప్రసాద్ పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తూ జనసేన పార్టీ అభ్యర్థి గెలువు కోసం కృషి చేశారు. మరి నాడు శివప్రసాద్ చంద్రబాబుకు తోడుగా ఉంటే నేడు ఆయన మేనల్లుడు నరసింహ ప్రసాద్ అదే చంద్రబాబు నాయుడుకి నమ్మిన బంటుగా, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, చంద్రబాబు కోసం ఒక సైనికుడిగా పనిచేస్తున్నారు. మరి పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ తన భవిష్యత్తు కంటే చంద్రబాబు మాటకే విలువ నిచ్చే పంతగాని లాంటి పార్టీ ని నమ్మిన నాయకులకు పార్టీ కూడా అదేవిధంగా అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికే పంతగాని అంటే టిడిపి అధ్యక్షులు చంద్రబాబుకు, యువనేత నారా లోకేష్ కు అత్యంత సన్నిహితుడు అనే పేరు ఉంది. అలాగే ఆయన సామర్థ్యాన్ని గుర్తించి ఏకంగా రాష్ట్రస్థాయి పదవినే కట్టబెట్టారంటే ఆయన సత్తా ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మరి ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, రైల్వే కోడూరులో టికెట్ కోల్పోయి ఉండడం, పార్టీ కోసం కష్టపడుతుండడం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసిపికి దీటుగా ఎదుర్కొన్న చర్మిష్మా పంతగానికి ఉండడంతో ఆయనకు ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తే రాబోయే ఎన్నికల్లో కూడా పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా మంచి నాయకుడు పనిచేసే అవకాశం కల్పించిన ఘనత అధినేతలకే దక్కుతుంది.





**పార్టీ కోసం ఎందాకైనా...**

తెలుగుదేశం పార్టీ కోసం ఎందాకైనా, ఎన్ని సమస్యలు ఎదుర్కొనేందుకైనా పంతగాని నరసింహ ప్రసాద్ సిద్ధం అంటున్నారు. వైసీపీ ప్రభుత్వంలో నోరు ఎత్తే ఎందుకు కూడా చాలామంది నాయకులు భయపడిన పరిస్థితి. మరి అలాంటి పరిస్థితుల్లో కూడా జగన్మోహన్ రెడ్డిని విమర్శించిన వాళ్లలో సబ్జెక్ట్ పరంగాను, ప్రజల్లోకి సమస్యలు తీసుకు వెళ్ళే విషయంలోనూ, వివిధ కార్యక్రమాల ద్వారా, వినూత్న వేషధారణ ద్వారా వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన ఘనత పంతగానికే దక్కుతుంది. అది ఎంతలా అంటే ఒకానొక సమయంలో సాక్షాత్తు చంద్రబాబు నాయుడు ఆయన చేస్తున్న కార్యక్రమాలు చూసి అభినందించే అంతగా. దీనికి తోడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన చేసే కార్యక్రమాలను అడ్డుకునేందుకు దాడులు చేసిన సందర్భాలు కోకొల్లలు. మరి పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ, చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న పంత గాని ఇలాంటి నాయకులకు సముచిత స్థానం కల్పిస్తే రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీకి కూడా ప్రజలలో మరింత గుర్తింపు వచ్చే అవకాశం ఉందని, కార్యకర్తల పార్టీగా పేరుపొందిన తెలుగుదేశం పార్టీలో నిజమైన కార్యకర్తగా పనిచేస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న నరసింహ ప్రసాద్ లాంటి నాయకులకు అండగా నిలిస్తే అద్భుతాలు సాధించే అవకాశాలు ఎంతైనా ఉన్నాయి.

**చంద్రబాబు మాటే నా బాట..**

చంద్రబాబు మాటే తన బాటని, ఆయన ఏది చెబితే అది చేసేందుకు సిద్ధమని, పార్టీకి మంచి చేసేందుకు, చంద్రబాబు, లోకేష్ అడుగుజాడల్లో నడిచేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, అనేక సంవత్సరాలుగా పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు కుటుంబానికి తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధముందని, నేను చంద్రబాబు నాయుడిని పార్టీ అధ్యక్షులుగా కాకుండా తమ సొంత కుటుంబ సభ్యుడిగా, కుటుంబ పెద్దగా భావిస్తామని, అందుకే చంద్రబాబు నాయుడు పై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే వారికి బుద్ధి చెప్పే వరకు నిద్రపోయే పరిస్థితి లేదని, ఇంత వయసులో కూడా నిరంతరం పార్టీని అధికారంలో తీసుకొచ్చేందుకు చంద్రబాబు కష్టపడ్డ తీరు చూస్తే తన లాంటివారు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మరింతగా కష్టపడవలసిన పరిస్థితి ఏర్పడిందని, అందుకే తమ కుటుంబ పెద్ద ఏది చెబితే అది చేసేందుకు తాను సిద్ధమని, అందుకే చంద్రన్న మాటే తన బాట అని టిడిపి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహా ప్రసాద్ తెలియజేశారు.

# అంతరిక్షంలో చిక్కుకున్న వ్యోమగాములు

## సునీతా విలియమ్స్ రాక మరింత ఆలస్యం

## వచ్చే ఏడాదికి వచ్చే ఆస్కారముందన్న నాసా



సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ అంతరిక్షం నుండి తిరిగి ఎప్పుడు వస్తారని చూసే వారి సంఖ్య పెరుగుతోంది. అయితే నాసా ఇచ్చిన సమాచారం పెద్ద షాక్ కలిగించింది. వారిద్దరూ జూన్ 5న బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్‌తో 13 రోజుల అంతరిక్ష యాత్రకు వెళ్లారు. కానీ 2 నెలల తర్వాత కూడా వారు తిరిగి రాలేదు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుండి ఇద్దరు వ్యోమగాములను తిరిగి తీసుకురావడానికి స్టార్‌లైనర్ కాకుండా ఇతర ఆప్షన్లను నాసా పరిశీలిస్తోంది. అందువల్ల, సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ల పునరాగమనం కోసం మరికొన్ని నెలలు వేచి ఉండాల్సిన పరిస్థితులు తలెత్తాయి. స్టార్‌లైనర్ వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్లను అంతరిక్షం నుండి తిరిగి తీసుకురావడానికి అన్ని ఆప్షన్లు పరిశీలిస్తున్నట్లు నాసా తెలిపింది. మరిన్ని వివరాలలోకి వెళితే...

భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్, వెటరన్ వ్యోమగామి బుచ్ విల్మోర్ జూన్ 5న ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి విజయవంతంగా బయలుదేరి జూన్ 22న షెడ్యూల్ ప్రకారం జూన్ 6న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. అయితే వారు ఇప్పటికే భూమికి తిరిగి వచ్చి ఉండాలి. కానీ కొన్ని సాంకేతిక కారణాల లోపంతో ల్యాండింగ్ ఆలస్యమైంది. ఈ సందర్భంలో, సునీత విలియమ్స్ ఎక్కువ రోజులు అంతరిక్షంలో ఉండటం వల్ల బరువు తగ్గడం, కండరాలు ఎముకల సాంద్రత తగ్గడం వంటి సమస్యలను ఎదుర్కోవచ్చు. అంతరిక్షంలో గురుత్వాకర్షణ సున్నాగా ఉంటుంది. దీంతో కండరాలకు ఎముకలకు బరువులు ఎత్తే పని ఉండదు. కాలక్రమేణా, కండరాల ఫైబర్స్ బలహీనపడతాయి. ఎముక కూడా బలహీనపడి విరిగిపోయే అవకాశం ఉంది. 8 రోజుల మిషన్ లో భాగంగా విల్ మోర్ తో కలిసి జూన్ 6న బోయింగ్ స్టార్ లైనర్ క్యాప్సుల్ లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన ఆమె తిరిగి భూమిపైకి రావడానికి మరో 8 నెలలు పట్టొచ్చని తెలుస్తోంది. రోజంతా అంతరిక్షంలో ఉండడం వల్ల కళ్లపై ఒత్తిడి పెరిగి చూపు మసకబారుతుందని, డబుల్ విజన్ కనిపిస్తోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

అవును సునీతా విలియమ్స్, విల్ మోర్ ల రాకపై నాసా తాజాగా ఓ అప్ డేట్ ఇచ్చింది. ఇందులో భాగంగా... బోయింగ్ స్టార్ లైనర్ తిరిగి భూమ్మీద ల్యాండ్ అయ్యేందుకు సురక్షితంగా లేకపోతే.. వారిని తీసుకొచ్చేందుకు ఎంచుకున్న ఆప్షన్స్ లో ఒకటి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఉందని తెలిపింది. అది కూడా స్పేస్ ఎక్స్ క్రూ డ్రాగన్ వ్యోమనౌకతో అని వెల్లడించింది. ఈ లెక్కన చూసుకుంటే... సునీతా విలియమ్స్, విల్ మోర్ లు మరో ఎనిమిది నెలల పాటు ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ లోనే ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయనే అనుకోవాలి. అయితే తాజాగా నాసా చెప్పిన స్పేస్ ఎక్స్ క్రూ మిషన్ లో ఇద్దరు వ్యోమగాములతో క్రూ డ్రాగన్ ను పంపించే అవకాశాలున్నాయి. అయితే... ఈ ప్రయోగం ఈ ఏడాది సెప్టెంబర్ లో ఉండొచ్చని అంటున్నారు. ఈ వ్యోమనౌకతోనే వచ్చే ఏడాది ఫిబ్రవరిలో సునీతా విలియమ్స్, విల్ మోర్ లను భూమీదకు తీసుకురావాలని భావిస్తున్నట్లు నాసా ప్రకటన ద్వారా అర్థమవుతుంది! ఇదే సమయంలో ప్రస్తుతం వ్యోమగాములు అంతరిక్ష కేంద్రంలో సురక్షితంగానే ఉన్నారని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు ఉన్నాయని నాసా తెలిపింది. కాగా... 8 రోజుల మిషన్ లో భాగంగా జూన్ 6న బోయింగ్ స్టార్ లైనర్ క్యాప్సుల్ లో ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ కు వెళ్లిన సునీతా, విల్ మోర్ లు వాస్తవానికి జూన్ 14నే భూమికి తిరుగుపయనం కావాల్సిన సంగతి తెలిసిందే. అయితే... వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సమస్యలు ఎదురయ్యాయి. దీంతో... గత రెండు నెలలుగా వీరిద్దరూ అక్కడే ఉండిపోయారు.

### రిటర్న్ ప్లాన్‌పై నాసా ఏం చెప్పిందంటే?



స్టార్లైనర్ వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్లను అంతరిక్షం నుంచి తిరిగి తీసుకురావడానికి అందుబాటులో ఉన్న అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని .. వివిధ రకాల ఎంపికలను పరిశీలిస్తున్నట్లు నాసా అర్ధరాత్రి తెలియజేసింది. మీడియాతో యుఎస్ అంతరిక్ష సంస్థ అధికారి ఒకరు మాట్లాడుతూ నాసా పరిగణించిన ఎంపికలలో ఒకటి ఫిబ్రవరి 2025 నాటికి వారిద్దరినీ అంతరిక్షం నుంచి తిరిగి తీసుకురావచ్చు. వాస్తవానికి ఈ ఎంపిక కనుక సక్సెస్ అయితే స్టార్లైనర్ని ఉపయోగించకుండా ఎలోన్ మస్క్ కు చెందిన స్పేస్‌ఎక్స్ ద్వారా వారిద్దరూ తిరిగి వస్తారని నాసా వెల్లడిస్తుంది.

కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ మేనేజర్ స్టీవ్ స్టిచ్ మాట్లాడుతూ స్టార్లైనర్ ద్వారా బుచ్, సునీతను తిరిగి తీసుకురావడం నాసా మొదటి ప్రాధాన్యత అని.. ఒకవేళ ఇది సాధ్యం కాకపోతే, మనకు అనేక ఇతర ఎంపికలు ఉన్నాయని చెప్పారు. అంతేకాదు స్టీవ్ స్టిచ్ ఇంకా మాట్లాడుతూ నాసా స్పేస్‌ఎక్స్తో కలిసి క్రూ 9ని అంతరిక్ష యాత్రకు పంపడానికి పని ప్రయత్నిస్తోందని.. కనుక అవసరమైతే, సునీతా విలియమ్స్.

### అంతరిక్షంలోఎక్కువ కాలం ఉండడం ప్రమాదకరం

నాసా సునీతా విలియమ్స్ , బుచ్ విల్మోర్ లు తిరిగి వచ్చే రిటర్న్ మిషన్ను 90 రోజులు వాయిదా వేసినప్పుడు.. ఇద్దరు వ్యోమగాములకు తగినంత రేషన్ ఉందని చెప్పింది. అందువల్ల అంతరిక్షంలో తినడానికి, త్రాగడానికి వారికి ఎటువంటి ఇబ్బంది ఉండదు.. ఇద్దరూ ఎక్కువ కాలం స్పేస్ స్టేషన్లో ఉండగలరని వెల్లడించింది. అయితే అంతరిక్షంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అంతరిక్షంలో రేడియేషన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇది వ్యోమగాముల శరీరానికి హాని చేస్తుంది. అంతరిక్షంలో గురుత్వాకర్షణ లేకపోవడం వల్ల, ముఖంలో వాపు, శరీరం దిగువ భాగంలో ద్రవం లేకపోవడం మొదలవుతుంది. అంతేకాదు ఎక్కువ రోజులు అంతరిక్షంలో గడపడం వల్ల కూడా శరీరంలో రక్తహీనత ఏర్పడుతుంది. అటువంటి పరిస్థితిలో ఫిబ్రవరి నాటికి సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్లను తిరిగి తీసుకురావాలనే ప్రణాళికను నిజంగా ఆమోదిస్తుందో లేదో చూడాలి? లేదా అది స్టార్లైనర్లోని అన్ని సాంకేతిక లోపాలను తొలగించి హ్యోమగాములు ఇద్దరూ త్వరగా తిరిగి రావడానికి మార్గం సుగమం చేస్తుందో కూడా చూడాల్సి ఉంది. సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ అంతరిక్షం నుండి తిరిగి ఎప్పుడు వస్తారని చూసే వారి సంఖ్య పెరుగుతోంది. అయితే నాసా ఇచ్చిన సమాచారం పెద్ద షాక్ కలిగించింది. వారిద్దరూ జూన్ 5న బోయింగ్కు చెందిన స్టార్లైనర్ స్పేస్క్రాఫ్ట్లో 13 రోజుల అంతరిక్ష యాత్రకు వెళ్లారు.. కానీ 2 నెలల తర్వాత కూడా వారు తిరిగి రాలేదు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుండి ఇద్దరు వ్యోమగాములను తిరిగి తీసుకురావడానికి స్టార్లైనర్ కాకుండా ఇతర ఆప్షన్లను నాసా పరిశీలిస్తోంది. అందువల్ల, సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ల పునరాగమనం కోసం మరికొన్ని నెలలు వేచి ఉండాల్సిన పరిస్థితులు తలెత్తాయి.

### రిటర్న్ ప్లాన్‌పై నాసా ఏం చెప్పింది?

స్టార్లైనర్ వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్లను అంతరిక్షం నుండి తిరిగి తీసుకురావడానికి అన్ని ఆప్షన్లు పరిశీలిస్తున్నట్లు నాసా అర్ధరాత్రి తెలియజేసింది. మీడియాతో మాట్లాడుతూ.. యుఎస్ అంతరిక్ష సంస్థ అధికారి ఒకరు మాట్లాడుతూ నాసా పరిగణించిన ఎంపికలలో ఒకటి ఫిబ్రవరి 2025 నాటికి వారిద్దరినీ అంతరిక్షం నుండి తిరిగి తీసుకురావచ్చు. స్టార్లైనర్ని ఉపయోగించకుండా ఎలోన్ మస్క్ స్పేస్ఎక్స్ ద్వారా వారిద్దరినీ తిరిగి తీసుకొచ్చేలా నాసా ప్లాన్ చేస్తుంది. కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ మేనేజర్ స్టీవ్ స్టిచ్ మాట్లాడుతూ.. స్టార్లైనర్ ద్వారా బుచ్, సునీతను తిరిగి తీసుకురావడం నాసా ఫస్ట్ ఆప్షన్. కానీ ఇది సాధ్యం కాకపోతే వేరే ఆప్షన్లు ఉన్నాయి.

### సునీతా విలియమ్స్ 2025లో తిరిగి వస్తారా?

అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా తన క్రూ–9 మిషన్ ప్రయోగం ఆలస్యం కానుందని ప్రకటించింది. ఇద్దరు వ్యోమగాములను తిరిగి భూమికి తీసుకురావడానికి నాసా చేసిన వ్యూహాన్ని నాసా అధికారి చెప్పారు. 2025 నాటికి సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్లను తిరిగి తీసుకురావడమే దీని ప్రధాన లక్ష్యం అని అతను చెప్పాడు. క్రూ 9 కోసం ఇద్దరు వ్యోమగాములను మాత్రమే ఇక్కడి నుండి పంపుతామని, సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ క్రూ 9లో భాగంగా అంతరిక్షంలోకి వెళ్తారని స్టీవ్ స్టిచ్ చెప్పారు. ఫిబ్రవరి 2025 నాటికి నలుగురు వ్యోమగాములను తిరిగి తీసుకువస్తారు. అయితే ఈ ప్లాన్ ను పరిశీలిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ మిషన్ ఈ నెలలో బయలుదేరాల్సి ఉంది, కానీ ఇప్పుడు అది సెప్టెంబర్ 25 వరకు వాయిదా పడింది. క్రూ 9 మిషన్ ద్వారా 4 వ్యోమగాములను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపనున్నారు. ఈ మిషన్ స్పేస్ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్, డ్రాగన్ స్పేస్క్రాఫ్ట్ ద్వారా ప్రయోగించబడుతుంది.



### 2 నెలలు అంతరిక్షంలో ఉన్న విలియమ్స్-విల్మోర్



సునీతా విలియమ్స్ , బుచ్ విల్మోర్ జూన్ 5 న బోయింగ్ స్టార్లైనర్ విమానంలో అంతరిక్షానికి చేరుకున్నారు. ఇద్దరూ జూన్ 13 న భూమికి తిరిగి రావాల్సి ఉంది. అయితే స్టార్లైనర్లో సాంకేతిక లోపం కారణంగా ఇది సాధ్యం కాలేదు. నాసా అధికారులు, ఇంజనీర్లు ఈ లోపాన్ని సరిదిద్దడానికి ప్రయత్నిస్తున్నారు. 2 నెలలు గడిచినప్పటికీ సునీత, బుచ్ తిరిగి రావడానికి తేదీని నిర్ణయించలేదు.







### స్టార్‌లైనర్‌లో సాంకేతిక లోపం కారణం



సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ జూన్ 5 న బోయింగ్ స్టార్లైనర్ విమానంలో అంతరిక్షానికి చేరుకున్నారు. ఇద్దరూ జూన్ 13 న భూమికి తిరిగి రావాల్సి ఉంది. అయితే స్టార్లైనర్లో సాంకేతిక లోపం కారణంగా ఇది సాధ్యం కాలేదు. నాసా అధికారులు,ఇంజనీర్లు ఈ లోపాన్ని సరిదిద్దడానికి ప్రయత్నిస్తున్నారు. 2 నెలలు గడిచినప్పటికీ సునీత, బుచ్ తిరిగి రావడానికి తేదీని నిర్ణయించలేదు. నాసా సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ రిటర్న్ మిషన్ను 90 రోజులు వాయిదా వేసింది. ఈ సమయంలో ఇద్దరు వ్యోమగాములకు తగినంత రేషన్ ఉందని చెప్పింది. అంతరిక్షంలో తినడానికి, త్రాగడానికి వారికి ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఇద్దరూ ఎక్కువ కాలం స్పేస్ స్టేషన్లో ఉండగలరు. అయితే అంతరిక్షంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అంతరిక్షంలో రేడియేషన్ ప్రమాదం ఎక్కువగా ఉంది. ఇది వ్యోమగాముల శరీరానికి హాని చేస్తుంది. అంతరిక్షంలో గురుత్వాకర్షణ లేకపోవడం వల్ల ముఖంలో వాపు, శరీరం దిగువ భాగంలో ద్రవం లేకపోవడం మొదలవుతుంది. అంతే కాకుండా ఎక్కువ రోజులు అంతరిక్షంలో గడపడం వల్ల కూడా శరీరంలో రక్తహీనత ఏర్పడుతుంది.



## హాకీ ప్లేయర్ వివేక్ సాగర్‌కు బంపర్ ఆఫర్.. రూ.కోటి నజరానా, డీఎస్పీ ఉద్యోగం

పారిస్ ఒలింపిక్స్లో భారత హాకీ జట్టు కాంస్య పతకం సాధించిన విషయం తెలిసిందే. గురువారం జరిగిన కాంస్య పతక పోరులో 2-1తో స్పెయిన్పై గెలుపొందింది. కాగా ఈ జట్టులో భాగమైన హాకీ ప్లేయర్ వివేక్ సాగర్ ప్రసాద్ మధ్యప్రదేశ్కు చెందిన ప్లేయర్ కావడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం అతడికి భారీ నజరానా ప్రకటించింది.
ఈ మేరకు మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ శుక్రవారం వివేక్తో ఫోన్లో మాట్లాడారు. దేశానికి పతకం తెచ్చినందుకు రాష్ట్ర ప్రజల తరవున అభినందనలు తెలిపారు. ప్రభుత్వం తరవున రూ.కోటి రివార్డుతో పాటు డీఎస్పీగా ఉద్యోగం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. 52ఏళ్ల తర్వాత తొలిసారిగా భారత్ స్పెయిన్ను 2-1తో ఓడించి ఒలింపిక్స్లో వరుసగా రెండో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. దీంతో ప్లేయర్లకు హాకీ ఇండియా రివార్డు ప్రకటించింది. ఆటగాళ్లలో ఒక్కొక్కరికి రూ.15 లక్షలు, సహాయక సిబ్బందికి రూ.7.5 లక్షల చొప్పున నజరానా అందించనుంది.
ఈ మేరకు హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కీ ప్రకటన విడుదల చేశారు. మరోవైపు, ఒడిశా సీఎం మాంఝీ సైతం హాకీ ప్లేయర్లకు రివార్డు ప్రకటించారు. తమ రాష్ట్రం తరవున ఆటగాళ్లకు రూ. 15 లక్షలు, సహాయక సిబ్బందికి రూ.10 లక్షలు చొప్పున ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అలాగే, ఒడిశాకు చెందిన అమిత్ రోహిదాస్కు రూ.4 కోట్ల రివార్డును ఇస్తున్నట్లు తెలిపారు

# నీరజ్‌తో పోటీ ఆస్వాదిస్తా..

## రెండు దేశాల్లో యువతకు ఎంతో స్ఫూర్తి : అర్షద్ నదీమ్




భారత స్టార్ జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రాపై ఒలింపిక్ స్వర్ణ పతక విజేత అర్షద్ నదీమ్ ప్రశంసలు కురిపించాడు. నీరజ్తో పోటీ ఎప్పుడూ బాగుంటుందన్నాడు. పారిస్ ఒలింపిక్స్ (2024) జావెలిన్ త్రో ఈవెంట్లో హాట్ ఫేవరెట్లు నీరజ్ చోప్రా, అర్షద్ నదీమ్. గత టోక్యో ఒలింపిక్స్లో నీరజ్ స్వర్ణం సాధించడంతో ఈసారి అతడిపై భారీ అంచనాలే వచ్చాయి. అయితే, పాక్ అథ్లెట్ నదీమ్ ఏకంగా 92.97 మీటర్లు బల్లెం విసిరి ఒలింపిక్ రికార్డుతోపాటు గోల్డ్ను దక్కించుకున్నాడు. నీరజ్ చోప్రా (89.45 మీటర్లు) రజతంతో సరిపెట్టుకొన్నాడు. నీరజ్తో పోటీ పడటం ఎప్పుడూ బాగుంటుందని.. తాను ఆస్వాదిస్తానని పాక్ అథ్లెట్ అర్షద్ వ్యాఖ్యానించాడు. భారత్ - పాక్ల మధ్య పోరంటే క్రికెట్తోపాటు ఇతర క్రీడల్లోనూ అభిమానుల్లో ఆసక్తి కలుగుతుంది. మైదానంలోనే మేం తలపడతాం. ఒక్కసారి బయటకు వచ్చాక స్నేహితులమే. నీరజ్ చోప్రాతో ఇలాంటి వేదికలపై పోటీపడటం బాగుంటుంది. యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది. క్రీడాకారులుగా దాయాది దేశాల మధ్య స్నేహభావం కొనసాగేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాం. పాక్ ప్రజలకు కృఎతజ్ఞతలు చెబుతున్నా. నాపై నమ్మకం ఉంచి ప్రతి ఒక్కరూ ప్రార్థించారు. కొన్నేళ్లుగా నాకు మద్దతుగా నిలుస్తున్నారు.గాయం కారణంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నా. కోలుకొని వచ్చాక.. రిథమ్ కోసం తీవ్రంగా శ్రమించా. ఫిట్నెస్పై దృఎష్టిసారించా. రెండో ప్రయత్నంలో 92.97 మీటర్లు విసిరా. ఆ తర్వాత కూడా అంతకుమించి విసరగలననే ఆత్మవిశ్వాసంతో ఉన్నా. కానీ, స్వర్ణం గెలిచేందుకు ఈ ప్రదర్శన సరిపోతుందని భావించా. భవిష్యత్తులోనూ ఇదేతరహా ప్రదర్శన ఇచ్చేందుకు నిరంతరం కష్టపడతా. ఇప్పుడు దానికంటే ఎక్కువ దూరం విసిరేందుకు తప్పకుండా ప్రయత్నిస్తా అని తెలిపాడు.

**మొదట్లో క్రికెట్ ఆడా..:** ఆరంభంలో నేను క్రికెట్ ఆడా. టేబుల్ టెన్నిస్లోనూ ప్రవేశించా. అథ్లెటిక్స్ విభాగాల్లోనూ పాల్గొన్నా. జావెలిన్ త్రో తీసుకోవాలని నా కోచ్ సూచించారు. మంచి ఫిజిక్ ఉందనే కారణంతో ఆయన అలా చెప్పారు. దీంతో ఇటువైపు వచ్చా. ఇప్పటికీ నా టెక్నిక్ చాలామంది ఫాస్ట్బౌలర్ల మాదిరిగా ఉందని చెబుతుంటారు. నేను గ్రామీణప్రాంతం నుంచి వచ్చా. పతకం సాధించడం వెనుక మా ఊరి వారి పాత్ర ఎంతో ఉంది. అందుకే, వారిని ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ ఉంటా. ఈ స్థాయికి రావడానికి జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నా అని అర్షద్ తెలిపాడు.జావెలిన్త్రో ఈవెంట్లో స్వర్ణం గెలిచిన తర్వాత భారత అభిమానులతో కలిసి అర్షద్ నదీమ్ సంబరాలు చేసుకోవడం ఆకట్టుకుంది. ఈసందర్భంగా వారి నుంచి అర్షద్కు ప్రశంసలు అందాయి.
నీరజ్ చోప్రాతో స్నేహంగా ఉండటంతోపాటు గౌరవంగా ప్రవర్తించడంతో నదీమ్కు భారత్లోనూ ఫ్యాన్స్ ఉన్నారు.

## నీరజ్ తల్లి క్రీడా స్ఫూర్తిని కొనియాడిన మోడీ






ఒలింపిక్స్లో వరుసగా రెండోసారి భారత్కు పతకాన్ని సాధించిపెట్టిన ఈటెగాడు నీరజ్ చోప్రాకు ప్రధాని మోదీ ఫోన్ చేసి, అభినందనలు తెలిపారు. అతడి గాయం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే నీరజ్ తల్లి చూపిన క్రీడాస్ఫూర్తిని కొనియాడారు.మరోసారి ఈ దేశం గర్వపడేలా చేశావు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో కూడా ఎంతో నమ్మకంతో ప్రజలు నీ ఆటను వీక్షించారు అని మోదీ కొనియాడారు. అలాగే ఇటీవల మరోసారి బంగారు పతకం సాధించలేకపోయిందుకు నీరజ్ విచారం వ్యక్తంచేయగా.. గాయాలబారినపడినప్పటికీ, నిలకడగా ప్రదర్శన చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరింత శ్రమిస్తానని ఈసందర్భంగా నీరజ్ వెల్లడించారు.ఈ విజయంపై ఇదివరకు నీరజ్ తల్లి మాట్లాడిన సంగతి తెలిసిందే. నా కుమారుడు రజత పతకం సాధించడం ఆనందంగా ఉంది. గోల్డ్ మెడల్ కంటే కూడా ఎంతో విలువైంది. బంగారు పతకం సాధించిన క్రీడాకారుడు కూడా కుమారుడిలాంటివాడే. నీరజ్ ప్రదర్శనపై గర్వంగా ఉంది. ఇక్కడికి వచ్చాక.. అతడికి ఇష్టమైన ఆహారాన్ని వండిపెడతా అని వెల్లడించారు. ఈ ఈవెంట్లో స్వర్ణపతకం సొంతం చేసుకున్న పాకిస్థాన్ ఆటగాడు అర్షద్ నదీమ్ను ఆమె కుమారుడిగా సంబోధించడంపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఈ క్రీడాస్ఫూర్తినే మోదీ తాజాగా ప్రస్తావించారు. జావెలిన్ త్రో ఈవెంట్లో అర్షద్ 92 మీటర్ల మార్కు తాకగా.. నీరజ్ 89.45 మీటర్లు విసిరాడు. టోక్యో ఒలింపిక్స్లో మన స్టార్ పసిడి కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే.

## వినేశ్ రజతానికి అర్హురాలే





వినేశ్ ఫొగాట్ రజత పతకానికి అర్హురాలేనని.. కాస్ తీర్పు ఆమెకు అనుకూలంగా వస్తుందని ఆశిద్దామని దిగ్గజ క్రికెటర్ సచిన్ తెందూల్కర్ పేర్కొన్నారు. ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్కు చేరిన వినేశ్ ఫొగాట్.. అదనపు బరువు కారణంగా పతకానికి దూరమైన విషయం తెలిసిందే. దీనిపై కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ విచారణ జరపనున్న నేపథ్యంలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ స్పందించారు. వినేశ్ ఫొగాట్ రజత పతకానికి అర్హురాలేనన్నారు. అంపైర్ తీర్పునకు సమయం ఆసన్నమైందన్న ఆయన.. వినేశ్కు రజత పతకం వస్తుందని ఆశిద్దామంటూ ఎక్స్లో పోస్టు చేశారు.ప్రతి ఆటలోనూ నియమాలుంటాయి. వాటిని సందర్భోచితంగా చూడాల్సి ఉంటుంది. స్వచ్ఛమైన ఆటతీరుతో వినేశ్ ఫొగాట్ ఫైనల్కు అర్హత సాధించింది. ఫైనల్కు ముందు అదనపు బరువు కారణంగా అనర్హత వేసి రజత పతకానికి దూరమైంది. ఇందుకు సహేతుక కారణం కనిపించకపోవడంతోపాటు క్రీడా స్ఫూర్తి లోపించినట్లే అని సచిన్ ఎక్స్‌లో పేర్కొన్నారు.ఎవరైనా క్రీడాకారుడు తన ప్రతిభను మెరుగుపరచుకునేందుకు డ్రగ్స్ వంటి అనైతిక చర్యలకు పాల్పడి అనర్హతకు గురయ్యారంటే దాన్ని వేరేలా చూడాలి.
అటువంటి సమయంలో ఎటువంటి పతకం ఇవ్వకుండా చివరి స్థానంలో ఉంచడం సమర్థనీయమే. కానీ, వినేశ్ మాత్రం న్యాయంగా ఆడుతూ.. ప్రత్యర్థులను ఓడించి ఫైనల్కు చేరుకుంది. ఆమె కచ్చితంగా రజత పతకానికి అర్హురాలే. కాస్ తీర్పు కోసం మనందరం వేచి చూస్తున్న వేళ.. వినేశ్కు పతకం వస్తుందని ఆశిద్దాం అంటూ దిగ్గజ క్రికెటర్ ఆమెకు బాసటగా నిలిచారు.

## అనర్హతపై వినేశ్ అభ్యర్థనపై నేడు విచారణ



ఒలింపిక్స్ రెజ్లింగ్లో తనపై అనర్హతను సవాలు చేస్తూ వినేశ్ ఫొగాట్ చేసిన అభ్యర్థనపై తీర్పు మరింత ఆలస్యం కానుంది. వాస్తవానికి శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు (పారిస్ కాలమానం ప్రకారం ఉదయం 10 గంటలు) కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ దీనిపై విచారణ జరపాల్సి ఉంది. ఇప్పుడు అది సాయంత్రానికి వాయిదా పడింది.
పారిస్ కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు (భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5.30 గంటలకు) కాస్ దీన్ని విచారించనున్నట్లు తెలిసింది. వినేశ్ తరవున వాదించేందుకు భారత ఒలింపిక్ సంఘం.. ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వేతో పాటు విదుష్పత్ సింఘానియాను నియమించింది. వీరితో పాటు ఫ్రెంచ్ న్యాయవాదుల బృఎందం కూడా రెజ్లర్ తరవున వాదనలు వినిపించనుంది. దేశవాళీ రెజ్లింగ్ పోటీల కారణంగానే.. వినేశ్కు పతకం దూరం?: రెజ్లింగ్ కోచ్ కాస్ అధికారిక ప్రకటన..
దీనిపై కాస్ కూడా అధికారిక ప్రకటన చేసింది. ఒలింపిక్స్ క్రీడలు ముగిసే లోగా.. ఆర్బిట్రేషన్ దీనిపై తుది నిర్ణయం వెలువరించే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది. అనర్హతపై వినేశ్ ఫొగాట్ ఆగస్టు 7న కాస్ అడహాక్ డివిజన్కు దరఖాస్తు చేసుకుంది. ఫైనల్ మ్యాచ్కు ముందే దీనిపై ఆదేశాలివ్వాలని కోరింది. ఫైనల్లో పోటీ చేసేందుకు తనను అర్హురాలిగా ప్రకటించాలని అభ్యర్థించింది. కానీ, దీనిపై ఆమె ఎలాంటి అత్యవసర మధ్యంతర ఉపశమనాలు కోరలేదు. ఈ పిటిషన్పై కాస్ ఎంత వేగంగా ప్రక్రియ మొదలుపెట్టినా గంటలోపు నిర్ణయం చెప్పడం సాధ్యం కాదు. దీంతో తనకు సంయుక్తంగా రజత పతకం ఇవ్వాలని వినేశ్ మరో అభ్యర్థన చేసింది. దీన్ని మేం సోలో ఆర్బిట్రేటర్కు బదిలీ చేశాం. దీనిపై నేడు వాదనలు జరగనున్నాయి. ఒలింపిక్స్ ముగిసే లోగా నిర్ణయం వెలువరించే అవకాశం ఉంది అని కాస్ ప్రకటనలో పేర్కొంది.
ఇప్పటికే రెజ్లింగ్ ఫ్రీస్టైల్ 50 కేజీల విభాగం ఫైనల్ ముగిసింది. అదనపు బరువు కారణంగా అనర్హతకు గురైన వినేశ్ ఫొగాట్.. తనకు రజత పతకం ఇవ్వాలని అప్పీలులో కోరారు. ఒలింపిక్స్లో నిబంధనలను మార్చే అవకాశం లేదని యునైటెడ్ ప్రపంచ రెజ్లింగ్ (యూడబ్ల్యూడబ్ల్యూ) స్పష్టం చేసింది. ఒకవేళ ఆర్బిట్రేషన్ అనుమతిస్తే.. వినేశ్కు రజతం దక్కే అవకాశం లేకపోలేదు. కాస్ ఏ తీర్పు ఇస్తుందా అని భారత అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా.. అనర్హత నేపథ్యంలో ఇప్పటికే వినేశ్ రెజ్లింగ్కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే.

### ఆ పరాభవం పునరావృతం కాకుండా..

## ఆసీస్‌లో భారత్ డే/నైట్ ప్రాక్టీస్ మ్యాచ్!




నవంబర్ మూడో వారం నుంచి ఆస్ట్రేలియా పర్యటనకు భారత్ వెళ్లనుంది. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆసీస్తో ఐదు టెస్టుల సిరీస్లో టీమ్ఇండియా తలపడనుంది. ఇందులో ఒక డే/నైట్ మ్యాచ్ కూడా ఉంది. నాలుగేళ్ల కిందట అడిలైడ్ వేదికగా జరిగిన డే/నైట్ మ్యాచ్లో భారత్కు తీవ్ర పరాభవం ఎదురైంది. రెండో ఇన్నింగ్స్లో కేవలం 36 పరుగులకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. దీంతో మరోసారి అలాంటి పరిస్థితి ఎదురుకాకుండా.. రెండు రోజుల డే/నైట్ ప్రాక్టీస్ మ్యాచ్ను ఆడాలని నిర్ణయం తీసుకుంది. ఈమేరకు క్రికెట్ ఆస్ట్రేలియా షెడ్యూల్లోనూ చోటు కల్పించింది. అడిలైడ్ వేదికగా డిసెంబర్ 6 నుంచి 10వ తేదీ వరకు రెండో టెస్టు జరగనుంది. అంతకుముందే (నవంబర్ 30 -డిసెంబర్1) కాన్బెర్రాలో ఆసీస్ పీఎం జట్టుతో డే/నైట్ ప్రాక్టీస్ మ్యాచ్ను టీమ్ఇండియా ఆడనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్లో భాగంగా ఆసీస్తో ఐదు టెస్టుల్లో భారత్ విజయం సాధిస్తే ఫైనల్కు చేరుకోవడం పెద్ద కష్టమేం కాదు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో టీమ్ఇండియానే అగ్రస్థానంలో ఉంది. ప్రైమ్ మినిస్టర్ జట్టుతో భారత్ తలపడటం ఖాయం. ఈ మేరకు క్రికెట్ క్యాలెండర్లోనూ చోటు కల్పించాం అని క్రికెట్ ఆస్ట్రేలియా సీఈవో నిక్ హాక్లే వెల్లడించారు. మ్యాచులన్నీ భారత కాలమానం ప్రకారం..

**ఆస్ట్రేలియా - భారత్ టెస్టు సిరీస్ షెడ్యూల్..**

తొలి టెస్టు: పెర్త్ వేదికగా నవంబర్ 22-26 (ఉదయం 8 గంటలకు)
రెండో టెస్టు: అడిలైడ్ వేదికగా డిసెంబర్ 6-10 (ఉదయం 9.30 గంటలకు)
మూడో టెస్టు: బ్రిస్బేన్ వేదికగా డిసెంబర్ 14-18 (ఉదయం 5.30 గంటలకు)
నాలుగో టెస్టు: మెల్బోర్న్ వేదికగా డిసెంబర్ 26-30 (బాక్సింగ్ డే) (ఉదయం 5.30గంటలకు)
ఐదో టెస్టు: సిడ్నీ వేదికగా జనవరి 03-07 (ఉదయం 5.30 గంటలకు)

## నీరజ్ చోప్రా.. ఆ జాబితాలోకి స్వాగతం




పారిస్ ఒలింపిక్స్లో నీరజ్ చోప్రా రజత పతకం సాధించాడు. జావెలిన్ త్రో ఈవెంట్ ఫైనల్లో పాక్ అథ్లెట్ అర్షద్ నదీమ్ స్వర్ణం గెలుచుకోగా.. నీరజ్కు సిల్వర్ దక్కింది. దీంతో రెండు ఒలింపిక్ పతకాలను సాధించిన ఐదో భారత అథ్లెట్గా నీరజ్ చోప్రా ఘనత సాధించాడు. ఈ క్రమంలో స్టార్ షట్లర్ పీవీ సింధు ఆసక్తికర పోస్టు చేసింది. నీరజ్ చోప్రాకు స్వాగతం పలికింది. నీరజ్ చోప్రాకు స్వాగతం. ప్రత్యేకమైన క్లబ్లోకి చేరినందుకు శుభాకాంక్షలు. మీ ఈవెంట్లో మీకంటే మెరుగైన వ్యక్తి మరొకరు ఉండరు అని పీవీ సింధు పోస్టు చేసింది. ఇప్పటివరకు భారత్ తరవున రెండు ఒలింపిక్ పతకాలను సాధించినవారిలో.. నార్మన్ ప్రిట్చర్డ్, సుశీల్ కుమార్, పీవీ సింధు, మను బాకర్, నీరజ్ చోప్రా మాత్రమే ఉన్నారు. మను బాకర్ పారిస్ ఒలింపిక్స్లోనే రెండు కాంస్యాలు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.

**ఎప్పుడూ ఛాంపియన్వే: కాంగ్రెస్**

నీరజ్ చోప్రా రజతం సాధించడంపై కాంగ్రెస్ పార్టీ అభినందనలు తెలిపింది. దేశం గర్వపడేలా చేశావు అని పేర్కొంది.
ఈమేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది.
నీరజ్.. నువ్వు ఎప్పుడూ ఛాంపియన్వే. పారిస్ ఒలింపిక్స్లో రజతం గెలిచినందుకు అభినందనలు. నిబద్ధత, కఠిమైన శ్రమకు ఫలితమే సిల్వర్ మెడల్. భారత్ను మరోసారి గర్వపడేలా చేశావు. 89.45 మీటర్లు విసిరి పోడియం మాత్రమే కాకుండా.. దేశంలోని యువతకు స్ఫూర్తిగా నిలిచావు. భవిష్యత్తులోనూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశిస్తున్నాం అని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ పోస్టులు పెట్టారు.

### ప్రెస్‌మీట్‌లో కుప్పకూలిన

## రజత పతక విజేత..!



పారిస్ ఒలింపిక్స్‌లో ఆటగాళ్లను ఒత్తిడి చుట్టుముడుతోంది. తాజాగా దక్షిణ కొరియాకు చెందిన కిమ్ యె జీ పిస్తోల్ షూటింగ్లోలో రజత పతకం సాధించింది. సాధారణంగా ఆమె పోటీ సమయంలో చాలా ప్రశాంతంగా, కామ్గా ఉంటారని పేరు. స్వదేశంలో ఆమెకు బలమైన ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంది. దాదాపు ఏడేళ్లుగా ఆమె దేశానికి ప్రాతినిధ్యం వహిస్తోంది.
పారిస్ ఒలింపిక్స్ నుంచి కిమ్ స్వదేశానికి వెళ్లాక తాజాగా తన సొంత ఊరు లిమ్సిల్లో ప్రెస్మీట్ నిర్వహించింది. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆమె ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే స్పందించిన అధికారులు ఆమెను వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్యులు ఆమె తీవ్రమైన ఒత్తిడి, అలసటకు గురైందని ప్రకటించారు. పూర్తిగా కోలుకొనేవరకు వైద్యశాలలోనే ఉంచుతామని పేర్కొన్నారు. ఒలింపిక్స్ 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ విభాగంలో కిమ్ రాణించింది. ఆ పోటీల్లో ఆమె ధరించిన అత్యాధునిక గ్లాసెస్ ఇతర పరికరాలను చూసి ఫ్యాన్స్ స్మైలింగ్ అసాసెన్ అని పేరు పెట్టారు. ట్విటర్ అధిపతి ఎలాన్ మస్క్ కూడా కిమ్కు ఫ్యానే. ఆమె ఏదైనా యాక్షన్ చిత్రంలో పనిచేస్తే నటనతో పని లేదని అతడు పొగడ్తలతో ముంచెత్తాడు. మస్క్ వ్యాఖ్యలతో ఆమెకు పాపులారిటీ విపరీతంగా పెరిగిపోయింది. ఇందుకు మస్క్కు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది.
మన దేశానికి చెందిన మనుబాకర్ కూడా 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ విభాగంలో కిమ్తో పోటీపడింది. కానీ, దక్షిణ కొరియాకు చెందిన షూటర్లే తొలి రెండు స్థానాలను దక్కించుకొన్నారు. వై.జె.ఓహ్ (243.2) స్వర్ణం, కిమ్కు (241.3) రజతం లభించాయి. ఇక మను బాకర్కు (221.7) కాంస్య పతకం దక్కింది.

# ఘనంగా నందమూరి బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకల కర్టన్ రైజర్



కనీవినీ ఎరుగని రీతిలో టాలీవుడ్‌లో ఒక హీరో 50 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకోవడం గొప్ప విషయం. 'తాతమ్మ కల' చిత్రంతో తెరంగేట్రం చేసిన నందమూరి బాలకృష్ణ నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నారు. ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో 108వ సినిమా చేస్తున్నారు. బాలకృష్ణ 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న శుభతరుణంలో ఆయన స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తెలుగు చలన చిత్ర పరిశ్రమ భారీగా సన్నాహాలు చేస్తోంది. సెప్టెంబర్ 1న జరగబోయే వేడుక వివరాలను వెల్లడించేందుకు బుధవారం ఎఫ్ఎన్‌సీసీలో కర్టన్ రైజర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంతో మంది అతిరథమహారథులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో నందమూరి రామకృష్ణ, నందమూరి మోహన కృష్ణ ఇద్దరూ స్వర్ణోత్సవ వేడుకల పోస్టర్‌ను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి మోహనకృష్ణ మాట్లాడుతూ.."మా తమ్ముడు బాలకృష్ణ నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకోవడం నిజంగా గొప్ప విషయం.

# "తల్లి మనసు" ప్రారంభం



యాభైకి పైగా సినిమాలను తీసిన ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీరంగంలోకి అడుగుపెట్టి నిర్మిస్తున్న చిత్రం "తల్లి మనసు". రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై తెరకెక్కనున్న ఈ చిత్రం ద్వారా సినీరంగంలో దర్శకత్వ శాఖలో విశేష అనుభవం గడించిన వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు.

హైదరాబాద్‌లోని అన్నపూర్ణా స్టూడియోలో ఈ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత పోకూరి బాబురావు క్లాప్ నివ్వగా, ఏషియన్ గ్రూప్ ఎం.డి. భరత్ నారంగ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం, దర్శకుడు భీమనేని శ్రీనివాసరావు తదితరులు పూజా కార్యక్రమాలలో పాల్గొని, చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందజేశారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, "టైటిల్ ను చూస్తేనే ఇది ఎంత మంచి సబ్జెక్టు అన్నది అర్థమవుతుంది. మా అబ్బాయి అభిరుచే ఈ బ్యానర్ స్థాపనకు కారణమయ్యింది. తల్లి పాత్ర కోసం ఎంతోమందిని ప్రయత్నించాం.

# 'గుడ్ బ్యాడ్ అగ్లీ' లో జరుగుతున్న ఇంపార్టెంట్ షూటింగ్ షెడ్యూల్

స్టార్ హీరో అజిత్ కుమార్‌తో పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బిగ్గెస్ట్ ఎంటర్ టైనర్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఈ తెలుగు-తమిళ ద్విభాషా చిత్రానికి ఆదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అజిత్ కుమార్‌ని మూడు డిఫరెంట్ ఎక్స్‌ప్రెషన్స్‌లో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా షూటింగ్ శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఈ కీలకమైన షెడ్యూల్ లో అజిత్ కుమార్, ఇతర నటీనటులపై క్రూషియల్ సీన్స్ షూట్ చేస్తున్నారు. ఇటీవలి బ్లాక్ బస్టర్ 'మార్క్ ఆంటోని' తో విజయాన్ని అందుకున్న అధిక్ రవిచంద్రన్ ఇప్పుడు స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా గుడ్ బ్యాడ్ అగ్లీని తీసుకు వస్తున్నారు. కోలీవుడ్ సూపర్ స్టార్ అజిత్ కుమార్ డిఫరెంట్ షేడ్స్‌తో కూడిన వెర్సటైల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రం ఎక్సయిటింగ్ సినిమాటిక్ అనుభూతిని అందించనుంది.



# పతంగ్
## లిరికల్ సాంగ్

భారతీయ సినిమా చరిత్రలో ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి వుంటారు. కాని తొలిసారిగా పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్‌పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం దసరాకు ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన హే హలో నమస్తే హైదరాబాద్ సాంగ్‌కు, చిత్ర టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి అందాల తారకాసి. రాకాసి.. నా గుండె కోసి కోసి కోరికేయకే.. అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. జోస్ జిమ్మి సంగీతం అందించిన ఈ పాటను జెస్సీ గిఫ్ట్, ఎమ్.ఎమ్.మానసి ఆలపించారు.



# ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్, భారీ బడ్జెట్ చిత్రం ప్రారంభం



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్రేజీ ప్రాజెక్ట్స్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ఈ స్టార్ హీరో ఇప్పుడు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో భారీ పాన్ ఇండియా మూవీని చేస్తున్నారు. కెజియఫ్, సలార్ చిత్రాల తర్వాత నీల్ డైరెక్షన్‌లో తెరకెక్కుతోన్న ఈ మూవీకి ఎన్టీఆర్ నీల్ అనే వర్కింగ్ టైటిల్‌ను పెట్టారు. ఎప్పుడో అధికారికంగా ప్రకటించిన ఈ చిత్రం ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని ఫ్యాన్స్ సహా ప్రేక్షకులు ఎదురు చూడసాగారు.



అందరి ఆశలను నిజం చేస్తూ శుక్రవారం ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్‌లో ఈ మూవీ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ అతని కుటుంబ సభ్యులతో పాటు డైరెక్టర్ ప్రశాంత్ నీల్, పలువురు సినీ ప్రములు హాజరయ్యారు. అభిమానులకు ఆనందాన్నిచ్చేలా 'ఎన్టీఆర్ నీల్' ప్రాజెక్ట్‌ను జనవరి 9, 2026లో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కానుంది. బ్లాక్ బస్టర్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్స్‌తో మెప్పించిన దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పుడు ఎన్టీఆర్ వంటి మ్యాన్ ఆఫ్ మాసెస్‌ను నెక్ట్స్ రేంజ్లో ప్రాజెక్ట్ చేస్తారనటంలో సందేహం లేదు. ఈ విషయం ఫ్యాన్స్‌లో మరింత ఆసక్తిని పెంపొందిస్తోంది. ఇండియన్ సినీ హిస్టరీ ఈ మూవీ సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తుందని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# 1980లో రాదే కృష్ణ టీజర్ లాంచ్



ఎస్ వి క్రియేషన్స్ బ్యానర్ పై ఊడుగు సుధాకర్ నిర్మాతగా ఇస్మాయిల్ షేక్ దర్శకత్వంలో ఎస్ ఎస్ సైదులు హీరోగా భ్రమరాంబిక, అర్పిత లోహి హీరోయిన్లుగా ఎం ఎల్ రాజా సంగీత దర్శకత్వంలో వస్తున్న సినిమా రాదే కృష్ణ. ఈ సినిమాని తెలుగు మరియు బంజారా రెండు భాషల్లో విడుదల చేస్తున్నారు. నేడు ఈ సినిమాకి సంబంధించిన టీజర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నిర్మాత బెక్కం వేణుగోపాల్ గారు, నిర్మాత రామ్ తల్లూరి గారు, హీరో సోహెల్ మరియు ఆటో రాంప్రసాద్ విచ్చేశారు. ఈ సందర్భంగా నిర్మాత రామ్ తల్లూరి గారు మాట్లాడుతూ : ఇది మా జిల్లాలో తీసిన సినిమా. సినిమా టీజర్ బాగుంది పాటలు చాలా బాగున్నాయి. కొత్త వాళ్ళని ఎంకరేజ్ చేస్తే ఇంకా మంచి సినిమాలు వస్తాయి. ఈ సినిమా నిర్మాతకి డబ్బులు నటీనటులకి మంచి పేరు తీసుకురావాలి అని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. హీరో సోహెల్ మాట్లాడుతూ : ఈ సినిమా టీం నాకు ఫ్యామిలీ లాంటిది. మా సైదుల్ని నిర్మాతని టీం ని సపోర్ట్ చేయడానికి వచ్చిన అందరికీ కృతజ్ఞతలు. సినిమా అంటే రంగుల ప్రపంచం అంటారు కానీ మీకు రంగులు చూపిస్తూ మేము బ్లాక్ అండ్ వైట్ లో ఉండిపోతాము. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు. జనాలకి ఏ సినిమా నచ్చుతుందో ఏ సినిమా నచ్చదో తెలియదు.

# నందమూరి తారక రామారావు చిత్రానికి ఎంఎం కీరవాణి సంగీతం



తెలుగు చిత్రసీమలో విశిష్టమైన నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ, లెజెండరీ శ్రీ ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత శ్రీ జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు ఫిల్మ్స్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌ని "న్యూ టాలెంట్ రోర్స్ ఏ" బ్యానర్‌పై యల మంచిలి గీత నిర్మించనున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు బర్త్ డే ని సెలబ్రేట్ చేసుకుంటూ ఈ రోజు మేకర్స్ ఈ ప్రాజెక్ట్ కి సంబధించిన క్రేజీ అప్డేట్స్ అనౌన్స్ చేశారు. ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఎంఎం కీరవాణి ఈ సినిమాకి సంగీతం అందిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ లిరిక్ రైటర్ చంద్రబోస్ ఈ సినిమాకి సాహిత్యం అందిస్తున్నారు. స్టార్ డైలాగ్ రైటర్ సాయి మాధవ్ బుర్రా మాటలు అందిస్తున్నారు. అలాగే ఈ సినిమాలో కథానాయికగా నటించబోయే హీరోయిన్ పేరుని కూడా అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో తెలుగమ్మాయి వీణ రావ్ హీరోయిన్ గా నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు.

# 'డబుల్ ఇస్మార్ట్' ఆడియన్స్‌ని చాలా ఎంటర్‌టైన్ చేస్తుంది

డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, ఉస్తాద్ రామ్‌పోతినేని హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్' థియేట్రికల్ రిలీజ్ కౌంట్ డౌన్ ప్రారంభమైంది. సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్ తో నేషనల్ వైడ్‌గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తున్న ఈ మూవీ ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ఈ మూవీ పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నారు. కావ్య థాపర్ హీరోయిన్. బిగ్ బుల్ అనే స్పెషల్ సాంగ్ లాంచ్ చేశారు మేకర్స్. పూరి జగన్నాథ్ తన విలన్‌లను పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ని ప్రెజెంట్ చేయడంలో స్పెషలిస్ట్. ఇప్పుడు ఆయన డబుల్ ఇస్మార్ట్‌లో మెయిన్ విలన్‌పై ఒక పాటను ఇంక్లూడ్ చేశారు. బిగ్ బుల్ క్యారెక్టర్‌ని సంజయ్ దత్ పోషించారు. మణిశర్మ కంపోజ్ చేసిన "బిగ్ బుల్" విజువల్, మ్యూజికల్‌గా పవర్ ఫుల్ నెంబర్. హై ఎనర్జీ, పండుగ వాతావరణంలో సెట్ చేయబడిన ఈ పాట, కావ్య థాపర్ గ్లామర్ టచ్ యాడ్ చేసింది, సినిమాలోని కీలక పాత్రలను ఒకచోట చేర్చింది. వారి పెర్ఫార్మెన్స్ డ్యాన్స్ ఫ్లోర్‌ను ఆదరగొడుతోంది. భాస్కరభట్ల రవి కుమార్ సాహిత్యం బిగ్ బుల్ పాత్ర ఎసెన్స్ ని ప్రజెంట్ చేస్తోంది. పృధ్వీ చం,సంజన కల్మంజే వోకల్స్ ట్రాక్‌కి మరింత ఎనర్జీని ఇచ్చాయి.



# 'మిస్టర్ బచ్చన్'లో బ్యూటీఫుల్ క్యారెక్టర్ చేశాను

మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ప్రతిష్టాత్మకమైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అత్యద్భుతమైన గ్రాండియర్‌తో నిర్మాత టి.జి. విశ్వప్రసాద్ ఈ సినిమాని నిర్మించారు. ఇందులో రవితేజకు జోడిగా భాగ్యశ్రీ బోర్సే నటించింది. మిస్టర్ బచ్చన్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



మాది ఔరంగాబాద్, మహారాష్ట్ర. మా నాన్న గారు ఉద్యోగ రిత్యా లాగోస్ (నైజీరియా) షిఫ్ట్ అయ్యారు. అక్కడే నా స్కూలింగ్ జరిగింది. బిజినెస్ మ్యానెజ్మెంట్ కోసం ముంబై వచ్చాను. గ్రాడ్యువేషన్ లో ఉండగా చాలా మంది మోడలింగ్ చేయ మని ప్రోత్సహించారు. ఆ ఫీల్డ్ లోకి అడు గు పెట్టిన తర్వాత చాలా నచ్చింది. కెమరా భయం పోయింది. కొన్ని కమర్షియల్స్ చేశాను. మంచి అవకాశం ఎదురుచూ స్తున్నప్పుడు మిస్టర్‌బచ్చన్ అవకాశం వచ్చింది. హైదరాబద్‌కి వచ్చి ఆడిషన్ ఇచ్చాను. నా ఆడిషన్ మేకర్స్‌కి నచ్చింది. జిక్కీ పాత్రకు నేను పర్ఫెక్ట్ అని సెలెక్ట్ చేశారు. తర్వాత లుక్ టెస్ట్ కోసం వచ్చినపుడు రవితేజ గారిని కలిశాను. నేను ఏదైనా చేసినప్పుడు హండ్రెడ్ పెర్సెంట్ ఇవ్వడానికి ప్రయ త్నిస్తాను. హార్డ్ వర్క్ చేయడానికి సిద్ధంగా వుంటాను. రవితేజగారితో వర్క్ చేయడం చాలా ఎక్సయిటింగా అనిపించింది. రవితేజ గారు ఛార్మింగ్ పర్స నాలిటీ. ఇందులో నా పాత్ర పేరు జిక్కీ. తను తెలుగు మార్వాడి గర్ల్. తను చాలా క్యూట్, ఇది నా మొదటి తెలుగు సినిమా. నా వాయిస్ ఐతే ఆడి యన్స్ మరింత రిలేట్ చేసుకుంటారని డైరెక్టర్ గారిని కోరాను. తెలుగు డబ్బింగ్ చెప్పడం మొదట్లో కాస్త డిఫికల్ట్ అనిపించింది. అయితే డైరెక్షన్ డిపార్ట్మెంట్, టీం చాలా సపోర్ట్ చేసింది. దాదాపు వారం రోజుల్లో డబ్బింగ్ ఫినిష్ చేశాను. చాలా బావొచ్చింది.

# ది దిల్ పోస్టర్ ఆవిష్కరణ



డిజిక్వెస్ట్, సిటిడెల్ క్రియేషన్స్ బ్యానర్లో.. డాక్టర్ అనితారవు సమర్పణలో రూపొందిన పద్మారమాకాంతరావు, కొల్వి రామకృష్ణ నిర్మాతలుగా వ్యవహ రించినన "ది డీల్" సినిమా పోస్టర్‌ను హైదరాబాద్‌లోని ప్రొడ్యూసర్స్ కౌన్సి ల్ హాల్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యకరమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ కేవి రమణాచారి సినిమా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నటన, దర్శకత్వంపై మంచి అవగాహన ఉన్న హను కోట్ల ది డీల్ సినిమాతో మన ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈ సినిమా మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. తెలుగు సినీరంగంలో అడుగు పెడుతున్న దర్శకుడు హను కోట్లకు అభినందనలు తెలిపారు.

# 'విహారయాత్ర' ట్రైలర్ లాంచ్



నవరసరాయ డా. నరేశ్ వికె, రాగ్ మయూర్, ప్రియా వడ్లమాని లీడ్ రోల్స్ నటిస్తున్న హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'వీరాంజనేయులు విహారయాత్ర'. అనురాగ్ పలుట్ల దర్శకత్వం వహించారు. బాపినీడు.బి, సుధీర్ ఈదర సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆగస్ట్ 14న ఈ సినిమా ఈటీవీ విన్ లో స్ట్రీం కాబోతోంది. ఇటివలే విడుదలైన టీజర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ట్రైలర్ రిలీజ్ చేశారు. హీరోలు వెంకటేష్, శ్రీవిష్ణు, సందీప్ కిషన్, డైరెక్టర్ అనిల్ రావిపూడి సోషల్ మీడియాలో ట్రైలర్ ని లాంచ్ చేశారు. 'ప్రియాతిప్రియమైన కుటుంబ సభ్యులకు మీ వీరాంజనేయులు ప్రేమతో రాయునది. ఆఖరి కోరికగా కుటుంబం అంతా గోవాలో నా ఆస్తికలు కలుపుతారని నమ్ముతున్నాను' అంటూ వీరాంజనేయులు అస్థికల చెంబుకు బ్రహ్మానందం చెప్పిన వాయిస్ ఓవర్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఫ్యామిలీ ఎలిమెంట్స్, కథలోని ఎమోషన్స్ చాలా అద్భుతంగా వున్నాయి. ఫ్యామిలీ కలిసి చూసే పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా డైరెక్టర్ అనురాగ్ ఈ చిత్రాన్ని మలిచారని ట్రైలర్ చుస్తే అర్థమౌతోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044